ఈనాడు
తూర్పుగోదావరి

గురువారం 24 ఆగస్టు 2017 | 16 పేజీలు



ఈవీఎంలలో బ్యాలెట్ల నిక్షిప్తం

కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో బుధవారం అభ్యర్థుల సమక్షంలో ఈవీఎంలలో బ్యాలెట్ పత్రాలు నిక్షిప్తం చేసి సీల్ వేస్తున్న సిబ్బంది

-వివరాలు 13లో

మిగిలింది 4 రోజులే

- కాకినాడ నగరపాలక ఎన్నికల ప్రచార గడువు 27తో సమాప్తం
- సూక్ష్మ స్థాయిలో పర్యవేక్షణపై తెదేపా ప్రత్యేక దృష్టి
- ఓటరు ఇంటి బాట పట్టిన నాయకులు ◆ వైకాపా నేతల విస్తృత పర్యటన
- 26న పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి రాక



పర్లోపేటలో తెదేపా అభ్యర్థికి మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర

ఈనాడు, కాకినాడ

కాకినాడ నగరపాలక ఎన్నికల ప్రచారం ముగింపునకు ఇక నాలుగు రోజులే మిగిలి ఉండడంతో ప్రధాన పార్టీల ముఖ్య నేతలంతా రంగంలోకి దిగారు. డివిజన్ల వారీగా బాధ్యతలు చేపట్టిన నాయకులు ఆయా పార్టీల అభ్యర్థుల విజయం కోసం ఇంటింటి ప్రచారాన్ని చేపడుతున్నారు. తెలుగుదేశం పార్టీ తరపున మంత్రులు నేరుగా ఓటర్ల ఇళ్లకు వెళ్లి ప్రచారం సాగిస్తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ తెదేపాకు ఓటు వేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, కొల్లు రవీంద్ర, పితాని సత్యనారాయణ, జవహర్, ఎంపీలు తోట నరసింహం, అవంతి శ్రీనివాస్, రామ్మోహన్‌నాయుడు, ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పెద్దఎత్తున ప్రచారంలో పాల్గొంటున్నారు. వారికి అప్పగించిన డివిజన్లలో పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకోవడంతో పాటు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. చినరాజప్ప, ప్రత్తిపాటి పుల్లారావు బుధవారం 47వ డివిజన్‌లో పర్యటించారు. ఇక్కడ భాజపా అభ్యర్థి పోటీ చేస్తుండడంతో తెదేపా ముఖ్య నేతలు ఇక్కడ విస్తృత ప్రచారాన్ని చేపట్టారు. 3, 35 డివిజన్లలో ఎంపీ అవంతి శ్రీనివాస్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. బుధవారం సాయంత్రం మూడు గుళ్ల ప్రాంతంలో గుడా ఛైర్మన్ గన్ని కృష్ణ కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. నాలుగో డివిజన్‌లో ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జ్యోతుల నెహ్రూలకు ఒక్కొక్కరికి 24 డివిజన్ల వంతున తెదేపా పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా బుచ్చయ్య చౌదరి 'ఈనాడు'తో మాట్లాడుతూ ఒక్కో ఎమ్మెల్యేకి రెండు డివిజన్ల బాధ్యతలను అప్పగించామని చెప్పారు. వారి పరిధిలో ఇద్దరు సభ్యులతో మరో కమిటీ ఉంటుందన్నారు. వీరంతా స్థానిక కార్యకర్తలను సమన్వయం చేసుకుని ప్రచారం (మిగతా 7లో)



8వ డివిజన్‌లో సీపీఐ అభ్యర్థి కమలకుమారి తరపున ప్రచారం చేస్తున్న ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు తదితరులు



29వ డివిజన్‌లో భాజపా అభ్యర్థి చిట్నీడి శ్రీనివాస్ తరపున ప్రచారం సందర్భంగా బుధవారం డోలు వాయిస్తున్న మంత్రి మాణిక్యాలరావు



రెండో డివిజన్‌లో మహిళలకు బొట్టు పెట్టి ఓటు అభ్యర్థిస్తున్న వైకాపా అభ్యర్థి జాహ్నవి

మందకొడిగా ఖరీఫ్‌సాగు

- జిల్లాలో 80 శాతం మేర పూర్తయిన వరి నాట్లు
- మెట్ట, మన్యంలో వెంటాడుతున్న వర్షాభావ పరిస్థితులు



రాజమహేంద్రవరం, ఈనాడు: జిల్లాలో ఖరీఫ్‌లో వరి నాట్లలో జాప్యం కొనసాగుతూనే ఉంది. మెట్ట, ఏజెన్సీ ప్రాంతాల్లో నాట్లు వేసేందుకు సరిపడా నీరు అందుబాటులో లేకపోవడం అక్కడి రైతులకు ఇబ్బందికరంగా మారింది. ఇక్కడి కొన్ని జలాశయాల నుంచి జులై మూడో వారంలో నీటిని విడుదల చేయడంతో కొంత మేర నాట్లు ప్రారంభమైనా ఇంకా మందకొడిగానే సాగుతున్నాయి. ఇప్పటి వరకు జిల్లాలో 80 శాతం మేర వరి నాట్లు పూర్తయినట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. డెల్టాలో దాదాపు 95 శాతం మేర నాట్లు పూర్తి కాగా మెట్టలో 60 నుంచి 70 శాతం మేర జరిగినట్లు వ్యవసాయ శాఖ నివేదికలు వెల్లడిస్తున్నాయి. జూన్ ఒకటో తేదీకి గోదావరి డెల్టాకు నీటిని విడుదల చేసి సాగు కాలాన్ని ముందుకు తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు (మిగతా 7లో)

లోపల...

రహదారి భద్రతకు సర్వే

- జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణ లక్ష్యంగా చర్యలు
- ఇంజినీరింగ్ విద్యార్థుల సహకారంతో నిర్వహణ

రాజానగరం, న్యూసటుడే : జాతీయ రహదారిపై నిత్యం జరుగుతున్న ప్రమాదాలను గణనీయంగా తగ్గించాలన్న లక్ష్యంతో రవాణా శాఖ రోడ్ సేఫ్టీ ఆడిట్ నిర్వహిస్తోంది. జిల్లాలో జాతీయ రహదారిపై సమగ్ర రహదారి భద్రతా ఆడిట్ సర్వే బుధవారం ప్రారంభమైంది. జాతీయ రహదారిపై ఎక్కడెక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి..? దీనికి కారణాలను గుర్తించడంతో పాటు లోపాలను సరిద్దిదడం ద్వారా ప్రమాదాలను నివారించే విధానాన్ని వివరిస్తూ నివేదికను రూపొందించి ప్రభుత్వానికి అందజేయడం ఈ ఆడిట్ ఉద్దేశమని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ పరంధామరెడ్డి తెలిపారు. గైట్, ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన ఎనిమిది మంది (మిగతా 7లో)



జాతీయ రహదారిపై సర్వేను పర్యవేక్షిస్తున్న పోలీసు అధికారులు

సామర్లకోట విస్తరణ శిక్షణకేంద్రం ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ బదిలీ

సామర్లకోట: సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రంలో పనిచేస్తున్న ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ బదిలీ అయ్యారు. ఈమేరకు ప్రభుత్వం నుంచి ఆదేశాల వచ్చాయి. సామర్లకోటలో ఈటీసీ ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్న తోట కైలాసగిరీశ్వర్ ప్రకాశం జిల్లా సీఈవోగా బదిలీ అయ్యారు. అలాగే వైస్ ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్న టి.వెంకటేశ్వరరావు విజయనగరం జిల్లా సీఈవోగా బదిలీ అయ్యారు. సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రంలో ఐదు జిల్లాలకు చెందిన పంచాయతీ రాజ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కొన్నేళ్ల నుంచి ఇక్కడ విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళుతున్నారు.

బహిరంగ మలవిసర్జనలేని గ్రామాలు లక్ష్యం

కాకినాడ కలెక్టరేట్: జిల్లాను అక్టోబరు నాటికి బహిరంగ మలవిసర్జన రహితంగా ప్రకటించాలని సంయుక్త కలెక్టర్-2 రాధాకృష్ణమూర్తి సూచించారు. బుధవారం కలెక్టరేట్ నుంచి ఆయన ఆర్డీవోలు, ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులతో దూరదృశ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రెండో విడతలో 508 గ్రామాలను బహిరంగ మలవిసర్జన రహితంగా ప్రకటించాల్సి ఉంది. దీని కోసం అధికారులు సమన్వయంతో పనిచేయాలని, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి సంబంధించి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామని సమస్యలు ఉంటే ఇక్కడ తెలియజేయాలని ఆదేశించారు. సమావేశంలో జడ్పీ సీఈవో పద్మ, డీఆర్‌డీఏ పీడీ మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరంలో సెప్టెంబర్ 10న గౌడ/ శెట్టిబలిజ వధూవరుల వివాహ పరిచయ వేదిక

గౌడ/శెట్టిబలిజ కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడు పెళ్లిపందిరి.నెట్ రాజమహేంద్రవరంలో సెప్టెంబర్ 10న పరిచయ వేదిక నిర్వహిస్తుంది. **వేదిక:** రివర్‌బే టార్పెడో డెక్ ఫంక్షన్ హాల్, గౌతమ్ ఘాట్ దగ్గర, రాజమహేంద్రవరం. వధువు/వరుడు, వారి ఇష్టాఇష్టాల పరిచయం. వధువు/వరుడు వివరాలతో కూడిన సి.డి. ఇవ్వబడును. ఈనాడు పెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నెంబర్స్' 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం. ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ॥ 2500/- విలువ గల గిఫ్ట్ కూపన్ అందచేయబడును. పరిచయవేదికకు వచ్చిన వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి. రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ॥ 2100/-. రిజిస్ట్రేషన్ కొరకు వచ్చునపుడు వధువు/వరుడుల ఐ.డి.ప్రూఫ్ (ఆధార్ కార్డ్/పాస్‌పోర్ట్/డ్రైవింగ్ లైసెన్స్/ఓటర్ కార్డ్) తీసుకురావాలి. ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొనేవారికి 10% తగ్గింపు కలదు. 10% తగ్గింపు పొందుటకు ఆఖరు తేది : 31-08-2017. మరిన్ని వివరాలకు సంప్రదించండి : ఈనాడు ఆఫీస్, డోర్ నెం. 6-5-5, ఇన్నీస్‌పేట్, శ్యామల టాకీస్ ఎదురుగా, రాజమహేంద్రవరం. ఫోన్స్ : 8008551135, విశాఖపట్నం : 8008550215, కాకినాడ : 8008550135, భీమవరం : 8008550136, తాడేపల్లిగూడెం : 8008551136, ఏలూరు : 7995002796, విజయవాడ : 8008003509. వరుడు లేదా వధువులకు సంబంధించిన కార్డ్ సైజ్ ఫోటో తప్పక వెంట తీసుకురావాలి. నిరంతరం ప్రత్యక్ష సేవలు మరియు సమాచారం కోరువారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజీలు కూడా లభ్యమవుతాయి. రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు.
www.eenadupellipandiri.net

CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

Setup your Own Soft Skills Franchise with Min Investment & Earn Regular Income. perfectsoftskills.in ✆ 8639637042/ 9848741400

ELBEX Couriers National/ International/ Cargo Franchises are available in E.G.Dt. (Low Cost). Contact: 96421 94242, 98484 81899. e-mail: ap.eastgodavarisf@elbex.co.in

పార్టనర్స్ కావలెను. Rjy, Kkdలో మార్బుల్స్, గ్రానైట్స్, శానిటరీ మరియు మాడ్యులర్ కిచెన్స్ వ్యాపారం నందు 10 లక్షలు ఆపైన పెట్టుబడి పెట్టగల వ్యాపార భాగస్వాములు కావలెను. ✆ 93932 99666, రాజమండ్రి.

సువర్ణావకాశం!! మీకు నచ్చిన పెట్టుబడితో డైలీ ప్రోఫిట్స్ పొందండి. Visit: www.dellighttradings.net ఈ అవకాశం కొద్ది రోజులు మాత్రమే. సంప్ర॥ రాజమండ్రి, ✆ 87907 52331.

థర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. సై ఇంజినీరింగ్ కం॥, వైజాగ్. ✆ 77940 62711.

EDUCATION

CERTIFICATION FOR Private Jobs Exams in Nov/Dec, 10th, Inter, ITI, Degree, PG, Polytechnic, B.Tech, M.Tech, Paramedical, Agriculture, Textile Cources. Cont: Abdul Gafhoor, Rjy. Cell: 80999 09697.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647,79953 92747.

WEIGHT LOSS CENTERS

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తోడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. ✆ 7207923776

MARRIAGE SERVICES

బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక: జనహిత మాట్రిమోని ది. 27-8-17 ఆదివారం మధ్యాహ్నం 2 గం॥ నుండి బ్రాహ్మణ అన్నదాన సత్రం, అన్నవరం నందు. ✆ 99494 13661, 77027 24507.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీనివాస ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీఇంటి వద్దకు అన్ని రకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96401 76677, 95537 86677.

REAL ESTATE

AP రాజధానిలో మంగళగిరికి, 4 కి.మీ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు పులింగ్ ఆనుకొని డ్యూప్లెక్స్ విల్లాస్ 64 లక్షలు ఓపెన్ ప్లాట్స్. గ॥ 9000/- 90% బ్యాంక్ లోన్ ✆ 92464 70909.

FLAT FOR SALE

కాకినాడ, RTO ఆఫీసుకు అతిదగ్గరలో 100 అ॥ల రోడ్డుకు చేర్చి అన్నివసతులతో కూడిన అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ మొత్తముగా గాని/ విడివిడిగా గాని అమ్మకమునకు కలవు. ✆ 99123 45888.

PLOT FOR SALE

ఫ్లాష్... ఫ్లాష్... RJY నన్నయ్య యూనివర్శిటీకి అతి దగ్గరలో 50 వేలు కట్టి ప్లాటు రిజిస్ట్రేషన్ చేయించుకోండి. మిగిలిన పేమెంట్ నెలనెలా కట్టుకునే సువర్ణావకాశం. M.N.Rao. ✆ 93901 15555, 73829 28298.

గోదావరి గార్డెన్స్ 30 ఎ॥ల లేఅవుట్‌నందు 120 చ॥గ॥ల ఇంటిస్థలం చ॥గ॥ 1కి రూ.3,800/-లకే పూర్తి డెవలప్‌మెంట్‌తో ఎయిర్‌పోర్ట్‌కి అతి చేరువగా కేవలం 2,50,000లకే స్పాట్ రిజిస్ట్రేషన్. ఆపై E.M.I. పద్ధతిలో చెల్లించవచ్చు. 6 సం॥లు ఫ్రీ మెయింటెనెన్స్ ద్వారా తిరిగి ఆదాయం పొందే అవకాశం. ✆ 92466 44806, 77940 16946.

రాజమండ్రి అతిదగ్గరలో నామవరం ఊరిని ఆనుకుని DTCP అప్రూవ్డ్ అన్ని ఫేసింగ్‌ల ప్లాట్స్ అమ్మకం. పొలంపై ఫైనాన్స్ సౌకర్యం కలదు. ✆ 76600 54949, 83414 22111.

కాకినాడ, నడకుదురు DTCP Layoutలో అతి తక్కువ, ధరకే ఇండ్ల స్థలములు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంక్ లోన్, అర్జెంట్ సేల్. సెల్: 99129 81129, 83414 14646.

కాకినాడ, చీడిగలో అతి తక్కువ ధరకే ఇండ్లు మరియు ఇండ్ల స్థలము కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంక్ లోన్. ✆ 83414 14646, 99129 81129.

ఫ్లాష్... ఫ్లాష్... Rjy GUDA (గోదావరి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) పరిధిలో కాబోయే Smart City 6 Lines హైవే (NH-16)కి GIET/GSL మెడికల్ కాలేజ్/ నన్నయ యూనివర్శిటీకి అతి దగ్గరలో తక్కువ రేట్లకే Open Plots ★ 90% బ్యాంక్ లోన్, 40 వేలకే అగ్రిమెంట్. ✆ 84639 95599.

ఫ్లాష్... ఫ్లాష్... వినాయకచవితి సందర్భంగా మా దగ్గర ప్లాట్ కొన్నవారికి 1/4 Kg. వినాయకుడి వెండి విగ్రహం ఇవ్వబడును. GSL మెడికల్ కాలేజీ ఎదురుగా DTCP అప్రూవల్ ప్లాట్స్ కేవలం 50 వేలకే బుకింగ్. 90% బ్యాంక్ లోన్ సదుపాయం. ✆ 81436 33335, Rjy.

కాకినాడ To కత్తిపూడి రోడ్‌కు కొత్తగా వేసిన బైపాస్‌రోడ్‌కు ఆనుకుని కత్తిపూడి నందు స్థలములు అమ్మకమునకు కలవు. (కమర్షియల్‌కి అనువైనవి). ✆ 99488 88883

సామర్లకోట, పిఠాపురం మెయిన్‌రోడ్, జల్లూరులో తారు రోడ్లు, డ్రెయిన్లు, ఎలక్ట్రిసిటీ, ఫుల్ సెక్యూరిటీతో కూడిన DTCP అప్రూవ్డ్ లేఅవుట్ స్థలములు అమ్మకమునకు కలవు. ✆ 91339 00064.

చ॥గ॥ రూ.6,100లకే కాకినాడ దగ్గర "పెనుమర్తి"లో 202 చ॥గ॥ ఇంటి స్థలం అమ్మకమునకు కలదు. (నో బ్రోకర్స్), సంప్రదించండి ఫోన్: 94949 23495/ 90594 31089.

కాకినాడ అర్బన్, సాంబమూర్తినగర్ 2వ వీధిలో W/F, 100 చ॥గ॥ల స్థలం అమ్మకమునకు కలదు. Contact Cell: 79812 86602, 83410 50830.

మోరంపూడి, దివాన్‌చెరువు, రాజానగరం నందు ఇండ్ల స్థలములు 165, 200, 220, 240, 267 గ॥ బ్యాంకు లోన్ సదుపాయంతో సువర్ణభూమి లే-అవుట్ నందు అమ్మకానికి కలవు. ✆ 90005 72238, 89777 76060.

REPAIRS

LED, LCD లు, A/C లు, ఫ్రిజ్‌లు, మైక్రోవోవెన్లు అన్ని కంపెనీలు సీ॥ టెక్నీషియన్‌తో మీ ఇంటి వద్దనే రిపేర్. Specialist "LED, LCD". శ్రీ బాలాజీ ఎలక్ట్రానిక్స్: 74163 46036.

TO-LET

RJY, V.L. పురం, చక్రధర హాస్పిటల్ వెనుక, పిరమిడ్ హౌస్‌లో 2BHK, లాన్‌తో విశాలమైన వాతావరణంలో అద్దెకు కలదు. (శాఖాహారులకు మాత్రమే). సెల్: 94404 83875.

COMMERCIAL

రాజమండ్రి, తిలక్‌రోడ్ సాయిబాబా గుడి ప్రక్కన 2 B/R, W/F Flats ఆఫీసులకు/ రెసిడెన్స్‌కు అద్దెకు కలవు. Cont. Cell: 98665 58999, 99486 89711.

WANTED

Required Industrial Shed Of 25000 Sft to 40000 Sft With Two Sheds for Plastic Company with Power. Looking Within 50 Kms Distance of Rajahmundry & Mandapeta Surroundings Contact: 9502930303

JOBS

WANTED FINANCE Executives & Recovery Executives. Salary: Negotiable. Kakinada. ✆ 98492 37666, 94411 63788.

JOB FOR YOU. Urgently Required Males (Age below 27) for Reputed Office. Earnings upto 15,000/- Free Accommodation. Q: Inter/ Degree/ B.Tech/ ITI Etc... ✆ 91003 60506.

Wanted Sales Executives to work in Spectra pipes & Fittings. Experienced candidates call : 7032977887. mail : ap@msgroup.in

WANTED A.C, LED, Washing Machine Technician for East & West Dist. Qul: I.T.I, Diploma Electronics & Related Subjects. ✆ 79899 97441.

Third i Imaging & Diagnostics, Wanted Front Office Executives. Qly: Degree, Computer knowledge. Sal: 8,000 & Lab Technicians. Kkd, ✆ 94941 54959.

WANTED RECEPTIONISTS, Computer Hardware Engineers for immediate joining. Cont: ACST Computers, Rjy, Cell: 86883 33339.

WANTED Teachers (Female) for a new Pre-School, Amalapuram, ✆ 83095 48677, 84998 85999.

10th నుండి డిగ్రీ అర్హత గల యువకులకు ఉద్యోగ అవకాశం. వయస్సు: 18 to 28 సం॥, సంపాదన 10 వేలు, ఫ్రీ హాస్టల్ కలదు. ✆ 90104 42100, 0884 - 6588865.

రాజమండ్రిలో ప్రముఖ ఆఫీస్‌నందు ఉద్యోగం చేయుటకు యువతులు (F) కావలెను. ఆకర్షణీయమైన జీతం. (10 am to 6.00 pm). సంప్ర॥ 81436 24444 & 94408 51377.

కాకినాడ, సర్పవరం జంక్షన్, సూర్య హాస్పిటల్ ప్రక్కన ఆరోగ్య మెడికల్స్‌కు సీనియర్ సేల్స్‌మేన్స్, సేల్స్ ఉమెన్స్ కావలెను. సీనియారిటికి తగ్గ జీతం. డా॥ చిన్నిబిల్లి సత్యనారాయణ, ఫోన్: 0884-2346677.

సరైన ఉద్యోగం కోసం సమయం & డబ్బు వృథా చేస్తూ అలసిపోయారా? కేవలం 3 నెలల్లో ప్రముఖ కంపెనీలలో ఖచ్చితంగా ఉద్యోగం పొందేందుకు Grow శిక్షణలో జాయిన్ అవ్వండి. లేదా www.grow.org.inలో మీ పేరు నమోదు చేసుకోండి. RJY-91777 54681, KKD-84999 03308.

మీ జిల్లాలోని మా కంపెనీలో జాబ్‌చేయుటకు సూ॥వైజర్స్, కం॥ ఆపరేటర్స్, టీంలీడర్స్, ఇంచార్జెస్, రిసెప్షనిస్టు కావలెను. జీ: 13,000 + OT + రూం + మీల్స్ ఫ్రీ. ✆ 9949781897

రాజమండ్రి ప్రముఖ విద్యా సంస్థల్లో స్కూలు బస్సుల్లో పనిచేయుటకు క్లీనర్లు కావలెను. సం॥ 98496 39981.

రాజమండ్రి హాస్టల్‌నందు పనిచేయుటకు వంట మనిషి (Male) కావలెను. భోజనం + వసతి ఉచితం. పోస్టల్ కాలనీ, రాజమండ్రి. Cont: 99124 11143.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీల్లో స్పాట్ జాయినింగ్. సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 13,500 - 19,000, రూం + భోజనం ఫ్రీ. ✆ 70975 23055, 70973 22984.

రాజమండ్రి, కోరుకొండ, కాకినాడ, తునిలలో ప్ర॥ కం॥లు, ATMలలో సెక్యూరిటీ గార్డ్స్, సె॥ సూపర్‌వైజర్స్ - జీ: 6500 to 9500/-, రూం+భో+వ. రాజ్ సెక్యూరిటీ, దేవిచౌక్, Rjy, ✆ 93922 69369.

పెద్దాపురం, శ్రీ లలితా రైస్‌మిల్‌నందు పనిచేయుటకు BULL డ్రైవర్స్ కావలెను. సంప్రదించవలసిన నెంబర్: 94941 54551.

నిరుద్యోగులకు శుభవార్త! యాడ్ ఏజెన్సీ కంపెనీలో పనిచేయుటకు బాయ్స్ కావలెను. అర్హత: 10th + 2 నెలకి రూ.10 నుండి 20 వేలు. వెంటనే సంప్ర॥ ✆ 95532 54704, 70137 92444.

కాకినాడలో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు ఆయాలు, సెక్యూరిటీ గార్డ్స్ మరియు వీక్లీ జీతంపై పనిచేయుటకు ఆడవారు కావలెను. ✆ 77805 88259.

ప్రముఖ కాంట్రాక్టు సర్వీస్ నందు పనిచేయుటకు B.Tech, డిప్లొమా, ITI (All) డిగ్రి, M.Sc, MBA వారు కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర: 9959566264.

ముసలివారికి, మంచానఉన్న వారికి సేవలు చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. భోజనం+వసతి+జీతం. ✆ 91216 39596, 90630 10428.

కోళ్ళ ఫారములలో పని: ప॥గో॥జిల్లా దేవరపల్లిలో కోళ్ళ ఫారముల నందు ఫ్యామిలీ వచ్చి ఉండే పని వారు కావలెను. ✆ 80081 49333, 91827 42527.

వెంటనే ఉద్యోగం. పవర్ ప్లాంట్, రెడ్డి ల్యాబ్స్, కూల్‌డ్రింక్స్, నికోమెట్, టైల్స్, టెక్స్‌టైల్స్, పేపర్‌మిల్ కం॥లో పర్మినెంట్ రిసెప్షనిస్ట్, టెలీకాలర్స్, B.Sc. కెమిస్ట్రీ, ITI, డిప్లొమా, ఆల్ ట్రేడ్స్, గార్డ్స్, సూ॥ కావలెను. జీ: 16-26 వేలు, భోజనం, రూం ఫ్రీ. చదువులేనివారికి హెల్పర్స్. సంప్ర: Rjy, 79935 62898 & 96182 18582.

RJY, RTC కాంప్లెక్స్ దగ్గర, రిలయన్స్ పెట్రోల్ బంక్ ఎదురుగా గల అగ్రి షాప్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆసక్తిగలవారు బయోడేటాతో సంప్రదించండి.

DRIVERS

కారు డ్రైవర్లు కావలెను. అనుభవం కలిగి ఉండవలెను. సమీర ఆగ్రో ఇండస్ట్రీస్, నరేంద్రపురం. ✆ 96031 95383, 89784 87246, 93908 11822.

TOURS & TRAVELS

కావేరి పుష్కరాలు శ్రీరంగం, రామేశ్వరం + 30 క్షేత్రాలు, సెప్టెంబర్ 15న AC యాత్ర, సెప్టెంబర్ 4న గోవాసిటీ + కర్ణాటక శ్రీరంగపట్నం + 20 క్షే॥ AC యాత్ర. లక్ష్మీటూర్స్ ✆ 98662 46466.

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ తూర్పుగోదావరి జోన్ రైతు ధర రూ. 3-59 పై॥

★ గోదావరి జోన్ రైతు ధర రూ. 3-59 పై॥

EENADU
For Advertisement Contact:
80085 97606
80085 97603
RJY: 9177111602
KKD: 99899 97642
AMP: 91771 11542

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రైవేటీకరణ ఆలోచన విరమించుకోండి

భానుగుడి సెంటర్, న్యూస్‌టుడే: తపాలా ఉద్యోగుల డిమాండ్ల సాధనకై జిల్లాలోని కాకినాడ, సామర్లకోట పరిధిలోని తపాలాశాఖ ఉద్యోగులు బుధవారం కాకినాడ ప్రధాన తపాలా కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా డివిజనల్ సెక్రటరీ ఎస్.వి.యస్.సాయిరాం మాట్లాడుతూ తపాలా శాఖలోని అన్ని విభాగాల్లోని ఖాళీలను భర్తీ చేయాలని, అదే విధంగా గ్రామీణ డాక్ సేవక్ సమస్యలను పరిష్కరించాలన్నారు. వారానికి ఐదురోజుల పనిదినం, ఉద్యోగులపై ఒత్తిళ్లు మానుకోవాలన్నారు. ముఖ్యంగా తపాలాశాఖను ప్రైవేటీకరణ చేసే ప్రయత్నం పూర్తిగా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సాయిరాం, వీరభద్రరావు, శ్రీరామచంద్రరావు, సీహెచ్.నాగేశ్వరరావు, తురగా సూర్యారావు, దిలీప్, సీహెచ్.భద్రరావు తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న తపాలాశాఖ ఉద్యోగులు

ధరవరలు

అంబాజీపేట కొబ్బరిమార్కెట్

కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	8,600
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ:	
గండేరా	10,000
గటగట	6,000
కొత్తకాయ:	
గండేరా	9,500
గటగట	6,000
నీటికాయ(వెయ్యింటికి):	
పాత(ముక్కుడు)కాయ	7,000 -7,500
కొత్త(పచ్చి)కాయ	8,000-8,200
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలకు	2100
1 కిలోకు	160

రావులపాలెం అరటి మార్కెట్

గెల ఒక్కొంటికి

రకం	గరిష్ఠ రూ.	కనిష్ఠ రూ.
కర్పూర	400	200
చక్రకేళి (తెలుపు)	400	150
చక్రకేళి (ఎరుపు)	600	300
అమృతపాణి	400	250
భుషావళి	250	100
దేశవాళి (కూరఅరటి)	350	100

చికెన్ ధర కిలోకు రూ॥లో (వెన్‌కాబ్)

ఫారంరేటు	84-00
రిటైల్ లైవ్	99-00
డ్రెస్డ్	139-00
స్కిన్‌లెస్	163-00

రొయ్యల ధరలు - అమలాపురం

వనామీ ప్రాన్ (కిలో ఒక్కొంటికి రూ.లలో)

20 కౌంట్ -	620	42 కౌంట్ -	390	63-70 కౌంట్ -	310
25 కౌంట్ -	520	43-45 కౌంట్ -	380	73-80 కౌంట్ -	290
30 కౌంట్ -	450	46-47 కౌంట్ -	370	83-90 కౌంట్ -	270
32 కౌంట్ -	430	50 కౌంట్ -	360	93-100 కౌంట్ -	250
40 కౌంట్ -	410	51-60 కౌంట్ -	330		

టంగుటూరి జీవితం అందరికీ ఆదర్శం

కలెక్టర్ కార్తికేయ మిశ్రా




ప్రకాశం పంతులు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ కార్తికేయ మిశ్రా, జేసీ, ఎస్పీ

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం అందరికీ ఆదర్శమని కలెక్టర్ కార్తికేయ మిశ్రా అన్నారు. బుధవారం టంగుటూరి జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా కాకినాడలో నిర్వహించారు. స్థానిక జడ్పీ కూడలిలో ప్రకాశం పంతులు విగ్రహానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ప్రకాశం పంతులు ఎనలేని సేవలు అందించారని అన్నారు. ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి ఆయన పాటుపడ్డారని పేర్కొన్నారు. 1928లో సైమన్ కమిషన్ పర్యటనకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో ఆయన చూపిన వీరోచిత ధైర్యసాహసాలు నిరుపమానం. రాజమహేంద్రవరం మున్సిపల్ ఛైర్మన్‌గా కూడా ఆయన పనిచేశారని, ఈ జిల్లాతో ప్రకాశం పంతులుకు అవినాభావ సంబంధం ఉందన్నారు. యువత ఆంధ్రకేసరి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణ, పట్టుదల అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ మల్లికార్జున, డీఆర్వో జితేంద్ర, ట్రెజరీ డీడీ పీవీ భోగారావు, బీసీ కార్పొరేషన్ ఈడీ జ్యోతి, పౌరసరఫరాల డీఎం కృష్ణారావు, డీఎస్‌వో రవికిరణ్, ఆర్డీవో రఘుబాబు, సమాచారశాఖ డీడీ ఫ్రాన్సిస్, తహసీల్దారు బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ నివాళి

రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ వి.ఆనందసూర్య బుధవారం స్థానిక జడ్పీ కూడలిలోని ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కర్రి వీర్రెడ్డి నివాళి అర్పించారు.

స్ఫూర్తిదాయకం

బాలాజీ చెరువు సెంటర్: ప్రకాశం పంతులు ప్రజల్లో, ప్రత్యేకించి యువతలో సమున్నత లక్ష్యాల స్ఫూర్తి నింపారని జిల్లా ఎస్పీ విశాల్ గున్ని అన్నారు. కాకినాడ జిల్లా పరిషత్ కూడలిలోని టంగుటూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మేఘం కమ్మింది... చినుకు రాలింది



రాజమహేంద్రవరంలో బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఆకాశంలో దట్టమైన మేఘం కమ్మింది. కొన్నిప్రాంతాల్లో చినుకులు పడగా మిగిలిన ప్రాంతాల్లో చల్లని గాలులు వీచాయి.

బెండ మొక్క... ఎదిగింది ఎంచక్కా



పి.గన్నవరం, న్యూస్‌టుడే: పి.గన్నవరం శివారు అంబేడ్కర్ కాలనీలో నాగాబత్తుల శకుంతల ఇంటి పెరట్లో బెండమొక్క 13 అడుగుల ఎత్తు పెరిగింది. జూన్ నెలలో నాటిన బెండ విత్తనం ఇలా పెరిగి పొదులా పాకడంతో ఒక పొడవాటి కర్రను దానికి ఆధారంగా ఉంచారు. బెండ మొక్క సాధారణంగా మూడున్నర నుంచి నాలుగు అడుగుల పొడవు పెరుగుతుందని అమలాపురం ఉద్యానశాఖ సహాయ సంచాలకుడు సి. హెచ్.శ్రీనివాస్ తెలిపారు. సేంద్రియ ఎరువు, సక్రమంగా నీరందించడం ద్వారా ఇలా ఎత్తు పెరగవచ్చని ఆయన వివరించారు. ఈ మొక్క ఇంతవరకు 25 బెండకాయలు కాసిందని శకుంతల తెలిపారు.



రామకృష్ణారావుపేటలో తెదేపా అభ్యర్థిని రిక్కా లక్ష్మి తరపున నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప

వైకాపాకు ఓటేస్తే అరాచకాన్ని ప్రోత్సహించినట్లే

ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో వైకాపాకు ఓటేస్తే అరాచకాన్ని ప్రోత్సహించినట్లేనని ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. నగరంలోని 32వ డివిజన్‌లో తెదేపా అభ్యర్థిని రిక్కా లక్ష్మి తరపున బుధవారం సాయంత్రం చినరాజప్ప ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా నేర చరిత్రగల పార్టీ అన్నారు. ఆ పార్టీ గెలిస్తే రౌడీయిజం, భూకబ్జాలు, అరాచకాలు తెరపైకి వస్తాయన్నారు. ప్రస్తుతం కాకినాడ నగరవాసులు ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నారన్నారు. గతంలో రౌడీయిజం చేశారు... ఇప్పుడు బెట్టింగులు, బుకీలు నిర్వహిస్తూ దొరికిపోతున్నారని కొందరు నాయకులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. బెట్టింగుల వ్యవహారంలో ఇక్కడి మాజీ ఎమ్మెల్యేకు కూడా పాత్ర ఉందని ఆరోపించారు. ఇటువంటి వారిని ఆదరిస్తే ఏం జరుగుతుందో తెలుసుకోవాలని ప్రజలను ఆయన కోరారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ కేవీ సత్యనారాయణరెడ్డి, నగర మైనారిటీ విభాగం అధ్యక్షుడు ఎంఎ సయ్యాద్ పాల్గొన్నారు.

తెలుగుదేశంతోనే బ్రాహ్మణుల సంక్షేమం

కార్పొరేషన్ ఛైర్మన్ వేమూరి



మాట్లాడుతున్న ఆనందసూర్య

సర్పవరం జంక్షన్, న్యూస్‌టుడే: బ్రాహ్మణుల సంక్షేమం తెదేపాతోనే సాధ్యమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్రాహ్మణుల అభ్యున్నతికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి 9 రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని కార్పొరేషన్ ఛైర్మన్ వేమూరి ఆనందసూర్య తెలిపారు. బుధవారం కాకినాడ విద్యుత్‌నగర్ చల్లా కల్యాణ మండపంలో రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన సమావేశం జిల్లా అధ్యక్షుడు పొనుగుపాటి సోమసుందరం అధ్యక్షతన జరిగింది. ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, ఛైర్మన్ వేమూరి ఆనందసూర్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆనందసూర్య మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన 70 వసంతాల తర్వాత బ్రాహ్మణ సంక్షేమానికి కృషి చేసింది ఒక్క ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాత్రమే. రూ.2,500గా నున్న అర్చకుల జీతాలను రూ.10 వేలకు పెంచారని గుర్తుచేశారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో తెదేపా, భాజపా అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ కాకినాడ, కాకినాడ గ్రామీణ నియోజకవర్గంలో 1400 మంది బ్రాహ్మణ లబ్ధిదారులకు రూ 2.88 కోట్ల మేర రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రత్యేకంగా నాలుగు కల్యాణ మండపాలు నిర్మిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర ఉపాధ్యక్షుడు పురుషోత్తమరాజు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ విశ్వనాథం, బ్రాహ్మణ చైతన్యవేదిక జిల్లా అధ్యక్షుడు బి.శ్రీకృష్ణ, నాయకులు రాణి శ్రీనివాస్, చల్లా నిరంజన్, సభ్యులు పాల్గొన్నారు.

మండల పరిషత్తు కార్యాలయ సిబ్బంది సస్పెన్షన్

మండపేట రూరల్, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్తు కార్యాలయ సూపరింటెండెంట్ సుగుణశ్రీ కుమారి, సీనియర్ సహాయకుడు మల్లేశ్వరావుపై సస్పెన్షన్ వేటు వేస్తూ జిల్లా పరిషత్తు సీఈవో పద్మ ఆదేశాలు జారీ చేశారు. 2002లో కేశవరంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన పి.సూర్యనారాయణకు పూర్తి స్థాయిలో పింఛను అందకపోవడంతో 2014లో హైకోర్టును ఆశ్రయించారు. పింఛనుదారుకు న్యాయం చేయాలని 2015లో కోర్టు ఆదేశాలు జారీ చేసింది. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగ వ్యవహరించి ఆయనకు పింఛను అందకపోవడానికి కారణమైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావడంతో జిల్లా పరిషత్తు సీఈవో చర్యలు తీసుకున్నారు. వీరితోపాటు గతంలో ఇక్కడ పనిచేసిన సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌ను సైతం సస్పెండ్ చేశారు. 2002 నుంచి మండల పరిషత్తు కార్యాలయంలో పనిచేసిన పలువురు ఎంపీడీవోలు, సూపరింటెండెంట్‌లు, సీనియర్ సహాయకులపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిసింది. దీనిపై జడ్పీ సీఈవోను వివరణ కోరగా 2002 నుంచి ఇక్కడ పనిచేసిన అధికారులు, సిబ్బందిపై చర్యలకు కలెక్టర్‌కు నివేదించినట్లు చెప్పారు. తాజాగా కొందరిని సస్పెండ్ చేయగా.. మరికొంతమందిపైనా చర్యలు ఉంటాయన్నారు.

నగరపాలక ఎన్నికల్లో అధికార దుర్వినియోగం

వైకాపా జిల్లా అధ్యక్షుడు కన్నబాబు ఆరోపణ



సమావేశంలో మాట్లాడుతున్న వైకాపా జిల్లా అధ్యక్షుడు కన్నబాబు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: అధికార తెదేపా ప్రభుత్వం కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని వైకాపా జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు ఆరోపించారు. కాకినాడ వైకాపా ఎన్నికల కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ నగర కో-ఆర్డినేటర్లు ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి, ముత్తా శశిధర్, కాకినాడ పార్లమెంట్ ఇన్‌ఛార్జి చలమలశెట్టి సునీల్‌తో కలిసి మాట్లాడారు. ప్రభుత్వం మెప్మా అధికారులను సామర్లకోటకు ఉంచి, డ్వాక్రా మహిళ ఓట్లను తెదేపాకు అనుకూలంగా వేయించటానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కాకినాడ నగరపాలక సంస్థ మెప్మా విభాగానికి చెందిన రిసోర్స్‌పర్సన్(ఆర్‌పీ)లను వినియోగించి, డ్వాక్రా మహిళతో ఓట్లు వేయించుకోవాలని చూస్తున్నారని అన్నారు. ఆర్‌పీలు అధికార పార్టీ వలలో పడొద్దని సూచించారు. ఈనెల 26న వైకాపా అధినేత, ప్రతిపక్షనేత జగన్ కాకినాడలో ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకూ రోడ్డు షో నిర్వహిస్తారని తెలిపారు. కాకినాడలో వైకాపా విజయం ఖాయమన్నారు. మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ ఓటమి భయంతో వైకాపా సానుభూతి పరులపై కేసులు నమోదు చేస్తున్నారన్నారు. ఈ ఎన్నికల్లో అధికార తెదేపా కుట్ర చేస్తోందన్నారు. గత మూడు దఫాలుగా కాకినాడలో తెదేపా అడ్రస్ గల్లంతు అయ్యిందన్నారు. ఈసారి ఎన్నికల్లోనూ అదే పునరావృతం అవుతుందన్నారు. దమ్ముంటే ఈ ఎన్నికల్లో వైకాపాను ఎదుర్కోవాలని తెదేపా నేతలకు సవాల్ విసిరారు.

హామీలను విస్మరించారు: కాకినాడ ఎన్నికల్లో కాపులు తెదేపాను ఓడించాలని వైకాపా నాయకురాలు జక్కంపూడి విజయలక్ష్మి కోరారు. బుధవారం పార్టీ ఎన్నికల కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కాపులకు సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీని పూర్తిగా విస్మరించారన్నారు.

చలనచిత్రాలు **తిరుమల** - నక్షత్రం, **వీర్‌కమల్**- నిన్నుకోరి, **ఆనంద్**- లై, **అంజని** - నక్షత్రం, **సంగీత్**- నేనే రాజు నేనే మంత్రి, **గీత్**- ఆనబెల్, **దేవీస్ర్కీన్ 1**- నేనే రాజు నేనే మంత్రి, **దేవీస్ర్కీన్ 2**- ఫిదా, **దేవీస్ర్కీన్ 3**- వివేకం, **శ్రీప్రియ**- వివేకం, **పద్మప్రియ** - వివేకం, **సిఅండ్‌సి 1**- జయ జానకి నాయక, **సిఅండ్‌సి 2**- ఆనందోబ్రహ్మ, **లక్ష్మి** - వివేకం, **మయూరి** - డీజే(దువ్వాడ జగన్నాథమ్), **సత్యగౌరి** - పెర్‌ఫ్యూమ్ గర్ల్.

కాకినాడ నగరం

నిన్నటి రైతు బజారు ధరలు

టమోటా-40, వంకాయలు-24, బెండకాయలు-26, బీరకాయలు-24, దొండకాయలు-26, కాకరకాయలు-16, పచ్చిమిరప-32, 48 క్యాబేజీ-32, క్యారెట్-40,50 బీట్‌రూట్-26, చిక్కుడు-72 గోరుచిక్కుడు-26, దోసకాయ-14, ఆనపకాయ-15,12 ఉల్లి-21,20, బంగాళాదుంపలు-11,15, అల్లం-60, 50



39వ వార్డులో తెదేపా అభ్యర్థిని శేషుకుమారికి మద్దతుగా ప్రచారంలో భాగంగా ఇస్త్రీ చేస్తున్న మంత్రి జవహర్



39వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి రామలక్ష్మి ప్రచారం



జెండా పసుపు... అభ్యర్థి స్వతంత్రుడే...



1వ డివిజన్‌లో సైకిల్ గుర్తుతో యువకుల సందడి

విశాలమైన దారులు... ఆహ్లాద వాతావరణం

19 డివిజన్ సమీక్ష

న్యూస్‌టుడే, కాకినాడ నగరం

నగరంలో 19వ డివిజన్‌లో దాదాపు అన్ని రహదారులు విశాలంగా ఉంటాయి. వీధులలో ఏపుగా పెరిగిన చెట్లతో ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. ఈ డివిజన్‌లో పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కొలువుదీరాయి. దాంతో ఇక్కడ అక్షరాస్యత కూడా ఎక్కువే.

ముఖ్యమైన ప్రాంతాలు

రామాలయం వీధి, జాలవారి వీధి, పాఠశాల వీధి, గరికిన సత్తిరాజు వీధి, సూరాడవారి వీధి, గోలీలపేట లయన్స్ క్లబ్ వీధి, సమ్మిడివారి వీధి, గోపాలకృష్ణనగర్, యాళ్లవారి గరువు, ఇందిరానగర్, బెదరేష్ కాలనీ, సత్యదేవా కాలనీ.

డివిజన్ పరిస్థితి

ఎస్సీల జనాభా కాస్త ఎక్కువ. మొత్తం ఓటర్లలో 1,500కు పైగా ఎస్సీలుంటారు. తదుపరి బీసీ, ఓసీ, ఇతరులుంటారు. ఇక్కడి ఎన్నికను ఎస్సీ ఓటర్లే ప్రభావితం చేస్తారు. దాంతో ప్రస్తుతం ఈ డివిజన్‌ను ఎస్సీ జనరల్‌కు కేటాయించారు.



డివిజన్‌లో లయన్స్ క్లబ్ నిర్మించిన కాలనీ ముఖద్వారం



ఇవీ లెక్కలు..

జనాభా	:	6,258
పురుషులు	:	3,094
మహిళలు	:	3,164
ఓటర్లు	:	3,571
పురుషులు	:	1,748
మహిళలు	:	1,823

సమస్యలు...

కాలువలు అధ్వానంగా ఉన్నాయి. చాలా వీధులలో ఈ పరిస్థితి ఉంది. పదేళ్ల కింద నిర్మించిన కాలువలు ప్రస్తుత పెరిగిన జనాభాకనుగుణంగా లేవు. కాలనీలలో రహదారులు విశాలంగా ఉన్నా ఎత్తు చేయాల్సి ఉంది. చిన్న కాలువలను పెద్ద కాలువకు అనుసంధానం చేయాలి. ఎన్‌టీఆర్ నగర్‌కు వెళ్లే రోడ్డును వెడల్పు చేసే పనులు ఇంకా అసంపూర్తిగానే ఉన్నాయి. వాటిని త్వరితగతిన పూర్తిచేసి సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేయాలి.

ప్రధాన డిమాండ్...

డివిజన్‌లో తాగునీటి సమస్య ఎక్కువగా ఉంది. కొన్ని సార్లు కొళాయిలు సక్రమంగా రావు. ధారగా రావటంతో బిందె నీళ్లు నిండటానికి చాలాసేపు వేచిచూడక తప్పటంలేదు. ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



33వ డివిజన్‌లో తెదేపా అభ్యర్థికి ఓటేయాలని కోరుతున్న అనకాపల్లి ఎంపీ అవంతి శ్రీనివాస్



24వ డివిజన్‌లో తెదేపా అభ్యర్థి దోకుబుర్ర భద్రం తరఫున ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే నారాయణమూర్తి. విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ సింహాద్రి కనకాచారి



17, 18 డివిజన్లలో ప్రచారంలో పాల్గొన్న లక్ష్మీపార్వతి తదితరులు

ఇరు ప్రాంతాల వారధి

20 వ డివిజన్

న్యూస్‌టుడే, బాలాజీ చెరువు(కాకినాడ)

కాకినాడ నగరంలో 20వ డివిజన్ ఇరు ప్రాంతాల వారధి. అటు గ్రామీణం... ఇటు నగరం పరిధికి అత్యంత సమీప ప్రాంతం. ఆయా ప్రాంతాలను ఏకం చేసే 20వ డివిజన్ ఓ వారధి. ఇక్కడి కార్పొరేట్ సీటును బీసీ జనరల్ అభ్యర్థికి కేటాయించారు.

ప్రధాన ప్రాంతాలు...

ఎన్‌టీఆర్ నగర్, మహాలక్ష్మినగర్, రణదీప్ నగర్, జానకీ నగర్, లక్ష్మినగర్

సౌకర్యాలివి...

విద్యార్థుల చదువు కోసం ఈ డివిజన్‌లో ఓ ఉన్నత పాఠశాల ఉంది. రెండు రూపాయలకే 25 లీటర్ల మంచినీటిని అందించే ఎన్‌టీఆర్ సుజల కేంద్రం ఇక్కడ ఉంది. నిరుపేదలకు ఉచిత వైద్యాన్ని అందించి, మందులను ఇచ్చే ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రం 20వ డివిజన్‌కు మరో అదనపు సౌకర్యం. మహాలక్ష్మి నగర్‌లో ఓ మున్సిపల్ పార్కు ఉంది.



ఎన్‌టీఆర్ నగర్ కూడలి

ఇవీ లెక్కలు..

జనాభా	:	5,928
పురుషులు	:	2,974
మహిళలు	:	2,954
ఓటర్లు	:	4,623
మహిళలు	:	2,355
పురుషులు	:	2,268

సమకూర్చాల్సినవి...

ఇక్కడివారు పారిశుద్ధ్యం, మంచినీటి సమస్యతో సతమతమవుతున్నారు. వర్షం వస్తే రోడ్లన్నీ మునిగిపోతుంటాయి. లోవోల్టేజీ సమస్య మరింత వేధిస్తోంది. రహదారులను విస్తరించాల్సిన అవసరం ఉంది. మహాలక్ష్మినగర్ పార్కులో నడక మార్గం అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రధాన డిమాండ్...

ఈ డివిజన్‌లోని మహాలక్ష్మి నగర్... అటు గ్రామీణం, ఇటు నగరం పరిధి మధ్యలో ఉండడంతో ప్రాంతం మొత్తాన్ని నగరపాలక సంస్థలో విలీనం చేయాలని ఇక్కడి ప్రజల ప్రధాన డిమాండ్. ఈ డివిజన్‌లో కొంత ప్రాంత పరిధి ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉంది. పరిధిని నగరంలో ఉన్న పోలీస్ స్టేషన్‌కు కలపాలంటూ నివాసితులు కోరుతున్నారు.



10వ డివిజన్ దుమ్ములపేటలో వైకాపా అభ్యర్థి దాసరి నారాయణమ్మ తరఫున ప్రచారం చేస్తున్న రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి, మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ

తెదేపాతోనే అభివృద్ధి సాధ్యం

మంత్రులు పుల్లారావు, రవీంద్ర

కాకినాడ నగరం: తెదేపాతో అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, కొల్లు రవీంద్ర అన్నారు. కాకినాడ నగరంలోని 12వ డివిజన్‌లో పార్టీ అభ్యర్థి తుమ్మల సునీతకు మద్దతుగా బుధవారం మంత్రులు ప్రచారం చేశారు. సంజయ్‌నగర్, పర్లోవపేట, ఏఎంజీ పాఠశాల ప్రాంతాలలో వారు పర్యటించి ఓట్లు అభ్యర్థించారు. తెదేపా హయాంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందింది. పేదలకు ఇళ్లస్థలాలు మంజూరు చేయడం జరిగిందని, త్వరలో అందరికీ ఇళ్లు పథకంలో ఈ ప్రాంతంలో 4,608 ఇళ్లను నిర్మించనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం రాజీవ్‌గృహకల్ప పేరిట నాసిరకంగా నిర్మాణాలు చేపట్టింది. అవి అనతి కాలానికే శిథిలమైతే, వాటి మరమ్మతులకు సీఎం చంద్రబాబు నిధులు మంజూరు చేశారని మంత్రులు గుర్తుచేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే శివ, స్థానిక నాయకులు పాల్గొన్నారు. అనంతరం 13వ డివిజన్‌లోను తెదేపా అభ్యర్థి గద్దేపల్లి దానమ్మ తరఫున మంత్రులు ప్రచారం చేశారు.



12వ డివిజన్‌లో పర్యటిస్తున్న మంత్రులు పుల్లారావు, రవీంద్ర

కాకినాడ నగరం

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

కాకినాడ క్రైం: ప్రేజరుపేటకు చెందిన ఓ యువకుడి అదృశ్యంపై కాకినాడ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ప్రేజరుపేటకు చెందిన ఓలేటి ప్రసాద్(25) జులై 28న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. యువకుడి తల్లి నూకరత్నం బుధవారం ఫిర్యాదు చేశారు.

ప్రవేశాలకు అక్టోబరు 5 ఆఖరు

భానుగుడి సెంటర్, న్యూస్‌టుడే: బి.ఆర్.అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ఈ విద్యాసంవత్సరం నుంచి ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్(సీబీసీఎస్)తోపాటు సెమిస్టర్ విధానం అమల్లోకి రానుందని పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చప్పిడి కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ పసుపులేటి హరిరాంప్రసాద్ మాట్లాడుతూ సీబీసీఎస్ ద్వారా ఆర్ట్సు విద్యార్థులు ఆప్షనల్‌గా ఉపాధి అవకాశాలు గల ఒక సైన్స్ సబ్జెక్టును, సైన్స్ విద్యార్థులు ఒక ఆర్ట్సు సెబ్జెక్టును ఎంచుకునే స్వేచ్ఛ ఉంటుందన్నారు. మొదటి సంవత్సరం డిగ్రీలో ప్రవేశాలకు రెండు వందల అపరాధ రుసుముతో అక్టోబరు 5లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

తొలి ఓటు వేస్తాం... అభివృద్ధికి చోటిస్తాం

ఓటు వేస్తే నాకేం వస్తుంది... ఎందుకులే ఓటు వేయడం... అంటూ పలువురు హక్కును నిరుపయోగంగా మార్చేస్తున్నారు. దేశం అభివృద్ధి చెందాలన్నా... సమాజంలో మార్పు రావాలన్నా ఓటు ఒక్కటే ఆయుధం. సేవా కార్యక్రమాల్లో ముందుండే యువత ఓటు హక్కుపై అవగాహన కల్పించడంలోనూ చైతన్యంతో సాగాలని పలువురి ఆకాంక్ష. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికల్లో తొలి సారిగా ఓటు హక్కు వినియోగించుకోనున్న యువత ఉత్సాహంతో ఏం చెబుతున్నారంటే...

– న్యూస్‌టుడే, జగన్నాథపురం

చాలా ఆనందంగా ఉంది : మణికుమార్



మొదటిసారి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నాను. నా ప్రాంతం అభివృద్ధిలో ఓటు పాత్ర ఏవిధంగా ఉంటుందో పూర్తి అవగాహనతో ఉన్నాను. మంచి నాయకుడై ఉండి ప్రజల సమస్యలు అర్థం చేసుకునే వ్యక్తికే నా తొలి ఓటు.

ఓటు విలువ తెలియజేస్తాను : రాఘవేంద్రకుమార్



ఓటు అనేది సమాజాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందనడంలో సందేహం లేదు. చాలామందికి దీనిపై పూర్తి అవగాహన లేదు. చదువుకున్న యువత ముందుకు వచ్చి నేటి సమాజంలో ఓటు విలువను తెలియజేయాలి. అప్పుడే సమాజంలో మార్పు వస్తుంది.

యువతకే నా ఓటు : మధు



సమాజంలో ఏ చిన్నపాటి సమస్య వచ్చినా త్వరితతగిన స్పందించేది యువత మాత్రమే. సమాజంలో మార్పు రావాలన్నా యువత వల్లే సాధ్యం అవుతుంది. ఓటును నిరుపయోగంగా పోనివ్వను. బాధ్యతగల యువతకే నా ఓటు.

అభివృద్ధిలో భాగస్వామినవుతా : కె.కామేష్



నాయకుల తలరాతను మార్చేది ఓటు ఒక్కటే. అయిదేళ్ల పాలనలో ఏ విధంగా డివిజన్‌ను అభివృద్ధి చేయవచ్చునో అవగాహన ఉన్న నాయకుడికి మాత్రమే నా ఓటు. అప్పుడే అభివృద్ధిలో మనం కూడా ముందుంటామనే నా భావన. ప్రస్తుత ఎన్నికల్లో మంచి నాయకుడిని ఎన్నుకుని అభివృద్ధిలో ప్రజలందరూ భాగ్యస్వామం అయ్యేలా ఉండాలి.

మద్యానికి దూరంగా ఉండాలి : వి.రమేష్



మద్యానికి ఓటును తాకట్టు పెట్టే రోజుల పోవాలి. ఓటు విలువ తెలుసుకునే నాయకులు వీటన్నింటికీ యువతను దూరంగా ఉంచాలి. నా ప్రాంతం... నా ప్రజలు... నా సమస్యలు... అన్న నాయకుడికే అందరూ ఓటు వేయాలి. అప్పుడే మనం అభివృద్ధి చెందగలం.

యువత అవగాహన కలిగి ఉండాలి : దేవా మహేష్



ఓటు వినియోగంపై ప్రజలకు యువత అవగాహన కల్పించాలి. ఎన్నికలు వచ్చినప్పుడే కాకుండా మిగిలిన సందర్భాల్లోనూ ఓటు విలువపై అవగాహన కల్పిస్తూ మార్పు తీసుకురావాలి. అప్పుడే నిజమైన నాయకుడిని ప్రజలు ఎన్నుకుంటారు. రెండు రోజుల పాటు ఇచ్చే మద్యానికి, నగదుకు ప్రతీ యువత, ప్రజలు దూరంగా ఉండాలి. మొదటి ఓటును సేవ చేయాలనే నాయకుడికే వేస్తాను.

సేవచేసే వారికే ఓటు : విజయకుమార్



స్థానిక ఎన్నికల్లో మాప్రాంత అభివృద్ధిలో పాలు పంచుకునే నాయకులను ఎన్నుకునేందుకు మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకోనుండడం ఆనందంగా ఉంది. కష్టాల నుంచి ఎదిగిన నాయకులకు ఎదుటివారి కష్టాలు తెలుస్తాయి. అలాంటి వారికే నా ఓటు. సేవచేసే వారికే ఓటు వేస్తాను.

పర్యావరణ పండుగ వినాయక చవితి

జగన్నాథపురం, న్యూస్‌టుడే: పర్యావరణాన్ని పరిరక్షించే పండుగ వినాయక చవితి అని, ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని జీఎంసీ బాలయోగి మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.విశాలాక్షి అన్నారు. జగన్నాథపురంలో గ్రీన్‌కోర్ ఆధ్వర్యంలో మట్టివినాయక విగ్రహాలు పంపిణీ బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ గ్రీన్‌కోర్ సమన్వయకర్త కేసరి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు కె.విశాలాక్షి హాజరయ్యారు.

మట్టి గణపతులను పూజించి పర్యావరణ పరిరక్షణను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఉపాధ్యాయుడు ఎ.వెంకన్నబాబు అన్నారు. కొత్తపల్లి మూలపేటకు చెందిన విద్యార్థులు తయారు చేసిన మట్టి గణపతి విగ్రహాలను ఎస్పీ విశాల్‌గున్నికి ఆయన కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇలా చేయడం చాల సంతోషంగా ఉందన్నారు.



జిల్లా ఎస్పీ విశాల్‌గున్నికి మట్టివినాయక విగ్రహాలను అందిస్తున్న విద్యార్థులు

ప్రజల స్పందన బాగుంది: పళ్లంరాజు

గైగోలుపాడు, న్యూస్‌టుడే: కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో 17 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పోటీలో ఉన్నారని, వీరిని గెలిపించాలని ఓటర్లకు కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు విన్నవించారు. బుధవారం 50వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి పిల్లి సతీష్‌కు మద్దతుగా పళ్లంరాజు ఇంటింటా ప్రచారం చేశారు. ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని, తప్పనిసరిగా పోటీలోనున్న కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచి కాకినాడ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నులుకుర్తి వెంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పంతం నానాజీ, మాజీ ఎంపీ ఐతా బత్తుల బుచ్చిమహేశ్వరరావు, స్టేట్ యూత్ ప్రెసిడెంట్ వరప్రసాద్, యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి అబ్రహం రామ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రవిరాజా బొల్లంరెడ్డి, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



50వ డివిజన్ గైగోలుపాడులో అంబేడ్కర్ విగ్రహం వద్ద కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు, తదితరులు

27న బాడీబిల్డింగ్ 'బెంచ్ ప్రెస్' పోటీలు

బ్యాంకుకాలనీ (భీమవరం సాంస్కృతికం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని గౌతమి వ్యాయామ కళాశాల ఆవరణలో ఈనెల 27న తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల బాడీబిల్డింగ్ 'బెంచ్ ప్రెస్' పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ కార్యదర్శి షేక్ ఖాసీం బుధవారం తెలిపారు. ఈ పోటీలు ఉదయం 11 గంటలకు ప్రారంభిస్తారని, 8 విభాగాల్లో పోటీలు ఉంటాయని తెలియజేశారు. పోటీలో పాల్గొనే ఆసక్తి గల వారు చరవాణి నంబర్లు 93477 77778, 90301 85660ల్లో సంప్రదించవచ్చని చెప్పారు.

ఎన్టీఆర్ విగ్రహాన్ని అవమానపర్చిన కేసులో నిందితుల అరెస్టు

అంగర, న్యూస్‌టుడే: ఈ నెల ఒకటో తేదీన అంగర ఊర చెరువు సమీపంలో ఎన్టీఆర్ విగ్రహానికి చెప్పుల దండ వేసి అవమానపర్చిన ఘటనలో నిందితులను బుధవారం అరెస్టు చేసినట్లు అంగర ఎస్సై బి.రాజేష్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. విగ్రహానికి చెప్పుల దండ వేయడంతో పాటు గ్రామంలోని తెదేపా కార్యాలయం వద్ద గోడ పై ఎన్టీఆర్, చంద్రబాబు బొమ్మలకు నల్లరంగు పూసి అవమానపర్చారు. ఈ ఘటనలో అంగర గ్రామానికి చెందిన అడ్డాల శరణ్ కుమార్, సంకాబత్తుల నాగేంద్ర కుమార్ అనే ఇద్దరు యువకులను అరెస్టు చేసి ఆలమూరు ఏజేఎఫ్‌సీఎమ్ కోర్టుకు హాజరపర్చగా మేజిస్ట్రేట్ రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.

కార్మికుడి మృతి

పెద్దాపురం, న్యూస్‌టుడే: పెద్దాపురం పరిధిలోని వాలుతిమ్మాపురంలో ఉన్న ఒక రైసు మిల్లులో పనిచేస్తున్న కార్మికుడు మృతిచెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. గండేపల్లి మండలం మల్లేపల్లికి చెందిన రాజు (35) ఎప్పటి మాదిరిగా పనిచేస్తూ పైనుంచి కిందపడ్డాడు. పరిశ్రమ సిబ్బంది పెద్దాపురం ఆసుపత్రికి తీసుకురాగా వైద్యులు పరీక్షించి అప్పటికే మరణించినట్లు ధ్రువీకరించారు. పెద్దాపురం పోలీసులను వివరణ అడగ్గా తమకు సమాచారం వచ్చిందని శవాన్ని పోస్టుమార్టమ్ చేయించి విచారణ చేస్తామన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన:** వినాయకచవితి సందర్భంగా రేపటి స్పెషల్ ఆరాధనలో కాణిపాకంలోని శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి ఆలయ విశేషాలు; శ్రీ సామవేదం ప్రత్యేక ప్రవచనం 'శ్రీ గణేశ గీత' పూజ్యశ్రీ గణపతి సచ్చిదానందస్వామీజీ వినాయక చవితి దివ్యాశీస్సులు, 06-30: **అన్నదాత,** 07-00: **ఈటీవీ న్యూస్,** 07-30: **శుభమస్తు:** శిరిడిసాయికి హారతి సమర్పిస్తే ఎలాంటి ఫలితాలొస్తాయి; ఇల్లు నిర్మించే స్థలాన్ని శుద్ధి చేయడం ఎలా? (రేపటి స్పెషల్ శుభమస్తులో బ్రహ్మశ్రీ చాగంటి విశేష ప్రవచనం 'శ్రీ వినాయకవ్రతం'; అదృష్ట భాగ్యాన్నిచ్చే శ్రీ గణేశవాస్తు వివరాలు), 08-30: **టాలీవుడ్ టైమ్,** 09-00: **ఈనాడు సినిమా: తొలిచూపులోనే...** (కల్యాణ్‌రామ్, ఆకాంక్ష).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి':** ఘుమ ఘుమలు '**దొండకాయ పల్లీ ఇగురు**' మీచేతి వంట '**మిక్స్‌డ్ వెజ్ పికిల్**', '**ఆలూ తోటకూర వేపుడు**', జస్ట్ ఎ మినిట్ '**క్యాప్సికం ఫ్రిట్టర్స్**' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్–2** (రిపీట్), 05-30: **ఆడాళ్ళూ మజాకా:** రావులపాలెంలో పరవళ్ళు తొక్కిన అతివల ఉత్సాహం, 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్,** 09-30: **జబర్దస్త్:** కడుపుబ్బ నవ్వించే కామెడీ షో...), 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందోబ్రహ్మ రిపీట్
01:15 డిజె రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం 04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టంట్
10:00 ఆనందోబ్రహ్మ
10:15 డిజె
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 09:30, మ. 2:00, సా. 04:00, రా. 7:00)
బాడీ మైండ్ & సోల్ - సుఖజీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30).
విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: **కాబోయే అల్లుడు** (రాజేంద్రప్రసాద్, కల్పన), 10-00: మార్నింగ్ షో: **హంతకులొస్తున్నారు జాగ్రత్త!** (రామకృష్ణ అంజలి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: **ఆడుతూ పాడుతూ...** (శ్రీకాంత్, సునీల్), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: **జీవితమే ఒక సినిమా** (వరుణ్‌రాజ్, గీతాంజలి), రాత్రి: 7-00: ఫస్ట్ షో: **రామరాజ్యం** (జగ్గయ్య, సావిత్రి), 10-00: యువ దర్శకుడు హను రాఘవపూడితో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: **బ్రేక్ ఫాస్ట్ షో** - ఎగ్ క్రేప్స్ & తెలగపిండి రవ్వ బాత్, ఉ.8.00, రా.9:00: **బ్రేక్ ఫాస్ట్ షో** – అవకాడొ క్రేప్స్ & తెలగపిండి మిక్స్‌డ్ వెజిటబుల్ ఊతప్పం, ఉ.10.00: **పిండివంటలు, ప్రసాదాలు** – అటుకుల బర్ఫీ & కరివేపాకు అన్నం, ఉ.11.00, రా.10.45: **గోరు ముద్దలు** – పన్నీర్ మఖనీ రైస్, ఉ.11.15, రా.8:30: **డైట్ మెనూ (వృద్ధ వయసు వారికోసం)** – ఫిష్ కర్రీ విత్‌అవుట్ ఆయిల్, ఉ.11.30, రా.8:00: **గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్"** - అక్కి రోటీ & రాజంకి చట్నీ, మ.12.00: **టేస్ట్ ఆఫ్ ఇండియా** - మూరీ ఘూంటో (బెంగాలీ క్యూసైన్), మ.12.15, రా.10:15: **మమ్మీస్ కిచెన్** – బెల్లం రవ్వ హల్వా, మ.12.30, రా.8.45: **"కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - కేరళ స్టైల్ చికెన్ కర్రీ, మ.12.45: **సూప్స్ & స్టార్టర్స్** - షెజ్వాన్ బ్రొకోలీ పీనట్ టిక్రీ, మ.1.00, రా.7.00: **వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్)** – జపనీస్ ఫిష్ సూప్ అండ్ ప్రాన్స్ & ఫిష్ క్యాబేజి, మ.1.30, రా.10.00: **చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - బచ్చలికూర అవపెట్టిన కూర పులుసు, మ.1.45, రా.7.30: **పెరటి రుచులు,** మ.2.15, రా.10.30: **డిజైనర్ డిష్** – పన్నీర్ టమాటో మసాలా, మ.2.30: **చోటా చెఫ్** – పొటాటో క్యాబేజి బాల్స్, మ.3.30: **భళా మిస్టర్ బ్రహ్మచారి** – స్వీట్‌కార్న్ మష్రూమ్ సూప్, మ.5.15: **స్నాక్స్** - బ్రెడ్ దహీ వడ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: మధుమేహం... ఆధునిక చికిత్సలు, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, కొమ్ముచిక్కల, పశ్చిమ గోదావరి జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ విజయ గణపతి ఆలయం, ఖమ్మం, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: మధుమేహం... ఆధునిక చికిత్సలు, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 24-08-2017

SVBC (TTD) — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడ సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగళు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 వినాయక పూజావిధానం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 పత్రిపూజ - ఆరోగ్యం, 08-00 నేను - నాస్వామి, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 జ్యోతి గణేష్ ఆలయం, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 వినాయక వైభవం.

భక్తి TV — **ఉదయం:** 06-00 సాయి హారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయిగీతామృతం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 గణపతి వైభవం, 09-00 శ్రీగణేశాయ నమః, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 గణపతి కటాక్షం, 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీగణేశస్తోత్రం, 06-30 ఖైరతాబాద్ గణేష్ దర్శనం (లైవ్) **రాత్రి:** 07-00 జయ గణనాయక.. వినాయక (లైవ్), 08-00 వినాయకాయ విద్మహే, 08-30 గణపతి క్షేత్ర వైభవం, 09-00 శ్రీగణేశాయ నమః, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 శ్రీగణేశస్తోత్రం.

జీ తెలుగు — **ఉదయం:** 07-30 శుభమస్తు, 08-00 సినిమా: దమ్ము, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: భీమవరం బుల్లోడు.

మా (maa) — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: డాన్, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: షిరిడి సాయి, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI — **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: బంగారం, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: గుండెఝల్లుమంది, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: గోలీమార్.

వంగ సాగులో మెలకువలు

వంగ పంటను సంవత్సరంలో అన్ని సీజన్లలో సాగు చేయవచ్చు. మేలైన యాజమాన్య పద్ధతులు, సస్య రక్షణ చర్యలు సక్రమంగా పాటిస్తే అధిక దిగుబడులు సాధించి లాభాలు పొందవచ్చని నరసాపురం డివిజన్ ఉద్యాన శాఖాధికారిణి జి.విజయలక్ష్మి తెలిపారు.

వంగ సాగును వర్షాకాలంలో జులై, ఆగస్టు నెలల్లో, శీతాకాలంలో నవంబరు, డిసెంబరు నెలల్లో, వేసవిలో ఫిబ్రవరి, మార్చి మొదటి వారంలో నాటవచ్చు. నేలను నాలుగైదు సార్లు బాగా దున్ని చదును చేయాలి. వర్షాకాలం పంటకు బోదెలు, కాలువలు ఏర్పాటు చేయాలి. ఒక ఎకరానికి శీతాకాలం, వేసవికాలం పంటకు 40 చదరపు మీటర్ల నారుమడి అవసరం. సూటి రకాలకు 250 గ్రా., సంకర రకాలకు 150 గ్రా. విత్తనాలు అవసరం. ప్రాంతీయ మార్కెట్లో వినియోగదారుల అభిరుచిని బట్టి వంగలో రకాలను ఎంపిక చేసుకోవాలి. కోస్తా ఆంధ్ర ప్రాంతానికి ముఖ్యంగా భాగ్యమతి, పూసా పర్పుల్ లాంగ్, పూసా పర్పుల్ క్లస్టర్, పూసా క్రాంతి, గులాబీ రకాలు అనువైనవి. సంకరజాతి రకాల్లో.. ఉదారంగులో గుండ్రటి రకాలైన మహికో, రవయ్య, మహికో హైబ్రిడ్-6, మహికో హైబ్రిడ్ నెం.2, నెం.54, ఉత్కర్ష, మోహిని, అగొరా, సంజు, మ్యూ-మ్యూ రకాలు మేలైనవి.



సమగ్ర సస్యరక్షణ: పురుగు ఆశించిన కాయలు, కొమ్మలను తుంచి నాశనం చేయాలి. అంతర పంటలుగా బంతి, ఉల్లి, వెల్లుల్లి వేసుకోవాలి. లింగాకర్షణ బుట్టలు ఎకరానికి నాలుగు చొప్పున పెట్టాలి. తల నత్త ఆశించిన కొమ్మలను పురుగు ఆశించిన ప్రాంతం నుంచి ఒక అంగుళం కిందికి తుంచి నాశం చేయాలి. సాగులో అల్లిక రెక్కల పురుగులను మొక్కకు 2 చొప్పున పంట పెరిగే దశలో విడుదల చేయాలి. బి.టి. మందులను లీటరు నీటికి ఒక గ్రాము చొప్పున కలిపి పూత దశలో పిచికారి చేయాలి. ఎకరాకు 200 కిలోల చొప్పున వేపపిండి దుక్కిలో వేయాలి. బాక్టీరియా ఎండు తెగులున్న ప్రాంతాల్లో ఎకరాకు 6 కిలోల చొప్పున బ్లీచింగ్ పొడి ఎకరాలో చల్లుకోవాలి. ట్రయికోడెర్మా విరిడి కల్చర్‌ను ఎకరాకు 2-3 కిలోల చొప్పున దుక్కిలో వాడాలి. అయితే కిలో ట్రయికోడెర్మా విరిడి కల్చర్‌ను 10 కిలోల వేపపిండి, 90 కిలోల పశువుల ఎరువుతో కలిపి 10-15 రోజులు నీడలో ఉంచి, అప్పుడప్పుడు నీరు చల్లుతుంటే ఈ శిలీంధ్రం వృద్ధి చెందుతుంది. దీని వాడకం ద్వారా భూమి నుంచి వ్యాప్తిచెందే ఎండు, కుళ్లు తెగుళ్లను నివారించవచ్చు. రసం పీల్చు పురుగులు ఆశించకుండా ఎకరానికి 10 కిలోల చొప్పున కార్బోఫ్యూరాన్ గుళికలు వేసుకోవాలి. 2 మి.లీ. ప్రొఫెనోఫాస్ లేదా థియోడికార్బ్ 1 గ్రాము లీటరు నీటికి కలిపి పిచికారి చేసి కాయతొలుచు పురుగులను నివారించుకోవాలి. పంట పూత, కాయ దశలో 2,4-డి (10 మిల్లీ గ్రాములు లీటరు నీటికి) లేదా నాఫ్తలిన్ ఎసిటిక్ ఆమ్లం (ఎన్ఎఎ) 1 మి.లీ. 5 లీటర్ల నీటికి కలిపి, 10 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేస్తే 15-20 శాతం అధికోత్పత్తి వచ్చే అవకాశం ఉంది.

– న్యూస్‌టుడే, నరసాపురం (గ్రామీణ)

మొక్కజొన్నలో కాండంతొలిచే పురుగు

కాండంతొలిచే పురుగుల వల్ల మొక్కజొన్నకు 40-50 శాతం పంటనష్టం వాటిల్లుతుంది. రైతులు పంట ప్రారంభం నుండే జాగ్రత్తలు తీసుకోవాలని ఆమదాలవలస ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ డి.చిట్టిబాబు తెలిపారు.

మొక్క మొలకెత్తిన 10-40 రోజులు వరకు ఈ పురుగు ఆశిస్తుంది.

దీని తల్లి రెక్కల పురుగులు పంట లేని కాలంలో కలుపు మొక్కలు మీద, పొలం గట్ల మీద గుడ్లు పెడతాయి.

ఇవి 5-6 రోజుల్లో పొదిగి పిల్ల లార్వాలు బయటకు వస్తాయి. ఈ పిల్ల పురుగులు మొదట ఆకులపై పత్రపరితాన్ని గోకి తింటాయి. తరువాత ఆకు ద్వారా కాండం లోపలికి చేరుకుంటాయి.

కాండం లోపల పదార్థాన్ని కూడా గోకి తినడం వల్ల ఆకులు విచ్చుకున్నప్పుడు పొడవాటి చిల్లులు వరుస క్రమంలో కనిపిస్తాయి.

లార్వాలు ఎదుగుతున్న కొద్ది లోపల అంకురం తినడం వల్ల మొవ్వ ఎండిపోతుంది. మొవ్వ చేత్తో పీకితే సులువుగా ఊడి వస్తుంది. దీనిని 'డెడ్‌హార్ట్' అంటారు.

కాండం లోపల చూస్తే గుండ్రని లేదా 'ఎస్' ఆకారపు సొరంగాలు ఏర్పడుతాయి. మొక్కలు చనిపోయి పంటకు తీవ్రనష్టం వాటిల్లుతుంది.

నివారణ: పొలంలో కలుపు మొక్కలు చెత్త-చెదారం లేకుండా శుభ్రంగా ఉంచాలి.

పురుగు ఆశించిన మొక్కలను పీకి నాశనం చేయాలి.

కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరాకు 3 కిలోల చొప్పున పైరు మొలకెత్తిన 25-30 రోజులకు ఆకు సుడుల్లో వేయాలి. పురుగును సమర్థవంతంగా నివారించగలుగుతాం.

పైరు మొలకెత్తిన 10-12 రోజులకు మోనోక్రోటోఫాస్ 320 మి.లీ., 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేస్తే పురుగును సమర్థవంతంగా నివారించవచ్చు.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం (వ్యవసాయం)

రామాలయాన్ని సందర్శించిన కలెక్టర్లు

భద్రాచలం, న్యూస్‌టుడే: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారి ఆలయాన్ని సరిహద్దు జిల్లాలోని ఐఏఎస్ అధికారులు బుధవారం రాత్రి దర్శించుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ రాజీవ్‌గాంధీ, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, ఆ జిల్లా జేసీ మల్లికార్జునరావు, అసిస్టెంట్ కలెక్టర్ ఆనంద్, చింతూరు ఐటీడీఏ పీవో చినబాబు, రాజమండ్రి మున్సిపల్ కమిషనర్ విజయరామరాజు, ఎటపాక ఆర్డీవో ఎల్లారమ్మ, చింతామణి, వీఆర్వో రామకృష్ణ, భద్రాచలం ఆర్డీవో శివనారాయణరెడ్డి రామాలయాన్ని దర్శించుకున్నారు. వీరికి ప్రధానార్చకులు జగన్నాథాచార్యులు ఆశీర్వచనం అందించి ఆలయ విశిష్టతను వివరించారు. ప్రధాన ఆలయంలోని సీతారాములవారితో పాటు అనుబంధంగా ఉన్న ఆంజనేయస్వామివారిని లక్ష్మీతాయారు అమ్మవారిని దర్శించి పూజలు చేశారు. ఏఈ నరసింహరాజు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి తీర్థప్రసాదాలను అందించారు. తూ.గో జిల్లా ఎటపాకలో జరిగిన సమీక్షకు ఆ జిల్లా యంత్రాంగం తరలి వచ్చింది. ఇరు జిల్లాల కలెక్టర్లు స్నేహితులు కావడంతో రామాలయాన్ని సంప్రదాయ వస్త్రాలతో దర్శించి పూజలు చేశారు. గతంలో ఒకసారి వీరిద్దరు భద్రాచలంలో కలుసుకుంటారని ప్రచారం సాగినప్పటికీ అప్పుడు వాయిదా పడింది. ఐదు గ్రామ పంచాయతీలు తిరిగి భద్రాచలంలో కలుస్తాయన్న వాదనలు బలంగా వినిపిస్తున్న నేపథ్యంలో కలెక్టర్ల మధ్య ఆ తరహా చర్చ జరిగిందా లేదా అన్నది తెలియాల్సి ఉంది.



రాములవారిని దర్శించుకున్న కలెక్టర్లు రాజీవ్‌గాంధీ, కార్తికేయ మిశ్రా

మిగిలింది 4 రోజులే

(మొదటి పేజీ తరువాయి) నిర్వహిస్తారని తెలిపారు. గురువారం నుంచి పార్టీ ప్రచారం మరింత ముమ్మరం చేస్తామని చెప్పారు.

జగన్‌పై ఘాటు విమర్శలు..

రాష్ట్ర మంత్రులు యనమల రామకృష్ణుడు, కళా వెంకట్రావ్ వైకాపా అధినేత జగన్‌పై ఘాటుగా విమర్శలు చేశారు. యనమల 'ఈటీవీ'తో మాట్లాడుతూ కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారానికి జగన్‌ను అనుమతించడం ఏమేరకు సబబో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆలోచించాలని సూచించారు. జగన్ వంటి క్రూరత్వం ఉన్న నాయకులను ఎన్నికల పరిధి నుంచి బహిష్కరించాలని ఆయన కోరారు. కళా వెంకట్రావ్ విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో అరాచకానికి తావు ఉండకూడదన్నారు. సీఎంను కాలుస్తామన్న పదజాలాన్ని 70 సంవత్సరాల ప్రజాస్వామ్యంలో ఎవరూ వాడలేదన్నారు. వైకాపా అభ్యర్థులను ఓడించడమే ప్రజలు లక్ష్యంగా పెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఎంపీ రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ కాకినాడ ఎన్నికల్లో తెదేపా, భాజపా విజయం తథ్యమన్నారు.

వైకాపా ప్రచారం..

వైకాపా అభ్యర్థుల తరఫున ఆ పార్టీ నేతలు విజయసాయిరెడ్డి, మోపిదేవి వెంకటరమణ, పార్థసారధి, లక్ష్మీపార్వతి తదితరులు పలు డివిజన్లలో ప్రచారాన్ని నిర్వహించారు. విజయసాయిరెడ్డి, ముత్తాగోపాలకృష్ణ, సునీల్ తదితరులు 6, 7, 13, 16 డివిజన్లలో పర్యటించారు. వైకాపా జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు కన్నబాబు మాట్లాడుతూ వైకాపా అధినేత వై.ఎస్.జగన్ 26వ తేదీ ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు రోడ్డుషో నిర్వహిస్తారన్నారు. తమ పార్టీకి ప్రజల్లో ఆదరణ ఉందని తెలిపారు. వైకాపా నేతలు మోపిదేవి వెంకటరమణ, కె.పార్థసారధి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మత్స్యకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తెదేపా విస్మరించిందని విమర్శించారు. .

భాజపా తరఫున మంత్రి మాణిక్యాలరావు...

భాజపా అభ్యర్థుల తరఫున రాష్ట్ర మంత్రి మాణిక్యాలరావు 29, 35 డివిజన్లలో ప్రచారం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా పళ్లంరాజు, డీసీసీ అధ్యక్షుడు నానాజీ 50వ డివిజన్‌లో ప్రచారం చేశారు. ఈనెల 26వ తేదీన పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి కాకినాడలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని ఆ పార్టీ నేతలు తెలిపారు.



అడ్డతీగల ఆసుపత్రిలో అరుగులపై చికిత్స పొందుతున్న మహిళలు

ఆసుపత్రిలో అవస్థలు

అడ్డతీగల, న్యూస్‌టుడే: అడ్డతీగల సామాజిక ఆసుపత్రిలో కనీస మౌలిక వసతులు కొరవడి రోగులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఆసుపత్రి ఆధునికీకరణలో భాగంగా సుమారు రూ.కోటిన్నరతో నిర్మించిన భవనంలో పూర్తి స్థాయిలో వసతులు కల్పించలేదు. మంచాలు లేకపోవడంతో సిమెంట్ బల్లలపైనే వైద్యం అందిస్తున్నారు.

ఓటరు జాబితాలు, ఇతర వివరాలకు వెబ్‌సైట్

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితాలు, పోలింగ్ స్టేషన్లవారీ జాబితాల వివరాలను నగరపాలక సంస్థ ఏర్పాటు చేసిన వెబ్‌సైట్‌లో ఉంచారు. ఈ వివరాలను పోటీలో ఉన్న అభ్యర్థులు, ఓటర్లు సరిచూసుకోవచ్చునని నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.అలీంబాషా తెలిపారు. http:///kakinada.cdma.ap.gov.in వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు. ఈ విషయాన్ని నగర ప్రజలు, రాజకీయ పార్టీలు గమనించాలని ఆయన కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

కిర్లంపూడి, న్యూస్‌టుడే: మండలంలోని బూరుగుపూడి గ్రామశివారులో జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా మరొకరు తీవ్రంగా గాయపడినట్లు కిర్లంపూడి ఎస్సై ఏ.బాలాజీ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడ నుంచి విశాఖజిల్లాకు లోడుతో వెళ్తున్న లారీ బూరుగుపూడి గ్రామశివారుకు వచ్చేసరికి రోడ్డుపై బ్రేకు వేయడంతో వెనకనే విజయవాడ నుంచి విశాఖజిల్లాకు వెళ్తున్న కారు వచ్చి ఢీకొంది. విజయవాడకు చెందిన లంకలపల్లి భానుచందర్ కారును నడుపుతుండగా ఆతని స్నేహితుడు బండారు ప్రవీణ్‌కుమార్ పక్కసీటులో కూర్చున్నాడు. ప్రమాదంలో బండారు ప్రవీణ్‌కుమార్(26) మృతిచెందాడు, భానుచందర్‌కు తీవ్ర గాయాలుకావడంతో అత్యవసర చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భానుచందర్ ఫిర్యాదుమేరకు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బాలాజీ తెలిపారు.

విమానాశ్రయ సమాచారం

జెట్ ఎయిర్‌వేస్ విమానం: మొదటి సర్వీసు: రాజమహేంద్రవరం- హైదరాబాద్. బయలుదేరు సమయం: ఉదయం 11.15, రెండో సర్వీసు: రాజమహేంద్రవరం- హైదరాబాద్. బయలుదేరు సమయం: మధ్యాహ్నం 2.45 **స్పైస్ జెట్:** సర్వీసు: రాజమహేంద్రవరం- హైదరాబాద్. బయలుదేరు సమయం: ఉదయం 11.30 **ట్రూజెట్:** మొదటి సర్వీసు: రాజమహేంద్రవరం- బెంగళూరు. **బయలుదేరు సమయం:** ఉదయం 9.25, **రెండో సర్వీసు:** రాజమహేంద్రవరం- హైదరాబాద్. బయలుదేరు సమయం: మధ్యాహ్నం 1.30

–న్యూస్‌టుడే, కోరుకొండ

రహదారి భద్రతకు సర్వే

(మొదటి పేజీ తరువాయి) సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులు, రవాణా శాఖ, జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ, పోలీస్ శాఖ అధికారులు సంయుక్తంగా ఈ ఆడిట్‌ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో తుని నుంచి గోపాలపురం వరకు 170 కిలోమీటర్ల మేరకు జాతీయ రహదారి ఉందని, దీనిని దివాన్‌చెరువు నుంచి గోపాలపురం వరకు ఒక భాగంగా, దివాన్‌చెరువు నుంచి తుని వరకు మరొక భాగంగా విభజించి ఆడిట్ నిర్వహిస్తున్నామని చెప్పారు. దివాన్‌చెరువు నుంచి తుని వరకు సర్వేను ఎంవీఐ పరంధామరెడ్డి ఆధ్వర్యంలో, ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన నలుగురు సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులు, దివాన్‌చెరువు నుంచి గోపాలపురం వరకు సర్వేను ఎంవీఐ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో గైట్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన నలుగురు సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులు పోలీసు అధికారుల సహకారంతో ఈ సర్వే నిర్వహిస్తున్నారు. గైట్ కళాశాల నుంచి ప్రారంభించిన సర్వేను బుధవారం రహదారి భద్రతా డీఎస్పీ భరత్ మాతాజీ పరిశీలించారు. 15 రోజుల్లో ఆడిట్‌ను పూర్తిచేసి నివేదికను రవాణా శాఖ కమిషనర్‌కు అందజేస్తామని ఎంవీఐ పరంధామరెడ్డి తెలిపారు.

హితకారిణి విద్యాసంస్థల అభివృద్ధికి కృషి

మంత్రి మాణిక్యాలరావు

రాజమహేంద్రవరం సాంస్కృతికం: హితకారిణి సమాజం ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంస్థల అభివృద్ధికి కృషి చేస్తానని దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. హితకారిణి విద్యాసంస్థలు, అందులో పనిచేస్తున్న తాత్కాలిక అధ్యాపకుల ఆర్థిక పరిస్థితులపై బుధవారం సాయంత్రం ఎస్‌కేవీటీ కళాశాల ఆడిటోరియంలో మంత్రి మాణిక్యాలరావు, కమిషనర్ వై.వి.అనూరాధలు సమీక్షా సమావేశం నిర్వహించారు. హితకారిణి విద్యాసంస్థల్లో పనిచేస్తున్న తాత్కాలిక అధ్యాపకులు, ప్రిన్సిపల్స్, ఇతర సిబ్బంది హాజరయ్యారు. వీరు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. తమకు వేతనాలు పెంచాలని తాత్కాలిక అధ్యాపకులు కోరారు. సమావేశంలో ఆర్‌జేడీ చంద్రశేఖర ఆజాద్, నగర ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ, ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

అర్చకుల సమస్యలపై వినతి

అర్చకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర అర్చక సమాఖ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.వి.ఆర్.ఎస్.ఎన్.ఆచార్యులు, సమాఖ్య ఉపాధ్యక్షులు కళ్లేపల్లి ఫణికుమార్‌లు దేవాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు, కమిషనర్ అనూరాధలకు వినతిపత్రం అందించారు.

మందకొడిగా ఖరీఫ్ సాగు

(మొదటి పేజీ తరువాయి) సంకల్పించారు. దీని ద్వారా డెల్టాలో ఏటా మూడు పంటలు సాగు చేసేలా చూడాలని ఆయన భావించారు. ఈ మేరకు జలవనరుల శాఖ డెల్టా ప్రాంతానికి నీటిని విడుదల చేసింది. అయితే అప్పటికే రైతులు సన్నద్ధంగా లేకపోవడం, నారు చివరి దశలో ఉన్నప్పుడు, పలు చోట్ల నాట్లు వేసిన తొలినాళ్లలో వర్షాలు కురవడంతో అన్నదాతలు ఇబ్బందులకు గురయ్యారు.

తూర్పు, మధ్య డెల్టాకు సంబంధించి 1,38,572 హెక్టార్ల సాధారణ విస్తీర్ణం కాగా ఇప్పటి వరకు 1,29,309 హెక్టార్లలో నాట్లు పూర్తయినట్లు వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. జిల్లాకు సంబంధించి డెల్టా ప్రాంతంలోనే మూడు పంటలు వేసేందుకు అవకాశం ఉందని, గతం కన్నా 15 రోజులు ముందుగా ఈ ప్రాంతంలో సాగు ప్రక్రియ ప్రారంభమైందని చెబుతున్నారు. మెట్ట, ఏజెన్సీ పరిధిలోని రైతులకు సాగునీటి విడుదలలో ఆలస్యం కావడంతో నాట్లకు ఇబ్బందులు తలెత్తాయి. జులై చివరి వారం, ఆగస్టు నుంచి వరి నాట్లు ఊపందుకున్నా శివారు ప్రాంతాలకు సాగునీటి సమస్య వెంటాడుతోంది. మెట్ట, ఏజెన్సీలో 2,32,502 హెక్టార్లు సాధారణ విస్తీర్ణం కాగా ఇప్పటి వరకు 1.94 లక్షల హెక్టార్లలో నాట్లు పడినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. ప్రధానంగా మన్యంలో వర్షాభావ పరిస్థితులు వెంటాడుతున్నాయి. ఇక్కడ సాగునీటి ప్రాజెక్టులు ఉన్నా పలు కారణాలతో రైతులకు పూర్తి స్థాయిలో నీరందని పరిస్థితి నెలకొంది.

నెలాఖరుకు పూర్తి... జిల్లాలో గతంతో పోల్చితే ఈ సీజన్‌లో డెల్టా ప్రాంతంలో సాగు సమయాన్ని 15 రోజుల ముందుకు తీసుకు రాగలిగాం. మెట్ట, ఏజెన్సీలో కొంత ఆలస్యం జరుగుతోంది. ఎట్టి పరిస్థితుల్లో ఆగస్టు నెలాఖరుకు నాట్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం.

- రామారావు, డీడీ, వ్యవసాయ శాఖ

నగర కాకినాడ నాడి 2017

నేనేగానీ మేయరైతే..

నగరంలో పేదరికం లేకుండా చూస్తా



మేయర్ అయిన వెంటనే కబ్జా కోరల్లో చిక్కుకున్న భూములను పూర్తి పారదర్శకతతో పేదలకు పంచి, వాళ్లకు పట్టాలు ఇప్పించి... పక్కా గృహాలు నిర్మిస్తాను. యువత కోసం ప్రత్యేక కాల్ సెంటర్ ఏర్పాటు చేసి, నిరుద్యోగులంతా అందులో సభ్యత్వం తీసుకుని, వివిధ రంగాల్లో అవకాశాలు పొందేలా బాధ్యత తీసుకుంటాను. పేదరిక నిర్మూలనకు చర్యలు చేపడతాను. -కల్యాణ్

అభివృద్ధిలో నేనూ భాగస్వామిగా...



ప్రజలు అప్పగించిన పనిని సక్రమంగా నిర్వర్తిస్తాను. నగరంలో ఆధునికీకరణ పనులపై ప్రతీ వారం అధికారులతో మానిటరింగ్ చేస్తాను. వారి సలహాలను.. సూచనలను పరిగణనలోకి తీసుకుని కాకినాడను మరింతగా అభివృద్ధి చేస్తాను. కార్పొరేటర్లను సమన్వయం చేసుకుంటూ వారితో డివిజన్‌స్థాయి కమిటీలను వేసి, ప్రజలతో మమేకమయ్యేలా చేసి అభివృద్ధి పథంలో నడిపిస్తాను. -అనిల్‌కుమార్

ప్రతి ఓటూ పవిత్రమైందే...



ఓటేద్దాం రండి

ప్రస్తుతం జరుగుతున్న కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రతి ఓటూ పవిత్రమైందే. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి. వ్యక్తి, కుల, మత ప్రాముఖ్యత లేకుండా సేవ అందించాలనే తపన కలిగిన విద్యావంతులైన వారిని నగర కార్పొరేటర్లుగా ఎన్నుకోవాలి. కాకినాడ నగరాన్ని సుందరవనంగా తీర్చిదిద్దేందుకు ఓటరుగా కృషిచేద్దాం. నగరవాసులుగా మనందరం బాధ్యతతో, విజ్ఞతతో ఆలోచించి ఎటువంటి ప్రలోబాలకు తలవంచకుండా ఓటేద్దాం. నిస్వార్థ నాయకుడిని ఎన్నుకుందాం. -మైలవరపు వెంకట లక్ష్మణరావు



రిక్షాపై ఓటు సవారీ... 37వ వార్డు తెదేపా అభ్యర్థిని హేమలత రిక్షాపై ఉండగా ప్రచారం చేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర తదితరులు



దోశెయ్... ప్లేట్లో వేసెయ్... టిఫిన్ దుకాణంలో దోశవేస్తున్న 36వ వార్డులో వైకాపా అభ్యర్థి బెజవాడ దుర్గాదేవి



కమల వికాసం... భాజపా గుర్తుతో మహిళ ప్రచారం



భక్తా... ఇదే బాబా ఆశీర్వాదం: వైకాపా ఎన్నికల కార్యాలయంలో ప్రజలను ఆశీర్వదిస్తున్న సినీ నటుడు విజయచందర్



సమస్యలను ఉతికి ఆరేద్దాం: ఒకటో వార్డులో తెదేపా తరపున ఎమ్మెల్యే అశోక్‌బాబు ప్రచారం




కారే ఎక్కింది... వేడెక్కదు లెండి.: ఇస్త్రీపెట్టె గుర్తును కారుపై అమర్చిన 39వ వార్డు స్వతంత్ర అభ్యర్థి నాగ సూర్య దీపిక



పాదరక్ష... గెలుపు దీక్ష: పాదరక్షలు శుభ్రం చేస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్న 29వ వార్డు స్వతంత్ర అభ్యర్థి వాసిరెడ్డి రామచంద్రరావు

మహిళా స్వరం...

మహోన్నతం



న్యూస్‌టుడే, జగన్నాథపురం

అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించిననాడు దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది. ఈసారి కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో 50 శాతం సీట్లు మహిళలకే కేటాయించారు. అంటే 24 స్థానాలు వారివే. మరికొన్ని జనరల్ స్థానాల్లోనూ వారు పోటీలో ఉన్నారు. ఈ నేపథ్యంలో కౌన్సిలర్లుగా ఎన్నికయ్యే అభ్యర్థినులు, రేపటి మేయర్ నగరానికి ఏం చేయాలి. .. సమస్యల పట్ల ఎలా స్పందించాలి అనే దానిపై పలువురు వనితలు తమ అభిప్రాయాలను ఇలా వెల్లడించారు.

భ్రూణ హత్యలను నివారించాలి



ఆడపిల్ల పుట్టకుండానే కొందరు చంపేస్తున్నారు. భారంగా భావిస్తున్న ఎంతోమందికి కనువిప్పు కలిగేలా ఆడపిల్లలు విద్యావంతులై... ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రాణించాలి. ప్రస్తుత సమాజంలో భ్రూణ హత్యలపై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి. మహిళల రక్షణకు ఎన్ని చట్టాలు వస్తున్నా అవి అంతంత మాత్రంగానే ఉంటున్నాయి. ప్రస్తుత కంప్యూటర్ యుగంలోనూ ఆడపిల్లలను చిదిమేస్తుండటం ఎంతో బాధాకరం. ఈ తీరు మారాలి. ఆ దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పేవారికే మా ఓటు. -పద్మజ

అభివృద్ధి పథంలో నడిపించాలి...



నగరపాలక ఎన్నికల్లో సగం సీట్లు మహిళలకు కేటాయించడం సంతోషం. స్మార్ట్‌సిటీలో భాగంగా కాకినాడను అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడానికి మహిళే ముఖ్యపాత్ర పోషించనుండడం సాటి మహిళగా గర్వకారణంగా ఉంది. మహిళలం... అన్ని రంగాల్లోనూ రాణించగలం అని నిరూపించుకోవడానికి ఇదో అవకాశం. విజయం సాధించేవారు నగర అభివృద్ధికి పాటుపడాలి. -జి.స్వాతి

ఇదో శుభ పరిణామం...



ప్రస్తుతం కార్పొరేషన్ ఎన్నికలు రావడం.. ఈ ఎన్నికల్లో మహిళలు ప్రధాన పాత్ర పోషించడం చాలా శుభ పరిణామం. ఎందుకంటే... మహిళలకే స్థానికంగా డివిజన్లలో సమస్యలు ఎక్కువగా తెలుస్తాయి. అవగాహన ఉంటుంది. దీంతో ప్రజలతో మమేకమై సత్వరం పరిష్కరించే అవకాశం ఉంటుంది. -మాలతీదేవి

పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలి...



కాకినాడ నగరంలో పలు కార్యాలయాలు కొలువుదీరాయి. కలెక్టరేట్‌కు వివిధ పనుల మీద జిల్లాలోని ఇతర ప్రాంతాల నుంచి నిత్యం మహిళలు వస్తుంటారు. ప్రధాన నగరం కనుక ముఖ్య కూడళ్లలో పబ్లిక్ టాయిలెట్స్ ఉంటే బాగుంటుంది. ప్రస్తుతం నగరంలో కొన్ని నిర్మించినా పూర్తిస్థాయిలో మరిన్ని నిర్మించాలి... ఉన్నవి సక్రమంగా నిర్వహించాలి. -లక్ష్మీ ప్రియాంక

మహిళలకు రక్షణ కల్పించాలి...



ప్రస్తుత కాలంలో మహిళలను ప్రోత్సహిస్తున్నామని, ముందుకు తీసుకెళ్తున్నామని చెబుతున్నా అవన్నీ చేతల్లో కనిపించడం లేదు. ఇప్పుడున్న కాలంలో మహిళలకు రక్షణ పెరగాలి. పోలీసులు కూడా రక్షణ చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీనిపై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుని మహిళలకు రక్షణ కల్పించేలా చర్యలు చేపడితే బాగుంటుంది. -ఎ.వి.వి.లక్ష్మి

భలే బేరం...



ప్రచారంలో అలసి ఓ దుకాణం వద్ద శీతల పానీయాలు తాగుతున్న కార్యకర్తలు

కాకినాడలో చిరు వ్యాపారులకు ఎన్నికల పండగొచ్చింది. నెమ్మదిగా దుకాణాలు తీద్దాంలే ఇప్పుడేం కొంపలంటుకుపోతాయి అని ఆలోచించే వ్యాపారులు... గత కొద్ది రోజులుగా ఉదయాన్నే దుకాణం తెరుచుకు కూర్చుంటున్నారు. ఎన్నికల వేళ కార్యకర్తలతో నగరం కళకళలాడుతోంది. తెల్లారితే చాలు డివిజన్లలో ప్రచారాలు ప్రారంభమవుతున్నాయి. ఉదయం శీతల పానీయాల నుంచి టిఫిన్ల దాకా, మధ్యాహ్నం భోజనాల నుంచి సాయంత్రం స్నాక్ దాకా ఇవ్వేనే కార్యకర్తలు వెంట నడుస్తున్నారు. దీంతో హోటల్స్, పాన్, స్వీటు తదితర దుకాణాలు కొనుగోళ్లతో కళకళలాడుతున్నాయి. గల్లాపెట్టి గలగలలాడుతుండడంతో చిరు వ్యాపారుల కళ్లు పెద్దగా వెలిగిపోతున్నాయి. ప్రచారం కనీసం నెలరోజులైనా ఉంటే ఎంత బాగుంటుందనే అనే మాటలు వినిపిస్తున్నాయి.

-న్యూస్‌టుడే, భానుగుడి సెంటర్

వినోదం... పర్యాటక విహారం

స్వదేశీ దర్శన్ సొబగులు... ఆశల ఐలాండ్ అభివృద్ధి... బకింగ్ హామ్, వాణిజ్య కాలువలకు పూర్వ వైభవం... ఇలా ప్రకృతి అందాల నిలయం కాకినాడ పర్యాటక సొగసు సంతరించుకుంటోంది.



ఎన్టీఆర్ బీచ్ అభివృద్ధి నమూనా చిత్రం

ఈనాడు, కాకినాడ

కాకినాడ, పరిసర ప్రాంతాలు సహజ వనరులకు పుట్టిల్లు. పర్యాటక స్వర్గధామం. ఇక్కడి అందాలు విదేశీయులను సైతం కట్టిపడేస్తాయి. ఈ పర్యాటకానికి మరింత సొబగులు అద్దేందుకు ప్రభుత్వాలు ఇప్పటికే చర్యలు చేపట్టాయి. కాకినాడ పరిసరాల్లో ఉన్న పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నారు. నగరానికి వడ్డాణంలా ఉన్న వాణిజ్య కాలువ, బకింగ్‌హామ్ కాలువలతోపాటు కూతవేటు దూరంలో ఉన్న హోప్‌ఐలాండ్, కోరంగి అభయారణ్యాలు పర్యాటకుల ఆకర్షణీయ ప్రాంతాలుగా మారాయి.

స్వదేశీ దర్శన్‌తో తీరం అభివృద్ధి...

కేంద్రం నుంచి వచ్చిన రూ.70 కోట్ల స్వదేశీ దర్శన్ నిధులతో కాకినాడ తీరంలో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ఇప్పటికే ఉన్న హరితా బీచ్ రిసార్ట్స్‌ను ఆధునికీకరించేందుకు ప్రైవేటు వ్యక్తులకు అప్పగించిన పర్యాటక శాఖ పక్కనే ఉన్న ఎన్టీఆర్ బీచ్‌లో యాత్రికులకు అనువుగా మౌలిక వసతులు కల్పించేందుకు పెద్దపీట వేస్తోంది. పచ్చిక బయళ్లు వాణిజ్య సముదాయాలు, ఇతర మౌలిక వసతుల కల్పనకు రూ.35 కోట్లు ఖర్చు చేశారు. వచ్చే నెలాఖరు నాటికి దీన్ని వినియోగంలోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ప్రాంతంలో నిత్యం వినోద కార్యక్రమాలు నిర్వహించేందుకు మల్టీ ఫ్లెక్స్ థియేటర్లు, వాటర్ స్పోర్ట్స్, బోటింగ్, మెరైన్ మ్యూజియం, అమ్యూజ్‌మెంట్ పార్కు లాంటివి అందుబాటులోకి తెచ్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇవన్నీ వస్తే కాకినాడ వినోదానికి చిరు నామాగా మారనుంది. గత మూడేళ్ల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తోంది. గత ఏడాది నిర్వహించిన బీచ్ ఫెస్టివల్ రాష్ట్రస్థాయిలో ఆకర్షణీయంగా మారింది.

ఆశల ఐలాండ్

ఎకో టూరిజానికి పేరుగాంచిన హోప్ ఐలాండ్‌ను పర్యాటకులకు అందుబాటులోకి తెచ్చేందుకు పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే స్వదేశీ దర్శన్ కింద ఇక్కడ రూ.కోటి నిధులతో పనులు చేస్తున్నారు. వీటితోపాటు అటవీశాఖ ఆధ్వర్యంలో యాత్రికులకు బోటింగ్ వసతి కల్పించారు. కాకినాడ నగరానికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న హోప్ ఐలాండ్‌ను అభివృద్ధి చేస్తామని పలు సంస్థలు ముందుకు వస్తున్నాయి. అభివృద్ధి పనులు అప్పగించేందుకు ప్రభుత్వం చర్యలు జరుపుతోంది. హోప్ ఐలాండ్‌కు బోటింగ్‌ను అభివృద్ధి చేసేందుకు పర్యాటకశాఖ ప్రత్యేక బోట్లను సమకూర్చే దిశగా కార్యాచరణ రూపొందిస్తోంది. ఇక్కడికి వచ్చే యాత్రికులకు వినోదాన్ని అందించేందుకు అటవీశాఖ ఎకో పర్యాటకాన్ని అందిస్తోంది. ఆలివ్ రిడ్లే తాబేళ్లను చూపించేందుకు ఏటా వారంపాటు ఈ ఉత్సవాల పేరుతో అటవీశాఖ యాత్రికులను హోప్ ఐలాండ్‌కు తీసుకెళ్తోంది.

వాణిజ్య కాలువ అభివృద్ధి

కాకినాడకు వడ్డాణంగా ఉన్న బకింగ్ హామ్ కాలువను ఆధునికీకరించనున్నారు. నగరాన్ని రెండుగా చీల్చుతున్న వాణిజ్య కాలువను రూ.90 కోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయి. అంతర్జాతీయ పర్యాటక ప్రాంతంగా 3.5 కిలోమీటర్ల మేర ఒకటో పట్టణ పోలీసు స్టేషన్ నుంచి ఇంద్రపాలెం వరకు రెండు దశల్లో వాణిజ్య కాలువను అభివృద్ధి చేసేలా డీపీఆర్ సిద్ధం చేశారు. రాత్రి బజార్లు, వాటర్ స్పోర్ట్స్, రెస్టారెంట్లు, ఫుడ్ కోర్టులు, పచ్చిక బయళ్లు, ప్రకృతి చికిత్స అందించే కేంద్రాలను ఈ వాణిజ్య కాలువ మీద అందుబాటులోకి తేనున్నారు. విదేశీ తరహాలో హౌస్‌బోట్లను ఇక్కడ తిప్పేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జపాన్‌లోని యొకహోమా సిటీ నమూనాతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేలా సన్నాహాలు చేస్తున్నారు. దీనికోసం ఇప్పటికే ఒకసారి ఆ సిటీని సందర్శించి కూడా వచ్చారు. అక్కడి వారితో ఒప్పందం కూడా చేసుకున్నారు. రెండు పర్యాయాలు ఆ బృందం కాకినాడ వచ్చి పరిశీలించింది.



బీచ్ అభివృద్ధి భాగంగా సిద్ధమవుతున్న నిర్మాణాలు

ఎన్నికల ఎఫ్.ఎం.

హాయ్ ఫ్రెండ్స్ బాగున్నారా... కార్పొరేషన్ ఎన్నికల ఎఫ్ఎం మళ్లీ మీ ముందుకు వచ్చేసింది. ఎన్నికల సమయం దగ్గర పడుతోంది కదండీ. .. నగరంలో ప్రచారాలు హోరెత్తుతున్నాయి. ఎక్కడ చూసినా మైకుల మోతే.

బుధవారం వేళ భానుడు మొదటి ఆఫ్ భగభగలాడించాడు. ఎండలతో నగరం వేసవి కాలాన్ని తలపించింది. ఎండావానా అని కూర్చుంటే ప్రచారం ముందుకెళ్తుందా... అందుకే అభ్యర్థులు ఏమాత్రం తగ్గడం లేదు. *పగలే వెన్నెలా.. జగమే ఊయలా...* అంటూ ఆలపించుకుని సాగిపోతున్నారు.

ఎక్కడ చూడు ఓటు.. ఓటు.. ఓటు.. . నామస్మరణే. అభ్యర్థులకు ఈ నాలుగు రోజులూ ఇదే జపం. మా గుర్తుకే మీ ఓటు.. అంటే మా గుర్తుకే మీ ఓటు అంటూ ప్రచారాలు పతాకస్థాయికి చేరుకుంటున్నాయి. *నువ్వంటే పడిపడి ఛస్తానే.. నీ వెంటే పడిపడి వస్తానే...* అంటూ ఓటు చుట్టూ తిరుగుతున్నాయి.

డిస్టబ్... డిస్టబ్... డిస్టబ్ చేస్తా నిన్ను... నీకు ఇష్టం అయ్యే వరకూ... ఎందుకీ పాటంటే... ఓటు కోసం అభ్యర్థిస్తున్న పలువురు ఓటరు సరే అన్నంతవరకు అక్కడ్నుంచి కదలడం లేదు. నిత్యం ప్రచారానికి పెద్దఎత్తున అంతా తరలివస్తుండడంతో ఏం చేయాలో పాలుపోని ఓటర్లు సర్లెండి... మీకే మా ఓటు... అని పంపించి, ఊపిరి పీల్చుకుంటున్నారు.

ఒకేనండి.. మరిన్ని పాటలతో రేపు మళ్లీ కలుద్దాం... మీ తోటరాముడు

మాకూ ఉంది.. మ్యానిఫెస్టో

డివిజన్‌లో అన్ని వీధుల్లో రహదారులు ఏర్పాటు చేయిస్తాను. వీధి దీపాలు వెలిగేలా చర్యలు చేపడతాను. ప్రతి రోజూ ఉదయం 6 గంటల నుంచే పారిశుద్ధ్య కార్మికులు విధులకు హాజరయ్యేలా చూస్తాను. తాగునీరు నిత్యం రెండు పూటలా సరఫరా అయ్యేలా కృషి చేస్తాను. ముంపు సమస్యను అధిగమించటానికి డ్రైనేజీ వ్యవస్థను అనుసంధానం పూర్తిస్థాయిలో చేపడతాను. డివిజన్‌లో ఆహ్లాదకర వాతావరణం నెలకొనటానికి ఉద్యాన వనాలు సుందరీకరిస్తాను... **ఇదండీ అభ్యర్థుల హామీలు.** మాకు ఉందోయ్ మ్యానిఫెస్టో అంటూ పలువురు అడుగులు వేస్తున్నారు. రాజకీయ పార్టీలు సార్వత్రిక ఎన్నికల్లో మ్యానిఫెస్టోలను విడుదల చేస్తాయి. ఇప్పటి వరకూ ఏ పార్టీ కూడా తన మ్యానిఫెస్టోను విడుదల చేయలేదు. కొన్ని డివిజన్లలో మాత్రం వివిధ పార్టీల నుంచి కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీలో నిలిచిన అభ్యర్థులు తమ సొంత మ్యానిఫెస్టోతో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో కార్పొరేటర్‌గా గెలిపిస్తే ఏం చేస్తామనే విషయాలను తెలియజేస్తూ వీటిని రూపొందించారు. కొందరు కరపత్రాలు రూపంలో వీటిని విడుదల చేయగా.. మరికొందరు బుక్‌లెట్ రూపంలో ముద్రించి పంపిణీ చేస్తున్నారు. ప్రతులను ఇంటింటికీ అందిస్తున్నారు. డివిజన్ వారీగా కొందరు అభ్యర్థులు సొంత మ్యానిఫెస్టోలను రూపొందించి ఈ ఎన్నికల్లో వినూత్న పంథా చాటుతున్నారు.

-న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్



రూపొందించిన మ్యానిఫెస్టోను ఓటరుకు అందిస్తున్న 41వ డివిజన్ భాజపా అభ్యర్థి సత్యవతి

పిలుపులో మమకారం... గొంతులో ఆప్యాయత

కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలంటే ఒక్క నగరానికేనా... జిల్లా మొత్తం ఆ ప్రభావం ఉంటుంది. ఎన్నికల వేళ నగరంలో ఓటర్లను ఆకట్టుకునేందుకు జిల్లావ్యాప్తంగా పార్టీల తరపున నాయకులు, బంధువులు ఇలాంటి సెంటిమెంట్‌తోనే కొడుతున్నారు. ఎప్పుడూ పలకరించని గొంతులు ఆప్యాయతతో పిలుస్తున్నాయి. ఎక్కడైనా కనిపిస్తే పక్కనుంచి వెళ్లిపోయేవారు... ఫోన్లు చేసి మరీ దగ్గరవుతున్నారు. 'అత్తయ్యా... మావయ్యా... ఎలా ఉన్నారు.. అనే పిలుపు విని నగరవాసులు కంగారు పడుతున్నారు. అంతలోనే తేరుకుని మాట్లాడుతున్నారు. అక్కడ్నుంచి ప్రారంభమవుతోంది అసలు కథ... మీ ఊర్లో ఎన్నికల హడావుడి చాలాబాగుంది కదా. ఏ పార్టీకి ఓటేద్దాం మనుకుంటున్నారు... అని బంధువులను అడుగుతున్నారు. తమ అభిప్రాయాన్ని నగరవాసులు చెప్పేలోగా... ఫలానా వారైతే మేలు కదా! అంటూ వారే ఓ ఉచిత సలహా పారేస్తున్నారు. అంతటితో ఆగితే బాగున్ను. మనోడికే ఓటేయమని చుట్టుపక్కలవారికి మీరే చెప్పాలి.. అంటూ ఓ బాధ్యత అప్పగించేస్తున్నారు. ఈ ఒక్క సాయం చేసి పెడుదురూ.. అంటూ బతిమాలేస్తున్నారు. మనోడ్ని గుర్తుపట్టడానికి మీరు కష్టపడక్కర్లే.. అంటూ వాట్సాప్, ఫేస్‌బుక్‌లో అభ్యర్థికి సంబంధించి సమాచారాన్ని పంపుతున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో బంధువుల నుంచి కాకినాడవాసులకు నిత్యం ఇలాంటివి వస్తునే ఉన్నాయి. బంధుమిత్రులు చెప్పిన మాటలను కాదనలేక, సరే... అంటున్నారు నగరవాసులు. ఈ కొత్త తరహా ప్రచారం ఎన్ని ఓట్లు తెచ్చిపెడుతుందో చూడాలి మరి.



-న్యూస్‌టుడే, తుని

యువత... ఓటు



ఓటే వెన్నెముకన్న దేశము మనది
దానికి యువతే
ప్రధాన నాడి
ఆవేశాలకు..
ఆర్భాటాలకు కాదని..
ఆలోచనలకు...
ఆవిష్కరణలకు మేమని...

దేశఖ్యాతిలో నగరాభివృద్ధికి మేమని
చిన్న విత్తులా.. మరోమెట్టులా మా ఓటని
కలహాలకు... మోసాలకు దూరంగా...
సలహాలకు... సాయాలకు ముందుంటాం...

మానవత్వం... సమానత్వం ఉన్నవారిని
సంస్కృతి... ప్రకృతిని కాపాడే వారిని
మానవ విలువలను నమ్మేవారిని
చక్కని పాలన అందించేవారిని ఎన్నుకుంటాం

-ముమ్మడి సతీష్, దామిరెడ్డిపల్లి, కడియం మండలం

మీరూ పంపొచ్చు

మా చిరునామా:
కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలు
ఈనాడు కార్యాలయం,
హుకుంపేట, రాజమహేంద్రవరం
ఈ మెయిల్ ఐడీ:
egdesk@eenadu.net

Junior Inter
STUDY PLAN
CHEMISTRY

A top ranker says that clear cut strategy, clarity of concepts, memorising the formulae and focussed preparation are essential for grand success. Systematic planning helps to get good score in competitive exams. By doing so one can reach the goal easily.

ప్రతిభ

The 'brain of chemistry' is..

Read Chemistry regularly early in the morning in order to retain chemistry for ever. Identify most repeated VSAQs (2 Marks), SAQs (4 Marks), LAQs (8 Marks) from previous I.P.E. papers. It is comfortable to answer in LAQs, SAQs and VSAQs order for 100% score in B.I.E. Most of the times some of the VSAQs are not repeated from few lessons, so one must learn all VSAQs given at chapter end, intext, inbox and solved questions.

For Very Short Answer Questions

(SAQs - 2 Marks)

Put more efforts on States of matter, Stoichiometry, Thermodynamics, Chemical equilibrium & Acids-bases, Alkali & Alkaline earth metals, Group 13 & 14 elements, Environmental Chemistry and Organic Chemistry.

For Short Answer Questions

(SAQs - 4 Marks)

Learn questions from States of matter, Stoichiometry, Thermodynamics, Chemical equilibrium and Acids - Bases, H_2 & Its compounds, 13th & 14th groups, Chemical bonding and Organic Chemistry.

For Long Answer Questions

(LAQs - 8 Marks)

3 LAQs are coming only from Atomic Structure, Classification of elements, Chemical bonding and Organic Chemistry.

Atomic Structure

(8 Marks)

★ **For I.P.E.:** LAQs 1) 4 Quantum numbers 2) Postulates, limitations of Bohr's model of H atom, line spectrum of H atom.

★ **For competitive exams:** Rydberg's equation, work function, K.E., P.E., T.E., de Broglie, Heisenberg's uncertainty principle related problems and concepts. Quantum numbers, shapes of orbitals, quantum mechanical model, radial nodes and angular nodes.

Classification of Elements And Periodicity in Properties

(8 Marks)

★ **For I.P.E:** LAQs 1) $I.E._1$ & $I.E_2$, Comparison, Factors effecting 2) s, p, d, f block elements 3) Periodic property def. & their variation in group & period- I.E, E.N., E.G.E., atomic radius, nature of oxides.

★ **For competitive exams:** Criss - Cross rule, position of elements, valency, types of radii, iso electronic and all the periodic properties (exceptions trends in groups, periods and both).

Chemical Bonding And Molecular Structure

(4 + 4 or 8 Marks)

We can consider this lesson as back bone of entire chemistry. Clarity of each & every concept is very important for all types of exams.

★ **For I.P.E:** LAQs 1) Hybridisation (def. & sp, sp^2, sp^3 types) 2) MOED of O_2 & N_2– their bond order & magnetic nature.

SAQs: 1) Hybridisation of PCl_5 & SF_6
2) Hydrogen bond, types
3) Dipole moment def., applications
4) Dative bond def., examples



5) Postulates of VSEPR theory.

★ **For competitive exams:** Complete MOT, VSEPR Theory, formal charge, hybridisation, Hydrogen bond, Fajan's rules, dipole moment, no. of lone pairs - bond pairs and bond parameters.

States of Matter : Gases and Liquids

(2 + 4 Marks)

★ **For I.P.E.:** SAQs: 1) Postulates of Kinetic molecular theory of gases 2) Deduction of gas laws: Avogadro, Boyle, Charle's, Dalton, K.E, Graham's law 3) Derivation of ideal gas equation 4) Graham's law (def. & problem) 5) Dalton's law (def. & problem) 6) 3 types of speeds (def. & problem) and solved problems 4.4 to 4.6.

★ **VSAQs:** 4, 10, 15, 18, 19, 22, 32 to 35, 42, 43, 45 and 4.7 to 4.10

★ **For competitive exams:** Vander Waal's equation, K.E., problems on 3 types of speeds, Graham's Law, Dalton's law and concepts of viscosity, Surface tension.

Stoichiometry

(2 + 4 Marks)

Stoichiometry is heart of chemistry. Art of learning physical chemistry lessons and some of the Inorganic chemistry lessons are well linked with this lesson.

★ **For I.P.E:** SAQs: 1) Balancing of redox reactions in acid medium & basic medium 2) E.F. & M.F. related problems.

★ **VSAQs:** 1, 3, 5 to 8, problems on w-w, w-v, v-v and equivalent weights solved problems: 5.1, 5.2, 5.4, 5.6 to 5.9, 5.14 law of definite proportions, law of multiple proportions.

★ **For competitive exams:** Significant figures, accuracy, precise, oxidation numbers, M, N, m, x, Eq. Wts, E.F., M.F., oxidising and reducing agents, mole concept, stoichiometric calculations.

Thermodynamics

(4 or 2 + 2 marks)

★ **For I.P.E.:** SAQs: 1) Hess's law 2) $C_p - C_v$ = R 3) Problems on types of Enthalpies.

★ **VSAQs:** 2, 14, 22, 25, 29, 32, 37 and intext questions 6.3, 6.4, 6.11, 6.12

★ **For competitive exams:** State function, path function, 1st, 2nd, 3rd laws of thermodynamics, entropy, enthalpy of formation, combustion, H, E, G related problems, criteria of spontaneity (ΔG, ΔH, ΔS linked), extensive and intensive properties.

Chemical Equilibrium & Acids - Bases

(2 + 4 Marks)

★ **For I.P.E:** SAQs: 1) Lechatlier's principle (def. & synthesis of SO_3 & NH_3) 2) K_c, K_p relation for SO_3, NH_3 equilibria 3) Lewis theory 4) Buffer solutions (def, types, examples, buffer action, problems) 5) Salt Hydrolysis def. & nature of 3 types of salt solutions 6) Solubility - Solubility product - common ion effect and intext questions 7.14, 7.15, 7.17, 7.25 to 7.28.

★ **VSAQs:** 1, 4, 5, 7, 11, 12, 13, 24, 26, 30, 31, 69. Intext Questions: 7.2, 7.5, 7.7, 7.11, 7.14, 7.15, 7.17, 7.25 to 7.28.

★ **For competitive exams:** Q_C & K_C, K_C & K_P relation, problems on pH, K_w, K_a, K_b, K_c, Ksp, buffer solutions and salt hydrolysis of different salts.

Hydrogen & Its Compounds

(4 Marks)

★ **For IPE:** SAQs: 1) Utility of H_2 as fuel 2) Temporary & Permanent hardness of water calgon (or ion exchange method). 3) All types of hydrides 4) Oxidising and reducing properties of H_2O_2. 5) Preparation of H_2O_2 by auto oxidation method & electrolytic method.

★ **VSAQs:** There is a possibility of asking two 2 marks questions like What is syn gas/ Coal gasification/ Auto protolysis/ Uses of D_2O/ M.P., B.P. of D_2O/ 3 isotopes of H/ Use of H_2 in welding of high melting metals/ Water is amphoteric in Bronsted sense/ Why B.P. of H_2O is greater than H_2S?

★ Chapter end questions: 1, 2, 4, 5, 9, 10, 11, 15, 16, 19, 33.

★ **For competitive Exams:** Types of hydrides, problems on H_2O_2 & Hardness of water. Comparison of physical properties of H_2 & D_2, H_2O & D_2O, Calgon & ion exchange methods.

Alkali & Alkaline Earth Metals

(2 + 2 Marks)

★ **For IPE:** VSAQs: Biological importance of Ca^{+2}, Mg^{+2}, Na^+, K^+, Lesson end questions: 3, 4, 5, 6, 11, 12, 14 to 28, 33, 34, 36, 37, 42, 43. Why is KO_2 is paramagnetic? What is the Oxi. state of K in KO_2?

★ **For competitive exams:** Order of hydrated ions size, order of density, SRPs, reducing strength, solubility, lattice enthalpies of IA metals, Na-K pump, IA, IIA metal solutions in NH_3 (liq.), Uses of Cu-Be, Mg-Al alloys, Mg CO_3. It is advisable to make notes of key points & trends of periodic properties (especially anamalous properties) of 1st to 18th groups.

Group -13 Elements

(2 + 2 or 4 Marks)

★ **For I.P.E.:** SAQs: 1) Borax bead test 2) Structure of Diborane 3) Preparation & Chemical Properties of B_2H_6.

★ **VSAQs:** 1) Formula of borazine & Its common name. 2) Inert pair effect def. Stability of Tl^{+1} Salts. 3) Hybridisation of B in Borazine & Diaborane.
4. Structure of Borazole & Orthoboric acid.

★ **For competitive exams:** Physical properties, Inert pair effect, structural aspects of diborane, borax, boric acid, chemical properties of diborane, borax bead test, in text, inbox questions.



Writer:
A.N.S. Sankara Rao
Subject Expert

Group - 14 Elements

(2 + 2 or 4 Marks)

★ **For I.P.E:** SAQs: 1) Difference in properties of diamond and graphite 2) Write a short note on allotropy, catenation, inert pair effect, green house effect.

★ **VSAQs:** 1 to 31, 34d, 41, 42, 43c, 44, 45a, b, 48, 50 a, b, c, uses of Zeolites, silicones, what are fullerenes? CCl_4 doesn't dissolve in water but $SiCl_4$ dissolves. Why?

★ **For competitive exams:** Inert pair effect, uses & structures of Silicates, Silicones, Zeolites, pH of $H_2CO_3/H_2CO_3^-$ system, structure of fullerene, Types of Oxides, hydrolysis of compounds.

Environmental Chemistry

(2 + 2 Marks)

★ **For I.P.E.:** VSAQs: Sink, receptor, BOD, COD, pollutant, contaminant, TLV, Eutrophication, BOD values of clean and polluted water, DO (def. values of cold water & air), green house effect, acid rains (def., gases, causes, ill effects), chapter end questions 23, 29, 1, 2, 6, 15, 17.

★ For competitive exams: All key points.

Organic Chemistry

(2 + 4 + 4 or 2 + 8 = 10 Marks)

Organic chemistry is the 'brain of chemistry' as it is well connected to fundamentals of other lessons like chemical bonding. Highest weightage is given to this lesson. Once the logic of this lesson is known, one can score good marks in all types of exams. It is very essential to learn all the basics, concepts & their applications to score good marks in EAMCET, NEET, BITSAT, JEE Mains & Advanced like exams.

★ **For I.P.E.:** LAQs: 2 preparations & all chemical properties of C_2H_2, C_2H_4, C_6H_6

★ **SAQs:** 11 to 17, 32, 37, 39, 42, 43, 49, 57 and 59.

★ **VSAQs:** Isomers of C_3H_6O, What is polymerization? IUPAC Nomenclature (names & structures), chapter end questions: 1 to 8, 27 and solved problems 13.1 to 13.12, 13.19, 13.20 to 13.25, 13.30, 13.34, 13.36, 13.38.

★ **For competitive exams:** Identification of prefix, root word, primary & secondary suffix in organic compounds make IUPAC nomenclature easier. All named reactions, qualitative & quantitative analysis calculations, reactions, types of isomerism, conformers of ethane, electron displacement reactions, directional influence of functional groups in monosubstituted benzene, reaction mechanisms, conversions, bond parameters several revisions are required to retain Organic chemistry in mind.

జనరల్ స్టడీస్

ఎకానమీ

ప్రతిభ

భారత ప్రజాస్వామ్య ప్రస్థానంలో అతిపెద్ద పరోక్ష పన్ను సంస్కరణగా ఆవిర్భవించిన వస్తు-సేవల పన్ను (జీఎస్టీ) 2017 జులై 1 నుంచి అమల్లోకి వచ్చింది. దేశ మార్కెట్లను ఏకీకృతం చేసేలా ఒకే పన్ను విధానం రావడం వల్ల వస్తువులు ఎక్కడైనా ఒకే ధరకు లభించడమే కాకుండా, దాదాపు 17 పరోక్ష పన్నులు ఇప్పుడు ఒకే పన్నుగా అవతరించాయి. 'గుడ్ అండ్ సింపుల్ టాక్స్'గా ప్రధాని నరేంద్ర మోదీ దీన్ని అభివర్ణించారు.

జీఎస్టీని మొదట అమల్లోకి తెచ్చిన దేశం?

జీఎస్టీ పరిణామక్రమం

జీఎస్టీ ఆలోచన 1986-87 లోనే మన దేశంలో మొగ్గ తొడిగింది. గత పదిహేడేళ్లలో సుదీర్ఘ కసరత్తు జరిగి 2017 లో అమల్లోకి వచ్చింది. 2000 లో నాటి ఎన్డీయే సర్కారు హయంలో ఏర్పాటుచేసిన ఆర్థిక సలహా కమిటీ సూచనల మేరకు అసిమ్‌దాస్ గుప్తా నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత పన్ను సంస్కరణలను వేగవంతం చేసే లక్ష్యంతో 2003 లో విజయ్ కేల్కర్ నేతృత్వంలోని కమిటీ 12 వ ఆర్థిక సంఘం సూచించినట్లుగానే జీఎస్టీని తీసుకురావాలని 2005 లో సిఫారసు చేసింది. జీఎస్టీని 2010 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి తెస్తామని నాటి యూపీఏ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అది అమలుకు నోచుకోలేదు. ఆ తర్వాత 2011 లో యూపీఏ ప్రభుత్వం లోక్‌సభలో రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టింది. జీఎస్టీ కమిటీ ఛైర్మన్ పదవి నుంచి అసిమ్‌దాస్ గుప్తా తప్పుకోవడంతో కె.ఎం. మణికి ఆ బాధ్యతలు అప్పగించారు. ఇలా చాలారోజులు ఈ బిల్లు రాజకీయాల మధ్య నలిగిపోయింది. చివరికి 2015 లో లోక్‌సభలో, 2016 లో రాజ్యసభలో ఆమోదం పొంది 2017 జులై 1 నుంచి అమల్లోకి వచ్చింది. ప్రపంచవ్యాప్తంగా 160 కి పైగా దేశాల్లో అమల్లో వున్న జీఎస్టీని 1954 లో ఫ్రాన్స్ తొలిసారిగా అమల్లోకి తీసుకొచ్చింది. మన దేశంలో జీఎస్టీ మండలి 18 సార్లు సమావేశమైంది.

జీఎస్టీ అంటే...

పన్నెండేళ్ల కిందట అమల్లోకి వచ్చిన వ్యాట్ (VAT) లో ఎన్నో లోపాలు, లొసుగులు ఉండటం, వివిధ రాష్ట్రాల్లో, వివిధ రకాల పన్నులు, పన్ను రేట్లు ఉండటంతో ఒక సమగ్ర పన్ను విధానాన్ని రూపొందించాల్సి వచ్చింది. సేల్స్‌టాక్స్, సర్వీస్‌టాక్స్, సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ, ఎంట్రీ టాక్స్, పర్చేజ్ టాక్స్ అనే రకరకాల పన్నుల స్థానంలో 'ఒకే పన్ను'గా అమల్లోకి వచ్చిందే జీఎస్టీ. దీనివల్ల దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానం అమలవుతుంది. దేశంలో ఇప్పుడు ప్రతి వస్తువుకీ ఎక్కడైనా ఒకే శ్లాబులో పన్ను పడుతుంది. అయితే వివిధ రకాల వస్తువులు, సేవల వర్గీకరణను బట్టి వాటిపై విధించే పన్నుల శ్లాబులు దేశమంతా 0, 5, 12, 18, 28 శాతాలుగా విధిస్తారు. జీఎస్టీ పూర్తి స్వరూపాన్ని తెలుసుకుంటే అది మంచో చెడో, లాభమో, నష్టమో మనం అర్థం చేసుకోవచ్చు.

జీఎస్టీ ప్రభావం... అంచనా

సాధారణ పౌరుడి మీద ఈ కొత్త పన్ను ప్రభావం ఎలా ఉండబోతోంది? అసలు సామాన్యుడికి అంతిమంగా ఒరిగేదేంటన్న ప్రశ్న చిక్కుముడిలాగే మిగిలిపోయినా వినియోగదారుడే రాజు అనే జీఎస్టీ మౌలిక స్ఫూర్తి సాకారం కావడానికి, దాని ప్రతిఫలాలు పొందడానికి కొంతకాలం వేచిచూడక తప్పదు. ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ నేతృత్వంలోని జీఎస్టీ మండలి మున్ముందు మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. సామాన్యులు రోజువారీ ఉపయోగించే వస్తువుల్లో 81% సున్నా నుంచి 18% లోపు పన్ను పరిధిలోకి వచ్చాయి. తద్వారా సంస్థలు పన్ను ప్రయోజనాలను వినియోగదారులకు అందిస్తున్నాయో లేదో చూడటానికి 'యాంటీ ప్రాఫిటీరింగ్' కమిటీ పనిచేస్తుంది. ఈ కమిటీకి ధరలు తగ్గించని సంస్థల లైసెన్స్‌ను రద్దు చేసే హక్కు ఉంటుంది.

అలాగే సంస్థలకు 'ఇన్‌పుట్ క్రెడిట్' వల్ల ఉత్పత్తి వ్యయం తగ్గుతుంది. వ్యాట్‌లో వివిధ దశల్లో విధించే పన్ను స్థానంలో జీఎస్టీ రావడం వల్ల ఒకే పన్ను విధానం అమలవుతోంది. దీంతో లభించే ఇన్‌పుట్ క్రెడిట్ పన్ను చెల్లింపులను ప్రోత్సహిస్తుంది. ఉదాహరణకు, ఒక వ్యాపారి దగ్గర 1000 రూపాయలకి ఒక వస్తువును కొని, దాన్ని 1500 కి తిరిగి అమ్మితే, రెండో వ్యాపారి పై 500 రూపాయలకు పన్నుకడితే సరిపోతుంది. మొదటి 1000 రూపాయలకు మొదటి వ్యాపారే పన్నుకట్టాడు కాబట్టి, రెండో వ్యాపారికి ఇన్‌పుట్ క్రెడిట్ లభ్యమవుతుంది. ఇది సంస్థలకు పన్ను భారాన్ని తగ్గిస్తుంది.

అలాగే ఒక వస్తువు ఏ ప్రాంతంలో తయారైనా, అది చివరిగా ఏ ప్రాంతంలో వినియోగమవుతుందో, ఆ ప్రాంత రాష్ట్రానికే దాని తాలూకు పన్ను దక్కుతుంది. తత్ఫలితంగా ఎక్కువ కొనుగోలు శక్తి ఉన్న రాష్ట్రాలకు పన్నుల ఆదాయం ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. అలాగే గతంలో వేర్వేరు రాష్ట్రాల మధ్య సరకు రవాణా పన్నులు ఎక్కువగా ఉండటంతో చిన్న రాష్ట్రాలు వెనకడుగు వేసేవి. ఇప్పుడు వెనకబడిన రాష్ట్రాలు తమ ఉత్పత్తులను దేశవ్యాప్తంగా రవాణా చేయగలుగుతాయి. దేశంలో ఎగువ మధ్యతరగతి ప్రజలు, సంపన్నులపైనా, చిన్న వ్యాపారులపైనా, ప్రముఖ బహుళజాతి సంస్థలపైనా జీఎస్టీ భారంగానే ఉందనవచ్చు. ఎంట్రీటాక్స్ రద్దుతో చెక్‌పోస్టుల్లో అవినీతికి అడ్డుకట్ట పడుతుందని చెప్పవచ్చు. ప్రతి వ్యాపారి, సంస్థ పన్ను రిటర్నుల నిర్వహణంతా పూర్తిగా ఆన్‌లైన్‌లోనే చేయాలనే నిబంధన ఉండటంతో దీనిలో నమోదు చేసుకున్న ఏ వ్యాపారీ పన్నుల నుంచి తప్పించుకోలేడు. కాబట్టి వ్యవస్థలో నల్ల ధనం ఎంతో కొంత తగ్గే అవకాశం ఉంది. అలాగే పన్ను చెల్లింపుదార్లకు జీఎస్టీ బిల్లు రాయితీలు, ప్రయోజనాలు కల్పిస్తుండటంతో సంస్థలు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకునేందుకు సన్నద్ధత వ్యక్తం చేస్తాయి. జీఎస్టీ పరిధిలోకి వచ్చే ప్రతి వ్యాపారికీ జీఎస్టీ కంప్లయిన్స్ రేటింగ్ లభిస్తుంది. సంస్థలు ఈ రేటింగ్ పెంచుకునే క్రమంలో సమర్థంగా పనిచేస్తాయి. మన జీడీపీలో పన్నుల వాటా పెరుగుతుంది. ఇతర దేశాలతో పోలిస్తే ప్రస్తుత మన జీఎస్టీ రేట్లు ఎక్కువగా ఉన్నప్పటికీ రాబోయే కాలంలో పన్నుల ఆదాయం, పన్ను చెల్లింపుదారుల సంఖ్య పెరగడం వల్ల పన్నురేట్లు తగ్గే అవకాశం ఉంది. ఈ చారిత్రాత్మక పన్ను వల్ల సామాన్యులు కొన్ని లాభాలను అందుకోవడమే కాదు, కొన్ని త్యాగాలకు సిద్ధపడకా తప్పదు. కొన్ని వస్తువులపై పన్ను భారం తగ్గినట్లు కనిపించినా సేవా పన్నుల రూపంలో తిరిగి రాబట్టుకోవడం జీఎస్టీ ప్రత్యేకత.



రచయిత

\- దాడి నారాయణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్

జీఎస్టీ స్వరూపం - అమలు

వస్తువు తయారీ నుంచి వినియోగదారుడికి చేరేవరకూ వివిధ దశల్లో అదనపు విలువపై పన్నుభారం పడటం జీఎస్టీ ప్రత్యేకత. సరఫరాదారుడు లేదా వినియోగదారుడు ఉన్న ప్రదేశంలో పన్ను వసూలుచేసే 'గమ్యం ఆధారిత' పన్ను దీనిలో భాగం. జీఎస్టీ మండలి సిఫారసు మేరకు కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు జీఎస్టీ రేట్లను ప్రకటిస్తాయి. అంటే ఒక వస్తువు లేదా సేవపై పన్ను తగ్గించాలన్నా పెంచాలన్నా అది జీఎస్టీ కౌన్సిల్‌కే సాధ్యం. ఈ మండలిలో కేంద్ర ఆర్థికమంత్రి ఛైర్మన్‌గా, రాష్ట్రాల ఆర్థిక మంత్రులు సభ్యులుగా ఉంటారు. 0, 5, 12, 18, 28 శాతం పన్నురేట్లతో పాటు, బంగారం, బంగారు ఆభరణాలపై 3% ప్రత్యేక జీఎస్టీని ప్రతిపాదించారు. కొన్ని వస్తువులపై ప్రత్యేక సెస్సులు విధించి ఇలా వసూలైన ఆదాయాన్ని జీఎస్టీ అమలుతో ఆదాయాన్ని కోల్పోతున్న రాష్ట్రాలకు నష్టాన్ని భర్తీ చేయటానికి కేటాయిస్తారు. ద్వంద్వ జీఎస్టీ విధానాన్ని, సమీకృత జీఎస్టీ విధానాన్ని అమల్లోకి తెచ్చారు. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ సదుపాయంతో పన్నుపై పన్ను లేకపోవడం వల్ల పన్నుల పరిధి విస్తృతమై, ధరలు తగ్గి, పన్ను ఆదాయం పెరిగే అవకాశం ఉంటుంది. జీఎస్టీతో రాష్ట్రాల పన్ను రాబడి తగ్గితే, దాన్ని వచ్చే అయిదేళ్లపాటు కేంద్ర ప్రభుత్వం భర్తీ చేస్తుంది. జీఎస్టీ అమలుకు 'జీఎస్టీ నెట్‌వర్క్' (GSTN) పేరుతో లాభాపేక్షలేని ఒక సంస్థను ఏర్పాటు చేశారు. ప్రభుత్వానికి - వ్యాపారులకు మధ్య, కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య జీఎస్టీ అమలు విషయంలో ఏదైనా వివాదం తలెత్తితే దాని పరిష్కారానికి జీఎస్టీ కౌన్సిల్ ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తుంది.

రూ. 20 లక్షల కంటే అధిక వార్షిక వ్యాపారాదాయం ఉన్నవారంతా జీఎస్టీ పరిధిలోకి వస్తారు. దిగుమతులను అంతర్రాష్ట్ర లావాదేవీగా పరిగణించి IGST విధిస్తారు. ఎగుమతుల మీద జీఎస్టీ ఉండదు. సెక్యూరిటీ లావాదేవీలకు, SEZ యూనిట్లకు జీఎస్టీ నుంచి మినహాయింపు ఇచ్చారు. అలాగే మద్యం, పెట్రోలియం ఉత్పత్తులపై ప్రస్తుతం ఉన్న పన్నులనే విధిస్తారు. వీటిని జీఎస్టీ పరిధిలోకి తీసుకురాలేదు. వీటిని ఎప్పుడు తీసుకురావాలనే అంశంపై జీఎస్టీ కౌన్సిల్ భవిష్యత్తులో నిర్ణయం తీసుకుంటుంది.

రద్దయ్యే కేంద్ర పన్నులు..
కేంద్ర ఎక్సైజ్ డ్యూటీ, అదనపు ఎక్సైజ్ డ్యూటీ, కౌంటర్ వెయిలింగ్ డ్యూటీ (CVD) ప్రత్యేక అదనపు కస్టమ్స్ డ్యూటీ, సేవాపన్ను.

రద్దయ్యే రాష్ట్ర పన్నులు..
రాష్ట్ర వ్యాట్ (VAT), కేంద్ర అమ్మకం పన్ను, విలాస సుంకం, ప్రవేశ పన్ను, వినోద పన్ను (స్థానిక సంస్థలు విధించేవి మినహా) ప్రకటనలపై పన్ను, కొనుగోలు పన్ను, లాటరీలు, పందెం, జూదంపై పన్ను.

జీఎస్టీపై అపోహలు - వివిధ రంగాలపై ప్రభావం

దేశంలో అన్ని రంగాల పురోగమనమే ధ్యేయంగా దూసుకొచ్చిన జీఎస్టీ సమాఖ్య స్ఫూర్తికి చక్కటి ఉదాహరణ. వివిధ రాష్ట్రాల మధ్య ఆరోగ్యకర పోటీకి ఆస్కారమిస్తుంది. అయితే ఏదైనా కొత్త సంస్కరణ అమల్లోకి వచ్చినప్పుడు కొన్ని రంగాలపై సానుకూల, మరికొన్నింటిపై ప్రతికూల ప్రభావం చూపించవచ్చు. మరికొన్నింటిపై ఏ విధమైన ప్రభావం ఉండకపోవచ్చు. అయితే జీఎస్టీ అమల్లో ప్రభుత్వ కృషితో పాటు పన్ను చెల్లింపుదార్లు, వ్యాపారుల సహకారం ముఖ్యం. దాదాపు 130 కోట్ల మంది జనాభా, 2.3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశాన్ని ఏకీకృతంగా రూపుదిద్దడం సామాన్యమైన విషయం కాదు. స్వాతంత్ర్యానంతరం అమల్లోకి వచ్చిన అతిపెద్ద పరోక్ష పన్నుల సంస్కరణగా దీన్ని ప్రశంసిస్తున్నారు. అయితే జీఎస్టీ వల్ల ధరలు పెరుగుతాయనేది అపోహ మాత్రమే. నిత్యావసరాలు, ఆహార పదార్థాలపై పూర్తిగా పన్ను తొలగించారు. రాష్ట్రాలకు ఆదాయం తగ్గినా 2015-16 ఆర్థిక సంవత్సరంలో ప్రామాణికంగా వచ్చిన రాబడికి 14% అదనంగా ఇస్తారు. ఏటా ఇలా లెక్కించి లోటును భర్తీచేస్తారు. వ్యాపారులకు ఆన్‌లైన్‌లో నమోదు వల్ల పన్ను విధానం మరింత సరళీకృతమవుతుంది. రాష్ట్రాలకు పన్నుల ద్వారా వచ్చే రాబడిలో జీఎస్టీ పరిధిలోకి వచ్చేది 38 శాతం వరకు మాత్రమే ఉంటుంది. కొత్త వ్యవస్థలోకి మారడానికి కంపెనీలు ఏకకాల భారీ వ్యయాలను మోయాల్సి ఉన్నా దీర్ఘకాలంలో లాభాలే పొందుతాయి. రవాణా కంపెనీలకు అత్యధిక ప్రయోజనం ఉంటుంది. రాష్ట్రాలకు సేవా పన్నుల నుంచి అదనపు రాబడి వస్తుంది.

జీఎస్టీ వల్ల ఎఫ్ఎంసీజీ (FMCG) దీర్ఘకాలంలో ప్రయోజనం కలిగి సరఫరా మెరుగుపడి, 81 శాతం ఉత్పత్తులకు మేలు కలుగుతుంది. అయితే బ్యాంకింగ్, బీమా, టెలికాం సేవలు మరింత ప్రియం కానున్నాయి. ఆభరణాల ధరలు స్వల్పంగా పెరిగే అవకాశం ఉంది. వాహన రంగంలో విలాసవంతమైన కార్లపై పన్నుభారం తగ్గే అవకాశం ఉంది. అయితే జీఎస్టీ మండలి దీనిపై సమీక్ష జరిపితే, భవిష్యత్తులో వాహన రంగ ధరల్లో స్వల్పహెచ్చు తగ్గులు సంభవించవచ్చు. ఎలక్ట్రానిక్స్ రంగంపై జీఎస్టీ ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం ఉంది. బొగ్గుపై పన్నురేటు తగ్గడంతో సిమెంట్‌పై జీఎస్టీ ప్రభావం స్వల్పంగానే ఉంది. ఇనుము, ఉక్కు రంగాలకు కొంత సానుకూలత ఉంది.

ఇటీవల జీఎస్టీ మండలి సమావేశంలో అదనంగా 66 రకాల వస్తువులపై పన్నుపోటును జీఎస్టీ మండలి ఉపసంహరించింది. అలాగే జీఎస్టీ రాక ముందు వివిధ రాష్ట్రాలు చేపట్టిన వివిధ అభివృద్ధి, ఉత్పాదక ప్రాజెక్టులపై ఈ రేట్ల ప్రభావాన్ని జీఎస్టీ మండలి సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఆయా ప్రాజెక్టులను అప్పటి పన్నురేట్లకు అనుగుణంగా చేపట్టారు. అలాగే సాంకేతిక సమస్యలతో నిలిచిపోయిన ఇ-వే బిల్లుల విధానానికి తాజాగా ఇటీవల దిల్లీ జీఎస్టీ సదస్సులో మార్గం సుగమం చేశారు. ముందు దూరంగా ఉండిపోయిన జమ్మూ-కశ్మీర్‌ను ఈ పన్ను పరిధిలోకి తేగలిగారు.

12 వందలకు పైగా వస్తువులు, అయిదువందల రకాల సేవలకు ఇతమిద్ధంగా పన్నురేట్లు ఖరారైనా శ్లాబులో వర్గింపజేయడంలో నెలకొన్న గందరగోళాన్ని రానున్న కొద్ది నెలల్లో పరిష్కరించాలి. గతంలో సుబ్రహ్మణ్యన్ కమిటీ అన్ని రకాల వస్తువులు, సేవలపై ఏకరూప పన్ను 15 - 15.5% ఉండాలని ప్రతిపాదించింది.

పన్నురేట్లు హేతుబద్ధ స్థాయిలో ఉంటే, చెల్లింపులు స్వచ్ఛందంగా, నిజాయతీగా జరుగుతాయని 'ఆడంస్మిత్' ఏనాడో పేర్కొన్నారు. శ్లాబుల సంఖ్యను కనిష్ఠ స్థాయికి కుదించి, పన్నురేట్లను సహేతుకంగా స్థిరీకరించే దీర్ఘకాలిక లక్ష్యంతో ముందడుగు వేస్తే జీఎస్టీ ధ్యేయం నేరవేరినట్లే.

మాదిరి ప్రశ్నలు

1. వస్తు, సేవల పన్ను ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
1) 2017 జనవరి 1 2) 2017 మార్చి 1
3) 2017 ఏప్రిల్ 1 4) 2017 జులై 1

2. జీఎస్టీని 'గుడ్ అండ్ సింపుల్ టాక్స్'గా ఎవరు అభివర్ణించారు?
1) నరేంద్ర మోదీ 2) అరుణ్ జైట్లీ
3) ప్రణబ్ ముఖర్జీ 4) ఎం. వెంకయ్యనాయుడు

3. జీఎస్టీ మండలి (GST Council) కి నేతృత్వం వహించేదెవరు?
1) రాష్ట్రపతి 2) ప్రధానమంత్రి
3) కేంద్ర ఆర్థికమంత్రి 4) కేంద్ర పరిశ్రమల మంత్రి

4. జీఎస్టీని 1954 లో మొదటిసారిగా అమల్లోకి తెచ్చిన దేశం ఏది?
1) ఇంగ్లండ్ 2) ఫ్రాన్స్ 3) జర్మనీ 4) ఇటలీ

5. జీఎస్టీలో విధించే వివిధ రకాల పన్ను శ్లాబుల శాతం ఎంత?
1) 4, 11, 17, 27 2) 5, 12, 18, 28
3) 6, 13, 19, 29 4) 7, 14, 20, 30

6. ప్రస్తుతం మన దేశ జీడీపీ (GDP) లో పన్నుల వాటా ఎంత?
1) 14% 2) 15% 3) 16% 4) 17%

7. జీఎస్టీఎన్ (GSTN) మొదటి ఛైర్మన్ ఎవరు?
1) నవీన్ కుమార్ 2) ప్రకాష్ కుమార్
3) నితిన్ మిశ్రా 4) రాజీవ్ కుమార్

8. జీఎస్టీలో భాగంగా దేశంలో విధించే పన్ను రూపాలు ఏవి?
1) CGST 2) SGST 3) IGST 4) పైవన్నీ

9. జీఎస్టీల పరిధిలోకి వచ్చే వార్షిక వ్యాపారాదాయ పరిమితి ఎంత?
1) రూ. 10 లక్షలు 2) రూ. 15 లక్షలు
3) రూ. 20 లక్షలు 4) రూ. 25 లక్షలు

10. జీఎస్టీ కోసం రాజ్యాంగంలో సవరించిన ఆర్టికల్ ఏది?
1) 278 ఎ (1) 2) 299 ఎ (1)
3) 279 ఎ (1) 4) 280 ఎ (1)

11. జీఎస్టీ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రథమంగా రాటిఫై (Ratify) చేసిన రాష్ట్రం ఏది?
1) హరియాణా 2) అసోం
3) గుజరాత్ 4) పంజాబ్

12. 1 జులై 2017 న ఏ రాష్ట్రంలో జీఎస్టీ అమలు ప్రారంభం కాలేదు?
1) పశ్చిమ్ బంగ 2) ఒడిశా
3) జమ్మూ - కశ్మీర్ 4) పైవేవీకావు

జవాబులు

1-4	4-2	7-1	10-3
2-1	5-2	8-4	11-2
3-3	6-3	9-3	12-3

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ

pratibhadesk@eenadu.net

46 మండలాల్లో 17.3 మి.మీ. సగటు వర్షపాతం

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలోని 46 మండలాల పరిధిలో మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు 17.3 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందని జిల్లా ముఖ్యప్రణాళిక అధికారులు తెలిపారు. జిల్లాలోని ముప్పాళ్ళ 62.6, బాపట్ల-59.2, నరసరావుపేట-59, చుండూరు-54.6, రొంపిచర్ల-48.6, చేబ్రోలు-47.6, గుంటూరు-40.2, కర్లపాలెం-39.4, ఈపూరు-39.2, నాదెండ్ల-38.6, ఫిరంగిపురం-36.2, వట్టిచెరుకూరు-35.8, సత్తెనపల్లి-34.4, పిట్టలవానిపాలెం-33.2, కొల్లిపర-32.8, మేడికొండూరు-29.2, అమృతలూరు-29, ప్రత్తిపాడు-28.4, యడ్లపాడు-28.4, నగరం-25.4, నకరికల్లు-19, బెల్లంకొండ-16.2, మంగళగిరి-14.4, పొన్నూరు-12.6, రేపల్లె-12.6, చెరుకుపల్లి-11.8, పిడుగురాళ్ళ-10.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

విద్యుత్తు సంస్థ ఉద్యోగులకు శిక్షణ

గుంటూరు విద్యుత్తు, న్యూస్‌టుడే: విద్యుత్తు సంస్థ ఉద్యోగులకు ట్రాన్స్‌కో విశ్రాంత సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ బుధవారం శిక్షణ ఇచ్చారు. విద్యుత్తు భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సర్వీసు రిజిస్టర్ నిర్వహణ, సెలవుల మంజూరులో ఉన్న నియమ, నిబంధనలు తెలియజేశారు. అనంతరం ఉద్యోగులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. అనంతరం శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముఖ్య ఇంజినీరు రాజబాపయ్య, పర్యవేక్షక ఇంజినీరు జయభారతరావు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్సీ నంబర్ల వేలంతో రూ.16 లక్షల ఆదాయం

పట్టాభిపురం(గుంటూరు), న్యూస్‌టుడే: గుంటూరు రవాణా శాఖకు ఫ్యాన్సీ నంబర్ల ద్వారా రూ.16 లక్షల ఆదాయం సమకూరింది. బుధవారం రవాణా శాఖ కార్యాలయంలో ఏపీ 07 సీజడ్ సిరీస్‌లో మిగిలిన ఫ్యాన్సీ నంబర్లకు వేలం నిర్వహించారు. 9999 నంబర్ అత్యధికంగా రూ.4.53 లక్షలు పలికింది. 999ను రూ.2.46 లక్షలు, 8888ను రూ.1.75 లక్షలు, 1ని రూ.1.58 లక్షలు, 6666ను రూ.1.03 లక్షలకు వాహన యజమానులు దక్కించుకున్నారు. మొత్తం 42 నెంబర్లకు వేలం నిర్వహించగా 28 నెంబర్లకు పోటీ పడ్డారు. ఈ నెంబర్లకు ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు రూ.6.30లక్షలు కాగా, అదనంగా రూ.9.70 లక్షలు అదాయం వచ్చిందని గుంటూరు ఉపరవాణా శాఖ కమిషనర్ రాజారత్నం తెలిపారు. మిగిలిన వాటికి ఈనెల 30న వేలం నిర్వహిస్తామన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన:** వినాయకచవితి సందర్భంగా రేపటి స్పెషల్ ఆరాధనలో కాణిపాకంలోని శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి ఆలయ విశేషాలు; శ్రీ సామవేదం ప్రత్యేక ప్రవచనం 'శ్రీ గణేశ గీత' పూజ్యశ్రీ గణపతి సచ్చిదానందస్వామీజీ వినాయక చవితి దివ్యాశీస్సులు, 06-30: **అన్నదాత**, 07-00: **ఈటీవీ న్యూస్**, 07-30: **శుభమస్తు:** శిరిడిసాయికి హారతి సమర్పిస్తే ఎలాంటి ఫలితాలొస్తాయి; ఇల్లు నిర్మించే స్థలాన్ని శుద్ధి చేయడం ఎలా? (రేపటి స్పెషల్ శుభమస్తులో బ్రహ్మశ్రీ చాగంటి విశేష ప్రవచనం 'శ్రీ వినాయకవ్రతం'; అదృష్ట భాగ్యాన్నిచ్చే శ్రీ గణేశవాస్తు వివరాలు), 08-30: **టాలీవుడ్ టైమ్**, 09-00: **ఈనాడు సినిమా: తొలిచూపులోనే...** (కల్యాణ్‌రామ్, ఆకాంక్ష).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి':** ఘుమ ఘుమలు 'దొండకాయ పల్లీ ఇగురు' మీచేతి వంట 'మిక్స్‌డ్ వెజ్ పికిల్', 'ఆలూ తోటకూర వేపుడు', జస్ట్ ఎ మినిట్ 'క్యాప్సికం ఫ్రిట్టర్స్' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్-2** (రిపీట్), 05-30: **ఆడాళ్ళా మజాకా:** రావులపాలెంలో పరవళ్ళు తొక్కిన అతివల ఉత్సాహం, 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్**, 09-30: **జబర్దస్త్:** కడుపుబ్బ నవ్వించే కామెడీ షో...), 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందోబ్రహ్మ రిపీట్
01:15 డిజె రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం 04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టెంట్
10:00 ఆనందోబ్రహ్మ
10:15 డిజె
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 09:30, మ. 2:00, సా. 04:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30).
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: కాబోయే అల్లుడు (రాజేంద్రప్రసాద్, కల్పన), 10-00: మార్నింగ్ షో: హంతకులొస్తున్నారు జాగ్రత్త! (రామకృష్ణ అంజలి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ఆడుతూ పాడుతూ... (శ్రీకాంత్, సునీల్), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: జీవితమే ఒక సినిమా (వరుణ్‌రాజ్, గీతాంజలి), రాత్రి: 7-00: ఫస్ట్ షో: రామరాజ్యం (జగ్గయ్య, సావిత్రి), 10-00: యువ దర్శకుడు హను రాఘవపూడితో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఎగ్ క్రేప్స్ & తెలగపిండి రవ్వ బాత్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – అవకాడొ క్రిప్స్ & తెలగపిండి మిక్స్‌డ్ వెజిటబుల్ ఊతప్పం, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – అటుకుల బర్ఫీ & కరివేపాకు అన్నం, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – పన్నీర్ మఖనీ రైస్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (వృద్ధ వయసు వారికోసం) – ఫిష్ కర్రీ విత్‌అవుట్ ఆయిల్, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - అక్కి రోటీ & రాజంకి చట్నీ, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - మూరీ ఘూంటో (బెంగాలీ క్యూసైన్), మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – బెల్లం రవ్వ హల్వా, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - కేరళ స్టైల్ చికెన్ కర్రీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - షెజ్వాన్ బ్రొకోలీ పీనట్ టిక్కీ, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్) – జపనీస్ ఫిష్ సూప్ అండ్ ప్రాన్స్ & ఫిష్ క్యాబేజి, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - బచ్చలికూర అవపెట్టిన కూర పులుసు, మ.1.45, రా.7.30: పెరటి రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – పన్నీర్ టమాటో మసాలా, మ.2.30: చోటా షెఫ్ – పొటాటో క్యాబేజి బాల్స్, మ.3.30: భళా మిస్టర్ బ్రహ్మచారి – స్వీట్‌కార్న్ మష్రూమ్ సూప్, మ.5.15: స్నాక్స్ - బ్రెడ్ దహీ వడ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: మధుమేహం... ఆధునిక చికిత్సలు, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, కొమ్ముచిక్కల, పశ్చిమగోదావరి జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ విజయ గణపతి ఆలయం, ఖమ్మం, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: మధుమేహం... ఆధునిక చికిత్సలు, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 24-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడ సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగళు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రీపీట్), **సాయంత్రం:** 04-30 వినాయక పూజావిధానం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 పత్రిపూజ - ఆరోగ్యం, 08-00 నేను - నాస్వామి, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 జ్యోతి గణేష్ ఆలయం, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 వినాయక వైభవం.

భక్తి TV: **ఉదయం:** 06-00 సాయి హారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయిగీతామృతం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 గణపతి వైభవం, 09-00 శ్రీగణేశాయ నమః, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 గణపతి కటాక్షం, 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీగణేశస్తోత్రం, 06-30 ఖైరతాబాద్ గణేష్ దర్శనం (లైవ్) **రాత్రి:** 07-00 జయ గణనాయక.. వినాయక (లైవ్), 08-00 వినాయకాయ విద్మహే, 08-30 గణపతి క్షేత్ర వైభవం, 09-00 శ్రీగణేశాయ నమః, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 శ్రీగణేశస్తోత్రం.

జీ తెలుగు: **ఉదయం:** 07-30 శుభమస్తు, 08-00 సినిమా: దమ్ము, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: భీమవరం బుల్లోడు.

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: డాన్, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: షిరిడి సాయి, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

జెమిని: **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా:బంగారం , **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: గుండెఝల్లుమంది, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: గోలీమార్.

వరి నాట్లలో మెలకువలు



ఖరీఫ్ వరినాట్లలో సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించడంతో పాటు చీడపీడలను తగ్గించుకోవచ్చని అనంతపురం గ్రామీణ వ్యవసాయాధికారి జె.వాసుప్రకాష్ వివరించారు.

★ వరినారు నాటేందుకు వారం రోజుల ముందు 5 సెంట్ల నారుమడిలో 1.5 కిలోల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు వేసుకోవాలి. దీంతో ప్రధాన పొలంలో నాటిన 25 రోజుల వరకు ఆకుముడత, ఇతర చీడపీడలు ఆశించవు.

★ పచ్చిరొట్ట పైర్లను విత్తి, 40-45 రోజుల్లో కలియదున్నాలి. పచ్చిరొట్ట ఎరువు బాగా కుళ్లడానికి ఎకరాకు 100 కిలోల సింగిల్‌సూపర్ ఫాస్ఫేట్ వేసుకోవాలి.

★ దమ్మును కేజ్ వీల్స్‌తో కాకుండా, రొటవేటర్‌తో చేసుకోవాలి. కేజ్‌వీల్స్‌తో చేయడంవల్ల పొలం గుంతలుగా తయారవుతుంది. రొటవేటర్‌తో దమ్ము చేస్తే నేల చదునుగా తయారవుతుంది. నీటి యాజమాన్యానికి అనువుగా ఉంటుంది.

★ వరి చివరి దమ్ములో ఎకరానికి 50 కిలోల డీఏపీ, 20 కిలోలు పొటాష్, 10 కిలోల యూరియా వేసుకోవాలి. పొలంలో జింక్‌లోపం ఉంటే.. ఎకరాకు 20 కిలోల జింకుసల్ఫేట్ వేసుకోవాలి. ప్రధాన ఎరువులకు జింకు వేయడానికి కనీస వ్యవధి మూడ్రోజులు ఉండాలి.

★ నాట్లు వేసే సమయంలో దీర్ఘకాలిక రకాలైతే చదరపు మీటరుకు 30 కుదుళ్లు, మధ్యకాలిక రకాలైతే 45 కుదుళ్లు, స్వల్పకాలిక రకాలైతే 55 కుదుళ్లు నాటుకోవాలి.

★ వీలైనంత వరకు 25 రోజుల వయస్సు నారును నాటుకోవడం మంచిది. కుదురుకు 2 లేదా 3 మొక్కలు ఉండేలా చూసుకోవాలి.

★ నాట్లు వేసిన వారం రోజులలోపు 2 మీటర్ల ఎడంగా కాలిబాటలు ఏర్పాటు చేసుకోవాలి. దీనివల్ల పైరుకు గాలి, వెలుతురు బాగా సోకుతుంది. చీడపీడల ఉధృతి ఉండదు. ఈ సూచనలు పాటించి అధిక దిగుబడి సాధించవచ్చు.

– న్యూస్‌టుడే, అనంతపురం (వ్యవసాయం)

మొక్కజొన్నలో కాండంతొలిచే పురుగు



మొక్కజొన్న ఆహార పంటగానే గాక దాణాగా, పశువుల మేతగా, పరిశ్రమల్లో ముడి సరుకుగా ఉపయోగపడుతుంది. కాండంతొలిచే పురుగుల వల్ల మొక్కజొన్నకు 40-50 శాతం పంటనష్టం వాటిల్లుతుంది. రైతులు పంట ప్రారంభం నుండే జాగ్రత్తలు తీసుకుంటే కాండం తొలిచే పురుగు ఆశించకుండా మంచి దిగుబడి సాధించి, మంచి లాభాలు పొందవచ్చని ఆమదాలవలస ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ డి.చిట్టిబాబు తెలిపారు.

కాండం తొలిచే పురుగు

★ మొక్క మొలకెత్తిన 10 నుండి 40 రోజులు వరకు ఈ పురుగు ఆశిస్తుంది.

★ దీని తల్లి రెక్కల పురుగులు పంట లేని కాలంలో కలుపు మొక్కలు మీద, పొలం గట్ల మీద గుడ్లు పెడతాయి.

★ ఇవి 5-6 రోజుల్లో పొదిగి పిల్ల లార్వాలు బయటకు వస్తాయి. ఈ పిల్ల పురుగులు మొదట ఆకులపై పత్రపరితాన్ని గోకి తింటాయి. తరువాత ఆకు ద్వారా కాండం లోపలికి చేరుకుంటాయి.

★ కాండం లోపల పదార్థాన్ని కూడా గోకి తినడం వల్ల ఆకులు విచ్చుకున్నప్పుడు పొడవాటి చిల్లులు వరుస క్రమంలో కనిపిస్తాయి.

★ లార్వాలు ఎదుగుతున్న కొద్ది లోపల అంకురం తినడం వల్ల మొవ్వ ఎండిపోతుంది. మొవ్వ చేత్తో పీకితే సులువుగా ఊడి వస్తుంది. దీనిని 'డెడ్‌హార్ట్' అంటారు.

★ కాండం లోపల చూస్తే గుండ్రని లేదా 'ఎస్' ఆకారపు సొరంగాలు ఏర్పడుతాయి. మొక్కలు చనిపోయి పంటకు తీవ్రనష్టం వాటిల్లుతుంది.

నివారణ: పొలంలో కలుపు మొక్కలు చెత్త-చెదారం లేకుండా శుభ్రంగా ఉంచాలి.

★ పురుగు ఆశించిన మొక్కలను పీకి నాశనం చేయాలి.

★ కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరాకు 3 కిలోల చొప్పున పైరు మొలకెత్తిన 25-30 రోజులకు ఆకు సుడుల్లో వేయాలి. పురుగును సమర్థవంతంగా నివారించగలుగుతాం.

★ పైరు మొలకెత్తిన 10-12 రోజులకు మోనోక్రోటోఫాస్ 320 మి.లీ., 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేస్తే పురుగును సమర్థవంతంగా నివారించవచ్చు.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం (వ్యవసాయం)

ఆధునికత వైపు

వడివడిగా అడుగులు

విద్యుదీకరణ పనులు వేగవంతం

డివిజన్‌కు ప్రత్యేక గుర్తింపు తెస్తాం

'న్యూస్‌టుడే ముఖాముఖి'లో డీఆర్‌ఎం వీజీ భూమ



ఎవరైనా ఓ ప్రయాణాన్ని తలపెట్టినప్పుడు.. వారు రెండు తప్పిదాలు చేసే అవకాశముంది. ఒకటి ప్రయాణాన్ని ప్రారంభించకపోవడం, రెండు ప్రయాణాన్ని పూర్తి చేయకపోవడం. అయితే తాము ప్రయాణాన్ని ఇప్పటికే ప్రారంభించామని.. ప్రయాణాన్ని పూర్తి చేసి విజయతీరాలకు చేర్చే వరకు విశ్రమించబోమని మండల రైల్వే అధికారి(డీఆర్‌ఎం)గా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన వీజీ భూమ స్పష్టం చేశారు. ప్రయాణికులకు సౌకర్యాలు, భద్రత పెంచేందుకు బృహత్తర కార్యక్రమాన్ని మొదలు పెట్టామన్నారు. డివిజన్ పరిధిలో ట్రాక్‌ను విస్తరించడానికి, ఆధునికతను అందిపుచ్చుకోవడానికి వడివడిగా అడుగులేస్తున్నామన్నారు. రైల్వే లైన్ల విద్యుదీకరణ శీఘ్రతరం కానుందని, ఈ లక్ష్యం దిశగా పయనాన్ని ప్రారంభించామని, ఎప్పటికప్పుడు ప్రగతిని సమీక్షిస్తామన్నారు. రైల్ వికాస్ భవన్‌లో 'న్యూస్‌టుడే'తో ఆమె 'ముఖాముఖి' మాట్లాడారు. ఆ విశేషాలు ఇవీ..

? నూతన ట్రాక్ రావడం వల్ల సత్వరమే వచ్చే ప్రయోజనాలు

డీఆర్‌ఎం: చెన్నై - విజయవాడ మార్గంలో తుపానుల సమయంలో రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతోంది. శావల్యాపురం వరకు రైలు మార్గం అందుబాటులోకి వస్తే ప్రత్యామ్నాయ మార్గంగా ఉపయోగపడుతుంది. అదేవిధంగా గుంటూరు - తెనాలి మార్గం పూర్తి కావడం వల్ల చెన్నై నుంచి విజయవాడ మీదుగా ఉత్తరాది రాష్ట్రాలకు వెళ్లే పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లు న్యూగుంటూరు మీదుగా నడిచే అవకాశం ఉంది. సరకుల రవాణా పెరుగుతుంది. పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడనుంది. ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయి.



? డివిజన్ పరిధిలో విద్యుదీకరణ పనుల పురోగతి ఎలా ఉంది?

డీఆర్‌ఎం: గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని మార్గం మొత్తం విద్యుదీకరణ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే గుంటూరు నుంచి దిగువమెట్ట వరకు పూర్తయింది. నల్లపాడు - పగిడిపల్లి మార్గం పనులు వేగంగా జరుగుతున్నాయి. పక్కనే ఉన్న మాచర్ల వరకూ పూర్తి చేస్తాం. దీనివల్ల రైళ్ల రాకపోకలు పెరిగే అవకాశం ఉంది. అదేవిధంగా రైల్వేకు ఆదాయం పెరగనుంది. డీజిల్ వినియోగం తగ్గిపోనందున పర్యావరణ హితం కానుంది.

? డివిజన్ ఆదాయం పెంచేందుకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

డీఆర్‌ఎం: వచ్చింది వచ్చినట్లుగా రూపాయి రాబడికి రూపాయి ఖర్చు చేసే స్థితిలో ఉన్న ఏ సంస్థ అయినా అభివృద్ధి చెందడం అన్నది కష్టమే. రైల్వేలకు వెన్నెముక లాంటి సరకు రవాణా రంగాన్ని మరింత పురోగమింపజేసేందుకు ప్రయత్నిస్తున్నాం. నిర్వహణ వ్యయాలను తగ్గించేందుకు పక్కా ప్రణాళిక అమలు చేయబోతున్నాం. ఛార్జీల ద్వారా కాకుండా ప్రకటనల వంటి ఇతర మార్గాల రూపంలో ఆదాయం సమకూరేవిధంగా చూస్తున్నాం. ఖాళీ స్థలాలను వినియోగంలోకి తెచ్చి ఆదాయం వచ్చే విధంగా ప్రయత్నిస్తున్నాం.

? ద.మ.రైల్వేలో గుంటూరు రైల్వే డివిజన్‌కు గుర్తింపు తెచ్చేందుకు ఎలాంటి కార్యాచరణ అమలు చేయబోతున్నారు?

డీఆర్‌ఎం: గుంటూరు రైల్వే డివిజన్ పురోభివృద్ధికి సమగ్ర కార్యాచరణ పథకాన్ని రూపొందించాం. దీన్ని కచ్చితంగా అమలు చేయబోతున్నాం.

? నూతన ట్రాక్ ఏయే మార్గాల్లో వచ్చే అవకాశముంది?

డీఆర్‌ఎం: నడికుడి - శ్రీకాళహస్తి మార్గం మొత్తం 308 కిలోమీటర్లు. ఇందులో సింహ భాగం గుంటూరు డివిజన్ పరిధిలో రానున్నది. నల్లపాడు - నంద్యాల డబ్లింగ్, గుంటూరు - తెనాలి డబ్లింగ్, నూతన రాజధాని అమరావతికి నూతన మార్గం ఏర్పాటు కానున్నాయి.

? రానున్న ఐదేళ్లలో ఎలాంటి అభివృద్ధిని ఆశించవచ్చు?

డీఆర్‌ఎం: గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలో ప్రస్తుతం 618.48 కిలోమీటర్ల ట్రాక్ ఉంది. దీన్ని రానున్న ఐదేళ్లలో రెట్టింపు చేయనున్నాం. ట్రాక్ నిర్మించిన తర్వాత ఖాళీగా ఉంచే అవకాశం ఉండదు. దీనివల్ల వివిధ ప్రాంతాలను అనుసంధానం చేస్తూ నూతన రైళ్లు ప్రారంభించేందుకు అవకాశం ఉంటుంది.

? వర్షాకాలంలో భద్రతపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

డీఆర్‌ఎం: వర్షాకాలంలో 24 గంటలూ గస్తీ ఉంటుంది. జిల్లా పాలనాధికారి సహకారంతో చెరువుల వద్ద ప్రత్యేక నిఘా పెంచుతాం. రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సమన్వయం ఏర్పాటు చేసుకుని పనిచేస్తాం.

? ద.మ.రైల్వే పరిధిలోనే అత్యధికంగా కాపలా లేని గేట్లు గుంటూరు రైల్వే డివిజన్‌లో ఉన్నాయి?

డీఆర్‌ఎం: నిజమే. ఈ సంవత్సరం సుమారు 30 చోట్ల పరిమిత ఎత్తుగల వంతెనలను నిర్మిస్తున్నాం. దశల వారీగా కాపలా లేని రైల్వే లెవెల్ క్రాసింగ్‌లను పూర్తిగా తొలగిస్తాం. వంతెనలు నిర్మించడమా లేదా కాపలాదారులను ఏర్పాటు చేయడమో చేయనున్నాం. అప్పటి వరకు గేట్ మిత్రాలను కొనసాగిస్తాం. అందువల్లే డివిజన్ పరిధిలో ఎలాంటి ప్రమాదాలు జరగడంలేదు. ద.మ. రైల్వే పరిధిలోనే భద్రతా విభాగంలో షీల్డ్ సాధించాం.

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే

? రానున్న రెండేళ్లలో నూతన ట్రాక్ ఏయే మార్గాల్లో పూర్తి కావచ్చు?

డీఆర్‌ఎం: మొదటి దశలో పిడుగురాళ్ల నుంచి శావల్యాపురం వరకు 45 కిలోమీటర్ల పనులు మరో ఏడాదిలో పూర్తి అయ్యే అవకాశం ఉంది. అదేవిధంగా గుంటూరు - తెనాలి మార్గం అందుబాటులోకి రానుంది.

? గుంటూరు రైల్వే స్టేషన్ అభివృద్ధికి ఎటువంటి చర్యలు చేపడుతున్నారు?

డీఆర్‌ఎం: గుంటూరు రైల్వే స్టేషన్ పశ్చిమ వైపు సుమారు రూ.9 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులు ప్రారంభించాం. స్టేషన్ భవనం, కాలినడక వంతెన, కొత్త ప్లాట్‌ఫాం అందుబాటులోకి రానున్నాయి.

? స్వచ్ఛ రైల్వేస్టేషన్ సర్వేలో గుంటూరు వెనుకబడి ఉంది కదా?

డీఆర్‌ఎం: నిజమే. దీన్ని మెరుగపరిచేందుకు చర్యలు ప్రారంభించాం. అన్ని స్టేషన్లలోనూ పరిశుభ్రతా ప్రమాణాలు మెరుగుపర్చేలా ప్రణాళిక తయారు చేశాం. దీనికి ప్రజల సహకారం అవసరం. వారిలో అవగాహన పెంచేందుకు విస్తృతమైన ప్రచారం ప్రారంభించాం.

? ప్రయాణికుల సదుపాయాలకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

డీఆర్‌ఎం: ప్రయాణికుల సౌకర్యాలకు పెద్దపీట వేస్తున్నాం. రైల్వే ప్లాట్‌ఫాంల ఎత్తు పెంచుతున్నాం. రైల్వే స్టేషన్లలో పచ్చదనం పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తాం. స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకుంటాం. శుద్ధజలం అందుబాటులోకి తెస్తాం. రైల్వే స్థలాల్లో మొక్కలు పెంచుతాం. గత 4 నెలల్లో 50 వేల మొక్కలు నాటాం.

పంచాయతీల్లో పారిశుద్ధ్యం మెరుగు పడాల్సిందే





మాట్లాడుతున్న డీపీవో జె.అరుణ, సమావేశంలో పాల్గొన్న అధికారులు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: 'మీరు ఎప్పుడూ చెప్పే కథలు చెప్పొద్దు. చేసిన పనులకు సంబంధించి ప్రగతిని చెప్పండి. లేకుంటే క్రమశిక్షణ చర్యలు తీసుకున్న తర్వాత మీతో మాట్లాడతా..' అని జిల్లా పంచాయతీ అధికారి డాక్టరు జె.అరుణ స్పష్టం చేశారు. డీపీవోగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అరుణ తొలిసారిగా మండలాల పంచాయతీ విస్తరణ అధికారులతో గ్రామీణ గుంటూరు మండల పరిషత్తు సమావేశ మందిరంలో సమీక్షా సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. మండలాల వారీగా పారిశుద్ధ్యం గురించి సమీక్షించినపుడు ఎక్కువ పంచాయతీల్లో పారిశుద్ధ్య వారోత్సవాలను నిర్వహించని విషయం వెలుగు చూసింది. దీనిపై ఈవోఆర్‌డీలను అరుణ ప్రశ్నించినపుడు కొన్ని పంచాయతీల్లో కార్యదర్శులు లేరని సమాధానం చెప్పటంతో పైవిధంగా ఆమె స్పందించారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్యం మెరుగవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. గ్రామాల్లో గృహాలకు సంబంధించి సర్వేను పూర్తి చేయకపోవటంపై ప్రశ్నించి ఈ నెల 29 లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు నిధులు దుర్వినియోగం చేస్తే క్రమశిక్షణ చర్యలకు ప్రతిపాదించాలని వెల్లడించారు. ఉద్యోగుల వేతనాలకు మినహా సెల్ఫ్ చెక్కులు వినియోగించకూడదన్నారు. పంచాయతీ కార్యలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి కార్యదర్శులు, ఉద్యోగుల పనితీరును పరిశీలించి నివేదిక ఇవ్వాలన్నారు. సర్వసభ్య సమావేశాలు విధిగా 90 రోజుల లోపు నిర్వహించేలా చూడాలని తెలిపారు. ఈ నెల 17న ఫిరంగిపురం పంచాయతీని సందర్శించినపుడు పారిశుద్ధ్యం అధ్వానంగా ఉన్న విషయం గుర్తించినా ఇప్పటికీ ప్రత్యేక వారోత్సవాలను నిర్వహించకపోవటంపై ఈవోఆర్‌డీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బెల్లంకొండ ఇన్‌ఛార్జి ఈవోఆర్‌డీ పంచాయతీలో గృహాల సర్వేను పూర్తి చేయకపోవటంపై నిలదీశారు. మేడికొండూరు ఈవోఆర్‌డీ పనిభారంతో ఒత్తిడి ఎదుర్కొంటున్నామని చెప్పగా ఒత్తిడి అనేది ఉద్యోగంలో భాగమేనన్నారు. ఇకపై ఈవోఆర్‌డీల పనితీరుపై కూడా ప్రత్యేక పర్యవేక్షిస్తామని, బాధ్యతారాహిత్యంతో వ్యవహరించే వారిపై చర్యలు తీసుకుంటామని డీపీవో హెచ్చరించారు. సమావేశం అనంతరం డీపీవో అరుణను గ్రామీణ గుంటూరు మండల పరిషత్తు అధ్యక్షురాలు తోట లక్ష్మీకుమారి, జిల్లా ఈవోఆర్‌డీల సంఘం నాయకులు ప్రసాద్, వెంకటేశ్వర్లు తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు. సమావేశంలో డీఎల్‌పీవోలు సుబ్రహ్మణ్యం, లక్ష్మణరావు, కృష్ణమోహన్, ఈవోఆర్‌డీలు పాల్గొన్నారు.

హాయ్! బుజ్జీ!!

చుకుచుకు కాదు... రయ్ రయ్!

కొత్త రైలు బళ్లు వస్తున్నాయ్...
బుల్లెట్టుల్లా దూసుకెళ్లిపోతాయ్...
తొందరగా గమ్యాన్ని చేర్చేస్తాయ్...
వివరాలు చదివేయమంటున్నాయ్...



1 మొదటి స్థానం నాదే!

- చైనాలో ప్రపంచంలోనే వేగవంతమైన రైళ్లు త్వరలోనే పట్టాలెక్కుతున్నాయి. ఎప్పుడంటే వచ్చే సెప్టెంబరు 21 నుంచే.
- బీజింగ్ నుంచి షాంఘైల మధ్యే.
- వీటిని ఫక్సింగ్ రైళ్లని పిలిచేస్తున్నారు.
- వీటి ప్రత్యేకత ఏమంటే ఇప్పుడు ఉన్న వాటి కంటే వేగంగా గరిష్ఠంగా గంటకు 400 కిలోమీటర్లకుపైగా వేగాన్ని అందుకుంటాయి. అయితే ప్రమాదాలు జరగకుండా ఉండటానికి గంటకు 350 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీసేలా ఏర్పాట్లుచేశారు.
- 1250 కిలోమీటర్ల దూరాన్ని నాలుగున్నర గంటల్లోనే చేరతాయి. అంటే హైదరాబాద్ నుంచి కాశీకి వెళ్లినంత దూరం మరి!

2 ఇప్పటికిదే రారాజు!

- ఇప్పుడు నడుస్తున్న రైళ్లలో ఎక్కువ వేగంగా ప్రయాణించే రైలు ఏదబ్బా అంటే హార్మొనీ సీఆర్‌హెచ్ 380ఏ.
- గరిష్ఠంగా ఇది గంటకు 379 కిలోమీటర్ల వేగంతో పరిగెట్టేస్తుంది.
- విద్యుత్‌శక్తితో పనిచేసే ఇది చైనాలోని షాంఘై, నాన్‌జింగ్‌ల మధ్య తిరుగుతోంది.
- ఒకేసారి 494 మందిని మోసుకుపోగలదు.
- ఈ దేశానికే చెందిన సీఎస్‌ఆర్ కింగ్డో సైఫో లోకోమోటివ్ అండ్ రోలింగ్ స్టాక్ సంస్థ దీన్ని తయారు చేసింది.

3 నాదిక మూడో స్థానం!

- ఇప్పుడు పట్టాలపై పరుగులు తీస్తున్న వాటిలో రెండో వేగవంతమైన రైలు ఏజీవీ ఇటాలో.
- గరిష్ఠంగా గంటకు 359 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది.
- ఇటలీలోని రోమ్, నేపల్స్ మధ్య రాకపోకలు సాగిస్తుంది.
- ఫ్రాన్స్ సంస్థ ఆల్టోమ్ దీన్ని తయారు చేసింది.
- మనకు కావలిసినట్టు మార్చుకునే సీట్లు, టీవీ, వైఫై లాంటి సౌకర్యాలూ దీనిలో ఉన్నాయి.

4 భారత్‌లో..

- మన దగ్గర ఇప్పటి వరకు బుల్లెట్ రైలే లేదు. మరి కొన్నేళ్లలో దీన్ని చూడొచ్చు. అలహాబాద్, ముంబయిల మధ్య ఈ లైను పనులు జరుగుతున్నాయి.
- అయితే ప్రస్తుతం మన దేశంలో అత్యంత వేగంగా ప్రయాణించే రైలు గతిమాన్ ఎక్స్‌ప్రెస్. ఇది సెమీ హైస్పీడ్ రైలు.
- మన రాజధాని దిల్లీ, ఆగ్రాల మధ్య తిరుగుతుందిది. అంటే 233 కిలోమీటర్ల దూరాన్ని 1:45 నిమిషాల్లో చేరుకుంటుంది.
- ఇది గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు.

మీకు తెలుసా?

- మొదటి బుల్లెట్ రైలు పుట్టింది జపాన్‌లో.
- 1930 నుంచీ దీనిపై ప్రయోగాలు మొదలయ్యాయి.
- ఇది 1964లో పట్టాలెక్కింది.

బుల్లెట్ రైలు తర్వాతేంటి?

- బుల్లెట్ రైలే వేగమనుకుంటే దాన్ని మించినది ఇంకోటీ వస్తోందండోయ్. అదే హైపర్‌లూప్.
- గంటకు 700కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుందిది. అంటే హైదరాబాద్ నుంచి విజయవాడకు దాదాపు 20 నిమిషాల్లోపే వెళ్లిపోవచ్చు.

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Put = పెట్టు
- కపటం = మోసం


> మన లోపల శత్రువు లేనంత వరకు బయటి శత్రువు మనల్ని భయపెట్టలేదు
> – గౌతమ బుద్ధుడు


చిలిపి ప్రశ్న


రోజూ వెండి గ్లాసుతో నీళ్లు తాగితే ఏమవుతుంది?


- జి. అన్నాజీరావు, పొందూరు

కవలలేరి?









నవ్వుల జల్లులు!

టీచర్: శీనూ! 'రంగస్థలం' అనే పదం ఇరవై సార్లు రాయమంటే పది సార్లే రాశావేం?

శీను: నేను లెక్కల్లో కూడా వీకే టీచర్!

- బి. రామారావు, నిజామాబాద్

కిరణ్: ఎందుకు అలా డల్‌గా ఉన్నావు?

రాము: కాలికి దెబ్బ తగిలింది హోమ్‌వర్క్ చేయలేదు...

కిరణ్: కాలికి దెబ్బ తగిలితే చేత్తో రాయడానికేం?

రాము: ఆ చేత్తోనే కదరా కాలికి మందు రాసేది!

- కె. గోవింద్, ఆముదాలవలస

సరదా పదాలు

ఇక్కడున్న తెలుగు పదాల సమానార్థకాల్ని పక్కనే ఉన్న ఆంగ్ల అక్షరం ఉచ్చారణ వచ్చేలా గడులు నింపగలరా?

1. బీజం	V □ □	5. పెళ్లి	V □ □
2. గెలుపు	V □ □	6. అమ్మకం	V □ □
3. ఖరీదు	V □ □	7. నమ్మకం	V □ □
4. ఆశ్చర్యం	V □ □	8. పద్ధతి	V □ □

- ఎం. అప్పాజీకృష్ణ, బెంగళూరు

గబగబా అనండి

పళ్లెంలో అక్షంతలు, కళ్లంలో పక్షులు

సుడోకు

			6					5
	2	5			9	6		
8					2			
4	9	6		2				
	1	7	5		4	9	6	
				6		1	4	7
			4					8
		2	8			7	9	
5					1			


ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

ఎందుకు? ఏమిటి? ఎలా?

గుడ్లగూబలు మెడల్ని ఎందుకలా తిప్పుతాయి?

ప్రశ్న: గుడ్లగూబ తన మెడను అంతలా వెనక్కి ఎందుకు తిప్పుతుంది?

- ఎం. నరేష్, 9వ తరగతి, నల్గొండ



జవాబు: గుడ్లగూబలు(owls) పగటిపూట సూర్యుని వెలుతురులో సరిగా చూడలేవు. అందువల్ల అవి రాత్రివేళల్లోనే తమ ఆహారాన్ని వేటాడుతాయి. రాత్రి వేళల్లో బాగా చూడ్డానికి అవసరమయ్యే కాంతిని రాబట్టుకోవడానికి వాటికి విశాలమైన కళ్లు వాటిలో గొట్టాల రూపంలో ఉండే కనుగుడ్లు ఉంటాయి. ఈ కనుగుడ్లు గొట్టాల రూపంలో ఉండటంతో అటూ ఇటూ కదిలించడం అంత సులభం కాదు. అందువల్ల గుడ్లగూబలు తమ తలల్ని వెనక్కి తిప్పుతాయి. వాటి మెడలో అదనంగా ఉండే ఎముకలు అలా తిప్పడానికి సాయపడతాయి. ఆ విధంగా గుడ్లగూబలు తనకు ఆహారంగా ఉండే జీవులకు ఏ మాత్రం తెలియకుండా తమ స్థానాల్లో కదలకుండానే తలల్ని 270 డిగ్రీల మేర తిప్పి వాటి ఉనికిని గుర్తించి వేటాడగలవు.

- ప్రొ॥ ఈ.వి.సుబ్బారావు, హైదరాబాద్

జవాబులు:

సరదా పదాలు: 1. విత్తనం 2. విజయం 3. విలువ 4. విచిత్రం 5. వివాహం 6. విక్రయం 7. విశ్వాసం 8. విధానం

కవలలేరి: ఖ,గ

చిలిపి ప్రశ్న: దాహం తీరుతుంది!

సుడోకు:

9	3	1	6	4	8	2	7	5
7	2	5	3	1	9	6	8	4
8	6	4	7	5	2	3	1	9
4	9	6	1	2	7	8	5	3
3	1	7	5	8	4	9	6	2
2	5	8	9	6	3	1	4	7
1	7	3	4	9	6	5	2	8
6	4	2	8	3	5	7	9	1
5	8	9	2	7	1	4	3	6

మృత్యుపాశాలు

మొదటిపేజీ తరువాయి

ఆదాయాన్ని గడిస్తున్నారు. విదేశీ మారక ద్రవ్యం బాగా లభిస్తోందని ఆక్వారంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహించి సాగుదారులకు రాయితీలు అందిస్తోంది. దీంతో బాపట్ల, కర్లపాలెం, పీవీపాలెం, చెరుకుపల్లి, నిజాంపట్నం, రేపల్లె మండలాల్లో పెద్ద ఎత్తున ఆక్వా సాగు చేపట్టారు. అధికారులకు ముడుపులు ముట్టజెప్పి నిబంధనలు పాటించకపోయినా అన్ని అనుమతులను సులభంగా తెచ్చుకుంటున్నారు. వాగులు, మురుగు కాల్వల కట్టలను ఆక్రమించేశారు. కట్టలను తవ్వేసి చెరువుల్లో కలిపేసుకున్నారు.

☛ వందల ఎకరాల విస్తీర్ణంలో చెరువులు విస్తరించి ఉన్నాయి. ఏరేటర్లకు విద్యుత్తు సరఫరా కోసం సాగుదారులు సొంతంగా స్తంభాలను ఏర్పాటు చేసుకున్నారు. నిబంధనల ప్రకారం వీటి తీగలు ఎనిమిది మీటర్ల ఎత్తులో ఉండాలి. అధికారులు ఈ విషయాన్ని స్వయంగా పరిశీలించి ఎలాంటి ప్రమాదానికి ఆస్కారం లేదని నిర్ధారించుకున్న తర్వాతే కనెక్షను మంజూరు చేయాలి. సాగుదారులే ఇష్టం వచ్చినట్లు స్తంభాలు ఏర్పాటు చేసుకుంటున్నా అధికారులు పట్టించుకోవటం లేదు. రూ.వేల నుంచి రూ.లక్షల్లో అందే ముడుపులు తీసుకుని కనెక్షన్లు మంజూరు చేస్తున్నారు. చెరువు గట్ల పక్కన వేసిన స్తంభాలు ఒరిగిపోతున్నాయి. తీగలు తక్కువ ఎత్తులో ఉండి గట్టుపై రాకపోకలు సాగించేవారికి తగిలి విద్యుదాఘాతానికి గురై చనిపోతున్నారు. ఇలా చనిపోతున్నవారిలో సమీప పొలాలకు వెళ్లే రైతులతోపాటు చెరువుల్లో పని చేసే సిబ్బంది ఉంటున్నారు.

☛ కర్లపాలెం మండలం తుమ్మలపల్లికి చెందిన వ్యక్తి రొయ్యల చెరువు గట్టుపై వెళ్తూ తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్తు తీగలు తగిలి అక్కడికక్కడే మరణించాడు. గణపవరంలో ఓ కార్మికుడు ఇలాగే విద్యుదాఘాతానికి బలయ్యాడు. ఈ ప్రాంతంలో ఆక్వా చెరువుల వద్ద రెండేళ్ల వ్యవధిలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. తుమ్మలపల్లి-నర్రావారిపాలెం రహదారిలో చప్టా వంతెన వద్ద ఆక్వా సాగుదారుడు ప్రైవేటుగా తీగను తక్కువ ఎత్తులో వేశాడు. మంగళవారం కురిసిన భారీవర్షానికి చప్టా వద్ద వాన నీరు పొంగి ప్రవహిస్తోంది. ఈ నీటిలో నుంచి విద్యుత్తు ప్రమాదకరంగా వెళ్తోంది. తీగ తెగితే ఈ మార్గంలో రాకపోకలు సాగించేవారు విద్యుదాఘాతానికి గురై పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నా తమకు సంబంధం లేదన్నట్లుగా విద్యుత్తు అధికారులు వ్యవహరిస్తున్నారు. బాపట్ల మండలం పడమర పిన్నిబోయినవారిపాలెంలో రొయ్యల చెరువుల మధ్య ఉన్న స్తంభాలు పలుచోట్ల ఒరిగిపోయి ప్రమాదకరంగా ఉన్నాయి. తక్కువ ఎత్తులో నుంచి వెళ్తున్న వీటి తీగలు తగిలి రైతులు, కూలీలు చనిపోయే ప్రమాదముంది. నిబంధనలు ఉల్లంఘించి చెరువుల మధ్యలో వేసిన వాటిని తక్షణమే తొలగించాల్సిన అవసరం ఉంది. చెరుకుపల్లి మండలం పడమటి మోరవాగుపాలెంలో నివాస గృహాలకు సమీపంలో ఉన్న చేపల చెరువుల కోసం చాలా తక్కువ ఎత్తులో స్తంభాలు ఉన్నాయి. కట్టపై నుంచి వెళ్లేవారికి తీగలు తగిలి మృత్యువాతపడుతున్నారు. నాలుగు పాడి గేదెలు ప్రమాదానికి గురై మరణించాయి. సోమవారం శివారెడ్డి అనే యువకుడు మరణించిన విషయం రెండ్రోజుల తర్వాత ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇక్కడ తీగలు కేవలం నాలుగు అడుగుల ఎత్తులో మాత్రమే ఉన్నాయి. ప్రమాదం సంభవించి ఓ వ్యక్తి నిండు ప్రాణాలు పోయిన తర్వాత విద్యుత్తు అధికారులు హడావుడిగా ఆ చెరువులకు కనెక్షను తొలగించారు.

☛ నిజాంపట్నం మండలం గోకర్ణమఠం, నిజాంపట్నం, దిండి, కొత్తపాలెం, అడవులదీవిలో గతంలో తక్కువ ఎత్తులో ఉన్న స్తంభాలవల్ల ప్రమాదాలు జరిగి ముగ్గురు మరణించారు. రొయ్యల చెరువుల వద్ద బిహార్, నేపాల్, ఒడిశా, పశ్చిమబెంగాల్, ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన వారు కార్మికులుగా పని చేస్తున్నారు. ఏరేటర్లకు అమర్చిన తీగలు తగిలి కార్మికులు మరణిస్తున్నారు. మృతుల కుటుంబసభ్యులకు రూ.లక్షలు ముట్టజెప్పి, అధికారుల చేతులు తడిపి కేసులు లేకుండా చేస్తున్నారు. తీరంలో విద్యుత్తు శాఖ డీఈ, ఏడీఈ, ఏఈల పోస్టులకు మంచి డిమాండ్ ఉంది. ఆక్వా చెరువుల సాగుదారుల నుంచి ప్రతి నెలా ముడుపులు అందుతుండటంతో అధికారులు సిఫార్సులు చేయించుకుని ఇక్కడ పోస్టింగ్‌లు దక్కించుకుంటున్నారన్న ఆరోపణలు పెద్దఎత్తున వస్తున్నాయి. ప్రతి నెలా ఆక్వా చెరువుల వద్ద విద్యుత్తు వాడకంపై రీడింగ్ నమోదు చేయటానికి ఏడీఈ, ఏఈలు వెళ్తున్నారు. వారికి కళ్లెదుటే తీగలు వేలాడుతూ, తక్కువ ఎత్తులో ఉండి అత్యంత ప్రమాదకరంగా కనబడుతున్నా పట్టించుకోవటం లేదు. ప్రమాదాలు జరిగి కార్మికులు లేదా స్థానికులు మరణించిన సమయంలో అధికారులకు సాగుదారులు రూ.లక్షల్లో ముట్టజెప్పి కేసులు లేకుండా చేస్తున్నారు. ప్రమాదాలకు గల కారణాలను అధికారులు పరిశీలించి నివారణ చర్యలు చేపట్టడం లేదు. రొయ్యల చెరువుల వద్ద సాగుదారులు ఇష్టం వచ్చినట్లు స్తంభాలు వేస్తున్నా భద్రతా విషయాన్ని పట్టించుకోవటం లేదు.

చర్యలు తీసుకుంటాం

రొయ్యల చెరువులకు నిబంధనల ప్రకారమే కనెక్షన్లు ఇస్తున్నాం. చెరుకుపల్లి మండలం పడమటి మోరవాగుపాలెంలో తక్కువ ఎత్తులో ఉన్న తీగల వల్ల ప్రమాదాలు జరుగుతున్న తీరును ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలిస్తాం. ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటాం. డీఈగా ఇటీవలే కొత్తగా బాధ్యతలు చేపట్టా. ఆక్వా సాగుదారులు సొంతంగా స్తంభాలు, లైన్లు వేసుకోవచ్చా లేదా అన్న విషయాన్ని పరిశీలించి నిబంధనలకు వ్యతిరేకంగా ఉంటే తగిన చర్యలు తీసుకుంటాం.

- విజయకుమార్, డీఈ, విద్యుత్తు శాఖ

అక్రమం.. తీసింది ప్రాణం

రాంభొట్లపాలెం (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: పలుకుబడి, పరపతిని చూపి చేపల చెరువు గట్టుపై అక్రమంగా ఏర్పాటు చేసుకున్న విద్యుత్తు తీగలు ఓ ప్రాణాన్ని బలి తీసుకున్నాయి. ఎదిగివచ్చిన కుమారుడికి రేపోమాపో పెళ్లి చేయాలనుకుంటున్న ఆ తల్లిదండ్రులకు కన్నీరు మిగిల్చాయి. సంఘటన జరిగిన రెండు రోజులకు దుర్వాసన వస్తేగానీ తనయుడి దుర్మరణం గురించి వారికి తెలియని దుస్థితిని కల్పించాయి. విషయం తెలిసి ఇరుగుపొరుగు ఉలిక్కిపడేలా, విషాదఛాయలు నెలకొనేలా చేసిన ఘటన చెరుకుపల్లి మండలం రాంభొట్లపాలెం పంచాయతీ పడమటిమోరవాగుపాలెంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పులుగు సుబ్బారెడ్డి, శీనమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు. చిన్నవాడైన పులుగు శివారెడ్డి(25) వ్యవసాయ కూలి పనులకు వెళ్తుండేవాడు. ఇంటి వద్ద జాతికోళ్లు పొదిగి ఉండటంతో తరచూ కుక్కలు వచ్చి వాటిని, వాటి పిల్లలను చంపి తింటున్నాయి. సోమవారం సాయంత్రం 6 గంటలు దాటిన తర్వాత శివారెడ్డి పొలం నుంచి ఇంటికి వచ్చి స్నానం చేస్తుండగా కోళ్ల కోసం కుక్కలు వచ్చాయి.



విలపిస్తున్న శివారెడ్డి కుటుంబ సభ్యులు

దాంతో కర్ర తీసుకుని వాటిని తరిమేందుకు వెంటపడ్డాడు. కూతవేటు దూరంలో ఉన్న మోరవాగు చెరువు గట్టుపైకి అవి వెళ్లడంతో అనుసరించాడు. గట్టు ఎక్కే క్రమంలో చెరువు వారు నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన విద్యుత్తు తీగలు తగిలి అక్కడే ముళ్ల పొదల్లో పడి ప్రాణాలు విడిచాడు. మసక చీకటిలో జరిగిన ఈ ఘటనను ఎవరూ గమనించలేదు. తమ కుమారుడు ఎటు వెళ్లాడోనని తల్లిదండ్రులు ఊరంతా వెతికారు. యువకులు, బంధువులు, తెలిసిన వారి ఇళ్ల వద్ద విచారించారు. ఇంటి ముందు స్నానం చేస్తున్న కొడుకు ఎటు వెళ్లాడో తెలియక అల్లాడారు. బుధవారం చెరువు గట్టు వద్ద విద్యుతు తీగపై ఈగలు ముసరడం, దుర్వాసన రావడంతో స్థానికులు పరిశీలించారు. దీంతో కనిపించకుండా పోయిన తమ కుమారుడు విద్యుదాఘాతానికి గురై విగతజీవుడయ్యాడని తెలుసుకొని తల్లిదండ్రులు, బంధువులు విలపించారు. చెరుకుపల్లి ఎస్సై జి.రాజేశ్వరరావు సంఘటన స్థలికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టానికి శవాన్ని తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నిలువెల్లా నిర్లక్ష్యమే..

చెరువు వద్ద నిర్వాహకులు సర్వీస్ విద్యుత్తు తీగలు కాకుండా ఆ శాఖ వాడే అల్యూమినియం వాటిని చిన్న చిన్న సిమెంటు దిమ్మెలకు బిగించారు. వాటి ద్వారా సరఫరా తీసుకుంటున్నారు. ఇవి గట్టుపై వెళ్లే వారికి చేతి ఎత్తులో, కొన్ని చోట్ల కాలి గుత్తికన్నా తక్కువగా, అంటే చెరువు గట్టును తాకుతూ ఉన్నాయి. దీంతో ఏదైనా ప్రమాదం జరుగుతుందేమోనని తాము పదే పదే తీగల ఎత్తు పెంచాలని కోరినా వారు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో నేడు ఈ ఘటన జరిగిందని, కొడుకును పోగొట్టుకున్న తల్లిదండ్రులకు ఎవరు న్యాయం చేస్తారని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు.

సమీపంలోనే పాఠశాల..

గ్రామంలోని ఎంపీపీ పాఠశాలను ఆనుకునే చెరువు ఉంది. దీంతో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్తు తీగల వద్దకు విద్యార్థులు పదేపదే వెళుతుండటంతో తల్లిదండ్రులు సుమారు 15 మంది చిన్నారులను ఈ పాఠశాల మాన్పించి ప్రైవేట్ పాఠశాలలకు పంపుతున్నారు. వారు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ఎంత చెప్పినా చెరువు నిర్వాహకులు పెడచెవిన పెడుతున్నందున పల్లెను విడిచి వెళ్లవలసి వస్తుందేమోనని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పశువులు, గొర్రెలు అనేకం విద్యుదాఘాతంతో మరణించాయని చెబుతున్నారు.

విచారణ జరిపిస్తాం

నిబంధన ప్రకారమే తీగల ఏర్పాటుకు అనుమతులు ఇస్తాం. ప్రజలకు అసౌకర్యంగా ఉంటే వాటిని సరిచేయాల్సిందే. 8 మీటర్ల ఎత్తులో స్తంభాలుండాలి. లేదంటే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. విషయం తెలియగానే చెరువుకు సరఫరాను నిలిపివేశాం. విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటాం.

- శ్రీమన్నారాయరణ, ఏడీఈ, చెరుకుపల్లి

పచ్చదనం.. పెంపొందదేం?

మొదటిపేజీ తరువాయి

లక్షల సంఖ్యలో మొక్కలు నర్సరీల్లో పెంచి పంపిణీ చేస్తున్నా ఆచరణలో అనుకున్నస్థాయిలో పచ్చదనం పెంపొందడం లేదు. 2029 నాటికి జిల్లాలో 50 శాతం పచ్చదనం ఉండాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో కదిలిన అటవీశాఖ వివిధ ప్రభుత్వ విభాగాలను సమన్వయం చేసుకుంటూ మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించింది. నవ్యాంధ్ర రాజధాని జిల్లాలో నిర్మిస్తుండటం, వేసవికాలంలో ఎండలు మండిపోతుండటంతో ఈ పరిస్థితి నుంచి గట్టెక్కడానికి మొక్కల పెంపకమే ఏకైక మార్గమని ప్రభుత్వం నిర్ణయించింది. పచ్చదనం పెంపు ద్వారా 2 నుంచి 3 డిగ్రీల ఉష్ణోగ్రత తగ్గించగలిగితే పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని భావిస్తోంది. ప్రజలు కూడా మొక్కల పెంపకం, సంరక్షణలో భాగస్వామ్యులైనప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది.

అటవీ ప్రాంతంలో విత్తనాలు నాటేలా ప్రణాళిక: జిల్లాలో అటవీ ప్రాంతంలో మొక్కలు లేని చోట గతేడాది 10,900 హెక్టార్లలో విత్తనాలు నాటే కార్యక్రమాన్ని చేపట్టగా కొంతవరకు సఫలీకృతమైంది. గతేడాది 140 టన్నుల వివిధ రకాల మొక్కల విత్తనాలు నాటగా ఈసారి 29 టన్నులు నాటాలని అటవీ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. దీంతోపాటు వినుకొండ ప్రాంతంలో 115 హెక్టార్లలో నూతనంగా అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయనున్నారు. ఈ ఏడాది అటవీ శాఖ ఆధ్వర్యాన 13 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం పెట్టుకోగా నరసరావుపేట, సత్తెనపల్లి, పిడుగురాళ్ల ప్రాంతాల్లో 4 లక్షల మొక్కలు నాటారు. మిగిలినవి అటవీ శాఖ ఆధ్వర్యంలోనే నాటనున్నారు. జులై ఒకటో తేదీ నుంచి ప్రతి శనివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నారు. పాఠశాలలు, కళాశాలలు, స్వచ్ఛందసంస్థల ఆధ్వర్యాన మొక్కలు నాటుతున్నారు. సామాజిక అటవీ శాఖ ఆధ్వర్యంలో ఈ ఏడాది 57 లక్షల మొక్కలు పెంచి నాటాలని లక్ష్యం నిర్దేశించుకున్నారు. ఇందులో భాగంగా 12 లక్షల మొక్కలు సిద్ధం చేశారు. మరో 19 లక్షల మొక్కలు చిన్న కవర్ల నుంచి పెద్ద వాటిల్లోకి మార్చే ప్రక్రియ కొనసాగుతోంది. కొత్తగా మరో 20 లక్షల మొక్కలు నాటడానికి సంచులు సిద్ధం చేశారు. ఇప్పటివరకు ఈ ఏడాది వివిధ సంఘాలు, సంస్థలు, ప్రజలకు 8.50 లక్షల మొక్కలు పంపిణీ చేశారు. పరిశ్రమలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వారు మొక్కలు నాటడానికి ఆసక్తి చూపుతున్నారు. స్వచ్ఛందంగా మొక్కలు నాటేవారు ఎవ్వరైనా సామాజిక అటవీశాఖను సంప్రదిస్తే ఉచితంగా మొక్కలు ఇస్తున్నారు. ఇతరులకు మొక్కకు రూ.20 వసూలు చేస్తున్నారు.

వ్యవసాయ, ఉద్యాన శాఖలతో సమన్వయం: జిల్లాలో 14 శాతం పచ్చదనం ఉండగా పంట పొలాలు, వివిధ ప్రాంతాల్లో చెట్లను కూడా కలుపుకుంటే 19 శాతం పచ్చదనం ఉన్నట్లు గుర్తించారు. అటవీ శాఖ నిబంధనల ప్రకారం మొత్తం భూమిలో 30 శాతంలో పచ్చదనం ఉండాలి. ఇందులో భాగంగా అటవీశాఖ ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ పచ్చదనం పెంపునకు కృషి చేస్తోంది. వ్యవసాయ, ఉద్యాన శాఖల ఆధ్వర్యంలో పండ్ల మొక్కలు పెంచే రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తోంది. అధిక దిగుబడులు ఇచ్చే వాటిని పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉంది. వ్యవసాయ, ఉద్యాన శాఖలను సమన్వయం చేసుకుంటూ పండ్ల మొక్కలు పెంచడానికి ముందుకు వచ్చే రైతులను ప్రోత్సహిస్తోంది. ఈ విధానాన్ని ఈ ఏడాది నుంచి అమలులోకి తీసుకువచ్చింది. దీంతోపాటు ఇప్పటివరకు చిన్న మొక్కలు పంపిణీ చేయడం ద్వారా కొద్దిపాటి వర్షాభావ పరిస్థితులు వచ్చినా మొక్కలు ఎండిపోయేవి. దీనిని దృష్టిలో ఉంచుకుని నర్సరీలోనే ఎత్తుగా పెంచి పెద్ద మొక్కలను పంపిణీ చేస్తున్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా రహదారుల వెంబడి మొక్కలు నాటే కార్యక్రమం ఫలవంతంగా చేయడానికి చర్యలు చేపట్టారు.

లక్షల మొక్కలు నాటుతున్నా....

జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యాన గతేడాది 13 లక్షల మొక్కలు నాటారు. సామాజిక అటవీ శాఖ ఆధ్వర్యాన 21 లక్షల మొక్కలు వివిధ వర్గాల ప్రజలకు పంపిణీ చేసి నాటించారు. గతేడాది వర్షాభావ పరిస్థితులు కొనసాగడంతో నాటిన మొక్కల్లో ఎంతమేర బతికాయో తెలియని పరిస్థితి. అటవీ నర్సరీల్లో పెంచిన మొక్కలు సైతం సకాలంలో పంపిణీ చేయకపోవడంతో నర్సరీల్లోనే ఉండిపోతున్నాయి. గతేడాది పంపిణీ చేయాల్సిన మొక్కలు వేసవికాలంలో కొన్ని నర్సరీల్లో ఎండిపోవడం గమనార్హం. వర్షాభావ పరిస్థితులతో గతేడాది అనుకున్న మేరకు మొక్కలు నాటలేకపోయారు. నాటిన వాటికి సైతం సంరక్షణ అంతంతమాత్రమే. సీఆర్‌డీఏ ప్రాంతంలో నాటాలని వివిధ జిల్లాల నుంచి మొక్కలు తీసుకువచ్చినా రహదారుల నిర్మాణంపై స్పష్టత లేకపోవడంతో ఇప్పటికీ నాటలేదు. నర్సరీల్లో మొక్కలు ఏపుగా పెరిగి వృథా అవుతున్నాయి. ఎంతో శ్రమ, ధనం వెచ్చించి మొక్కలను సకాలంలో నాటకపోవడం పచ్చదనం పెంపునకు అడ్డంకిగా మారింది. ఇక నుంచి ఎన్ని లక్షల మొక్కలు నాటామని లెక్కలు వేసుకునే కంటే నాటిన వాటిలో ఎన్నింటిని సంరక్షించామన్న దానిపై దృష్టి సారించాల్సివుంది.

ప్రజా భాగస్వామ్యంతోనే సఫలం

జిల్లాలో ఏటా లక్షల మొక్కలు నాటుతున్నా ఆచరణలోకి వచ్చే సరికి వేలల్లో కూడా మొక్కలు పెరగడం లేదు. వివిధ వర్గాల వారు మొక్కలు నాటడంలో చురుగ్గా పాల్గొంటున్నా సంరక్షణలో మాత్రం ఆసక్తి చూపడం లేదు. మొక్కల పెంపకంవల్ల పచ్చదనం పెరిగితే ప్రజలకు అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ప్రాణవాయువు నుంచి పర్యావరణ సమతుల్యం వరకు ప్రతి సమస్యకు పరిష్కారం పచ్చదనం పెంచడమే. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కల సంరక్షణ చేపట్టాలి. భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలంటే అందరూ మొక్కలు నాటడంతోపాటు సంరక్షణలోనూ భాగస్వాములు కావాలి. ఇందులో భాగంగా ప్రజలకు ఇళ్ల వద్ద పెంచుకోవడానికి వారు కోరుకున్న మొక్కలు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని అటవీశాఖ అధికారి మోహన్‌రావు 'ఈనాడు'కు తెలిపారు. పాఠశాల విద్యార్థుల నుంచి ప్రజల వరకు అన్ని వర్గాల వారికి మొక్కలు పెంపకం, సంరక్షణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. వచ్చే ఏడాది అటవీశాఖ ఆధ్వర్యంలో కోటి మొక్కలు నాటడమే లక్ష్యంగా ప్రణాళికలతో ఇప్పటి నుంచి కార్యాచరణ ప్రారంభించామన్నారు.

అమ్మా... మోయలేకపోతున్నా!





బడిసంచి బరువుపై తెలంగాణ బాటలో నడిస్తే మేలు

నవ్యనగరిలో పిల్లల సృజన దెబ్బతినని చర్యలు అవసరం

విజయవాడలోని ఓ ప్రయివేటు పాఠశాల నుంచి వస్తున్న రెండో తరగతి విద్యార్థి జస్వంత్ తనకు తెలిసిన వారి మోటారుసైకిల్ ఎక్కి ఇంటికొచ్చే దారిలో ప్రమాదం బారిన పడ్డాడు. కాలు మడమ రక్తసిక్తమైంది. అంతలో పరుగున వచ్చిన తల్లి.. నేనొచ్చే వరకు ఆగొచ్చు కదరా.. ఎవరి బండి ఎక్కవద్దన్నానుగా అని ప్రశ్నించింది. పుస్తకాల బ్యాగ్ మోయలేక అంకుల్ బండి ఎక్కానమ్మా అని చెప్పగానే ఆ తల్లితో పాటు అక్కడ చేరిన అందరి కళ్లు చెమ్మగిల్లాయి. బడి సంచి బరువు ఎంతగా ఉందో.. పిల్లలను ఎంతగా బాధిస్తుందో చెప్పడానికి ఇదో చిన్న ఉదాహరణ.

అమరావతి గ్రామీణం, న్యూస్‌టుడే

బడి పిల్లలపై పుస్తకాల సంచి భారం తగ్గించాలని.. ఇంటిపని (హోంవర్కు) ఒత్తిడిని కట్టడి చేయాలని బాలల హక్కుల సంఘం గడిచిన బుధవారం రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు దాఖలు చేసింది. విచారణ స్వీకరించిన కమిషన్ అక్టోబరు 30వ తేదీ లోపు వివరణ ఇవ్వాలని తెలుగు రాష్ట్రాల విద్యా శాఖ ముఖ్య కార్యదర్శులకు నోటీసులు జారీ చేసింది. బడిసంచి అధిక భారంతో అనేక ఆరోగ్య సమస్యల్ని చిన్నారులు ఎదుర్కొంటున్నారని.. ఇంటి పని పేరిట కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారని భయంతో పిల్లలు మానసికంగా దెబ్బతింటున్నారని బాలల హక్కుల సంఘం బాధ్యులు కమిషన్‌కు ఆధారసహితంగా వివరించారు. బడి సంచి బరువు.. ఇంటిపని ఒత్తిడి.. ఈ రెండింటి భారం భరించలేక బాల్యం చిత్తవుతుంది. విజ్ఞానాన్ని అందించాల్సిన పుస్తకాల్ని చూసి ప్రేమతో వాటితో మమేకం కావాల్సిన చిన్నారులు వాటిని చూస్తేనే పారిపోయే దూరం జరిగే పరిస్థితులు నెలకొంటున్నాయి. తన శరీర బరువులో సగానికి పైగా బరువును ప్రతిరోజు విద్యార్థి మోస్తూ బడికి వెళ్లి రావడం ఆరోగ్యపరంగా ఇబ్బందుల్ని తెచ్చి పెడుతుంది. జాతీయ విద్యా బోధన పరిశోధన శిక్షణ సంస్థ(ఎన్‌సీఆర్‌ఈటీ) బడిసంచి బరువుపై ఒక సర్వేను నిర్వహించింది. ఇందులో నాలుగైదు తరగతులు చదివే విద్యార్థుల శరీర బరువు 18 నుంచి 22 కేజీలు ఉంటుంది. అదేవారు మోసే బడిసంచి బరువు ప్రభుత్వ బడుల్లో 10-12 కేజీలు.. ప్రైవేట్, కార్పొరేట్ బడుల్లో 14-18 కేజీలు. 8 నుంచి 10 తరగతుల విద్యార్థులయితే 20 నుంచి 30 కేజీల బ్యాగును మోయాల్సి వస్తుంది. వీటికి తోడు క్యారేజీ, నీటి సీసాలు, బూట్ల బరువును అదనంగా మోయాల్సిందే. ప్రభుత్వ బడుల కంటే ప్రైవేట్‌లో ఇది మరింత ఎక్కువైంది. పాఠశాలలు ప్రత్యేకంగా రుపొందించిన సిలబస్‌లతో పుస్తకాల భారం ఇబ్బందిగా మారుతుంది.

మోత బరువు.. పని ఒత్తిడితో సమస్యలివే.. ✪ వెన్నునొప్పి ✪ కండరాల నొప్పులు ✪ శారీరక, మానసిక సమస్యలు ✪ చదువుపై ఏకాగ్రత తగ్గి అనారోగ్యం ✪ సృజనను తగ్గిస్తుంది. ✪ పని ఒత్తిడితో చదువు పట్ల పిల్లల్లో ఆసక్తి తగ్గుతుంది. పుస్తకాల నుంచి దూరంగా వెళ్లిపోతే బాగుంటుందనే భావన రగిలిస్తుంది. ఫలితంగా కొందరు చదువుకు దూరమవుతున్నారు.

విద్యా మనోశాస్త్రం చెబుతుందొకటి.. జరుగుతుంది మరొకటి..

పాఠశాల స్థాయిలో ఒక విద్యార్థికి మోతాదుకు మించిన ఇంటి పని ఇవ్వకూడదంటూ విద్యా మనో విజ్ఞానశాస్త్రం చెబుతోంది. పాఠశాల స్థాయి పిల్లలు రోజులో 7 గంటలు బడిలో గడపాలి. బడికి వెళ్లి వచ్చేందుకు ఒక గంట.. దైనందిన వ్యవహారాలకు 2 గంటలు, నిద్రకు 8 గంటలు మొత్తం 18 గంటలు కేటాయించాలి. మిగిలిన ఆరు గంటల్లో గంట మాత్రమే ఇంటిపనికి కేటాయించాలి. మిగిలిన ఐదున్నర గంటల్లో కనీసం రెండు గంటలు ఆడుకునేందుకు, మూడున్నర గంటలు పిల్లలు తల్లిదండ్రులతో సంతోషంగా గడపాలి. క్షేత్రస్థాయిలో మాత్రం ఉదయం నుంచి రాత్రి వరకు చదువు. బడి నుంచి ఇంటికి వస్తూనే హోంవర్కు చేసుకుని ఇంకేదైనా చేయమనే మాటలు వినిపిస్తుండటం పిల్లల్ని నొప్పిస్తుంది.

ఎన్‌సీఈఆర్‌టీఈ ఏం చెబుతుందంటే..

మోత బరువు తగ్గింపునకు గడచిన ఏడాది నవంబరు 21న ఎన్‌సీఈఆర్‌టీ స్పష్టమైన ఆదేశాలిచ్చింది. ఒకటి, రెండో తరగతులకు రెండు పుస్తకాలు, 3 నుంచి 5వ తరగతి వరకు మూడు పుస్తకాలు ఉండాలని స్పష్టం చేసింది. సీబీఎస్‌ఈ బడిపిల్లలపై ఒత్తిడి తగ్గించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని సూచిస్తుంది.

పొరుగు రాష్ట్రం చేసింది.. మరి మనమో..?

- మన పొరుగునే ఉన్న తెలంగాణ రాష్ట్రం బడి సంచి బరువు తగ్గింపునకు ఈ విద్యా సంవత్సరం ఆరంభంలోనే చర్యలు తీసుకుంది. గడచిన జులై 17 నుంచి ఈ నిర్ణయం అమలవుతుంది.
- ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థులకు ఇంటిపని అసలు ఉండకూడదని వినోదం, విజ్ఞానదాయక, ఆటలతో కూడిన విద్యను అన్ని పాఠశాలల్లో అందించాలని. అవి చిన్నారుల హక్కుగా పేర్కొంది. నీటి సీసాలను పిల్లలు ఇంటి నుంచి వెంట తీసుకురాకుండా అన్ని బడుల్లో సురక్షిత తాగునీరందించే చర్యల్ని చేపట్టింది.

తెలంగాణాలో తరగతుల వారీగా సంచి బరువు ఇలా...

ఒకటి, రెండు తరగతులకు: 1/2 కేజీలు
మూడు నుంచి ఐదు వరకు: 3 కేజీలు
ఆరు, ఏడు తరగతులకు: 4 కేజీలు
ఎనిమిది, తొమ్మిదికి: 4.5 కేజీలు

ఈ బరువులకు మించకూడదని అన్ని పాఠశాలలకు హెచ్చరికలు చేసింది. ఎస్‌సీఆర్‌టీఈ రుపొందించిన పుస్తకాలే బడుల్లో ఉండాలని మిగిలినవి ఉంటే చర్యలుంటాయనే హెచ్చరికలు చేసి అమలుపై దృష్టి సారించింది.

ఏపీఆర్ఐటీఏ నూతన కార్యవర్గం ఎన్నిక

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థల టీచర్స్ అసోసియేషన్ (ఏపీ రెసిడెన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ టీచర్స్ అసోసియేషన్) రాష్ట్ర సమావేశం స్థానిక ఏపీఆర్‌జేసీ కళాశాలలో బుధవారం జరిగింది. అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి తీర్మానాలు చేశారు. ప్రిన్సిపల్ పోస్టుల ప్రమోషన్లు, ప్రమోషన్లపై ఏపీఆర్‌డీసీలో 11 పోస్టుల భర్తీ, వ్యక్తిగత ప్రయోజనాల కోసం వేసిన కోర్టు కేసుల ఉపసంహరణ, కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు చేపట్టడం, అంతరాష్ట్ర బదిలీల్లో ఆంక్షలను తొలగించడం, కాంట్రాక్టు లెక్చరర్లకు కొత్తస్కేళ్ల ప్రకారం జీతాలు, క్రమబద్ధీకరణ వంటి వాటిపై తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక యూనిట్ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. గౌరవాధ్యక్షులుగా ప్రిన్సిపల్ ఎం. అంజిరెడ్డి, అధ్యక్షుడిగా టి.ఎం. భాస్కర్, కార్యదర్శిగా చందు ఆంజనేయులు, ఉపాధ్యక్షుడిగా జి. రంగాచార్యులు, సంయుక్త కార్యదర్శిగా ఎ. ఇందిరను ఎన్నుకున్నారు. పి. ప్రసాద్, ఎన్. ఝాన్సీరాణి, డి. పేరిరెడ్డి, ఎస్. జగదీశ్వర్, ఎం. హేమాంబరరెడ్డి, ఏవీఆర్ గోవిందరావు, కె. గంగయ్య, ఎ. వేణుగోపాల్, కె. లింగేశ్వరరావు, పి. సుబ్బారెడ్డి, ఎ. మాణిక్యరావు కార్యవర్గ సభ్యులుగా ఉన్నారు.

దివ్యదర్శన యాత్ర మంచి అవకాశం

రొంపిచర్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలను ఉచితంగా దివ్య దర్శనానికి తీసుకువెళ్లటం మహదావకాశమని సభాపతి కోడెల శివప్రసాదరావు అన్నారు. రొంపిచర్ల మండలం నుంచి బుధవారం దివ్య దర్శనానికి బయలుదేరిన బస్సులను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. మండలం నుంచి 200మంది భక్తులను ఉచితంగా యాత్రలకు తీసుకెళ్లడం సంతోషంగా ఉందన్నారు. బస్సు డ్రైవర్లు భక్తులను జాగ్రత్తగా దర్శనం చేయించుకొని క్షేమంగా ఇళ్లకు తీసుకురావాలని సూచించారు. భక్తులకు మరపురాని యాత్రగా మిగిలేలా దేవాదాయశాఖ అధికారులు వసతులు కల్పించాలని పేర్కొన్నారు. దేవాదాయశాఖ సహాయ కమిషనర్ కె.బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో 57మండలాలకు గాను 23 మండలాల నుంచి భక్తులను దివ్య దర్శనం కార్యక్రమం ద్వారా తీర్థయాత్రలకు తీసుకువెళ్లినట్లు వివరించారు. భక్తులకు వల్లూరు, శ్రీకాళహస్తి, తిరుచానూరు, తిరుమల, ఒంటిమిట్ట, శ్రీశైలం దేవాలయాల్లో దర్శనం, ఉచితంగా భోజనం, అల్పాహారం అందిస్తామని చెప్పారు. నాలుగురోజుల తీర్థయాత్రల అనంతరం స్వగ్రామాలకు తీసుకువస్తామని తెలిపారు. భక్తులతో దీక్షా ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో ఎంపీపీ రామారావు, సర్పంచి గెల్లి చిన్న కోటిరెడ్డి, తెదేపా నేతలు వెంకటేశ్వరరెడ్డి, బ్రహ్మయ్య, కోనేటి శ్రీనివాసరావు, కొండలు, దేవాదాయశాఖ అధికారులు శ్రీనివాసరావు, నెమలిరెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బస్సును జెండా ఊపి ప్రారంభిస్తున్న సభాపతి